**శ్రీకాళహస్తి రూరల్,ఆగస్టు 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో వెలసిన అన్నపూర్ణ సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ధ్వజారోహణతో ప్రారంభ మయ్యాయి. స్థానికశాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఉదయం ఆలయంలో భక్తి శ్రద్దలతో సారె అందించారు.శాసనసభ్యుడుగా సుధీర్‌రెడ్డి గెలిచిన తరువాత తమ స్వగ్రామంలో నిర్వహిస్తున్న మొదటి ఉత్సవం కాబట్టి అంగరంగవైభవంగా భక్తుల మనో భావాలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు.ఈ మేరకు ఆలయ ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి గతంలో నిర్వహించే ఉత్సవాల తీరును తమ సిబ్బందితో చర్చించారు.ఏర్పాట్లు చేపట్టారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయాల్లో ఉత్సవాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దేవస్థానం అధికారులకు సూచించారు.ఈ నేపథ్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చుటకు చర్యలు తీసుకుంటున్నారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న ఊరందూరులో వెలసిన అన్నపూర్ణాసమేత నీలకంఠేశ్వరస్వామి ఆల యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహణకు ఆలయాదికారులు, సమీక్షించారు.ఈ నెల 16 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు.ఈ మేరకు ఇఓ మూర్తి ప్రత్యేక సిబ్బందిని నియమిస్తూ ఉత్తర్వులుజారి చేసారు.ఇక్కడ ఉత్సవాలకు సంబంధించి జూనియర్ అసిస్టెంట్ వై.లక్ష్మయ్య,, రికార్డు అసిస్టెంట్ జి.దుర్గా ప్రసాద్‌లను నియిమించారు. వీరి పర్యవేక్షణలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉత్సవాలను నిర్వహించాలని ఆదేశించారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో వెలసిన అన్నపూర్ణ సమేత నీలకంఠేశ్వరస్వామి ఆల యంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల అంకు రార్పణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఆలయంలోని ఓ మూల హోమాలు నిర్వ హించారు. కలశాలను ఏర్పాటు చేసారు. శ్రీకాళ హస్తీశ్వరాలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామి నాధన్ పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



రైటప్: నీలకంఠేశ్వరస్వామికి సారె తీసుకువస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



# అసెంబ్లీలో అన్ని పార్టీల సభ్యులకు మాట్లాడే అవకాశం

## శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**కాణిపాకం,ఆగస్టు 16 ప్రభాతవార్త:** గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రం దోపిడీదారుల వల్ల రాష్ట్రం నాశనమయ్యిందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. కాణిపాకం ఆలయ దర్శనార్థం కుటుంబసమేతంగా వచ్చిన ఆయన స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్‌తో కలసి ఆలయ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటగా కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని, తిరుచానూరు పద్మావతి అమ్మవారిని, కాణిపాకం వరసిద్ది వినాయకస్వామివారిని కుటుంబసమేతంగా దర్శించుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా గత ప్రభుత్వ పాలనతో నష్టపోయిన రాష్ట్రానికి భవిస్యత్ ఇవ్వాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందన్నారు. అలాగే ఏపార్టీకైన సరే తాను చెప్పదలచుకున్నది ఒక్కటేనని సభా సంప్రదాయాలను పాటించి రాష్ట్ర భవిస్యత్‌ను దృష్టిలో వుంచుకుని సభలో చర్చయజరగాలన్నారు. ప్రతి అంశంపై చర్చ జరగాలని ప్రజలకుతద్వారా అవగాహన వస్తుందన్నారు. అపుడే మనం ఏ చేస్తున్నాం? మన లక్ష్యం ఏమిటని నాయకులకు అర్థం అవుతుందని అయ్యన్నపాత్రుడు తెలిపారు. అలాగే అసెంబ్లీలో అసెంబ్లీలో అన్ని పార్టీల సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి త్వరగా పూర్తెయి దేశంలో నెంబర్‌వన్‌గా వుండాలని, పోలవరం పనులు చేపట్టడం ద్వారా త్రాగునీరు, సాగునీరు సమస్య పరిష్కరమవుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర అభివ1ద్ధిఇ దృష్టిలో వుంచుకుని నాయకులు పనిచేయాల్సిన అవసరముందన్నారు. అన్ని పార్టీలకు తాను చేప్పేది ఒకటేనని సభకు కొన్ని నియమాలు సంప్రదాయాలు వుంటాయని సభ సంప్రదాయాలను గౌరవించి రాష్ట్రఅసెంబ్లీలో అన్ని పార్టీల సభ్యులకు మాట్లాడే అవకాశం భవిష్యత్ కోసం సభ్యులు మాట్లాడాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు.

# ప్రగతి పథంలో గుంతకల్లు రైల్వే డివిజన్

## - వంద శాతం పూర్తి అయిన విద్యుదీకరణ : డిఆర్ఎం విజయ్‌కుమార్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 16 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ అభివృద్ది పథంలో పయనిస్తున్నదని డిఆర్ఎం విజయ్‌కుమార్ అన్నారు. భారతదేశ 78వ స్వాతంత్రర్య దినోత్సవం సందర్భంగా స్థానిక రైల్వే క్రీడా మైదానంలో జరిగిన పతాకావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజన్‌లో విద్యుదీకరణ వందశాతం మైలురాయిని దాటిందని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. డబ్బింగ్ రైలు మార్గం పనులు కూడా మద్దికెర-గుంతకల్లు మధ్య 10.748 కి.మీ., మల్కాపురం-డోన్‌ల మధ్య 11,232 కి.మీలు బేతం చెర్ల-బుగ్గానపల్లి మధ్య 6,233 కి.మీ డబ్లింగ్ రైలు మార్గాలను ఈ ఏడాది జులైనాటికి పూర్తి చేసామన్నారు. బుగ్గానపల్లి-క్రిష్ణమ్మకోన-ప్రాణ్యం-నంద్యాల మార్గంలో త్వరలో రైలు మార్గాలను నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసే ఎన్ఐ సాంకేతిక పనులను త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్య సాధనలో తొలినాలుగు ఏప్రిల్-జులై మాసాల్లో గుంతకల్లు డివిజన్ రూ.668.54 కోట్ల రూపాయల స్థూల ఆదాయాన్ని అర్జించిందన్నారు. అలాగే 3,624 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా రూ.241.15 కోట్ల రూపాయలను, 13,954 మిలియన్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.351.76 కోట్ల రూపాయల ఆ ద ా య ా న్ని ఆర్జించామన్నారు. అలాగే సరుకు రవాణేతర వనరులు రూపేణ రూ.5.20 కోట్ల రూపాయల ఆదాయాన్ని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మిషన్ జీరో స్క్రాప్ అమలులో భాగంగా డివిజన్‌లో స్క్రాప్ వి క్ర య ా ల న ు రూ.48 కోట్ల రూపాయల నిర్దేశిత లక్ష్యానికిగాను తొలి నాలుగు మాసాల్లోనే రూ.30.47కోట్లరూపాయలను విక్రయాలను పెంపొందిస్తున్నామన్నారు. రేణిగుంట-గుంతకల్లు-వాడి, ధర్మవరం-గుత్తి సెక్షన్లలో వేగ పరిమితిని గరిష్టంగా గంటకు 130 కి.మీలకు పెంచామని చెబుతూ, ధర్మవరం-పాకాల, ధర్మవరం-చిగిచెర్ల, డోన్-పెండేకల్లు, ఎద్దులదొడ్డి-మద్దికెర సెక్షన్‌లలో సైతం వేగ పరివ ుతిని గరిష్టంగా 110 కి.మీలకు పెంచా మని చెప్పారు. వినియోగదారుల అంచ నాలకు అను గుణంగా మెరుగైన, ఆధునిక సౌకర్యాల కల్పనకు అత్యంత ్రాధాన్యతనిస్తూ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో డివిజన్ పరిధిలో రూ.234 కోట్ల రూపాయల వ్యయంతో 17 స్టేషన్లలో పునరాభివృద్ది పనులు చేపట్టామన్నారు.



గుంతకల్లు రైల్వే డివిజన్‌ను ప్రగతిని వివరిస్తున్న డిఆర్ఎం

# అన్నక్యాంటీన్‌కు ఇచ్చే విరాళాలకు ఎస్‌బిఐ ఖాతా

**విజయవాడ ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:**రాష్ట్రంలో శుక్రవారం 99 అన్న క్యాంటీన్‌లు పునఃప్రారంభమయాయి.మొత్తం 100 అన్న క్యాంటీన్లను ప్రభుత్వం ఈ నెల అందుబాటులోకి తీసుకుని వస్తోంది.గురువారం గుడివాడలో అన్న క్యాంటీన్ సీఎం చంద్రబాబు,ఆయన సతీమణి నారా భువనేశ్వరి ప్రారంభించారు.ఈ క్రమంలో మిగిలిన 99ని ఆయా పట్టణాల్లో రాష్ట్ర మంత్రులు,ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. విషయంలో విశేష స్పందన వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 203 అన్న క్యాంటీన్‌లు ప్రారంభించబోతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 99 చోట్ల అన్న క్యాంటీన్ లు ప్రారంభించనున్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. సెప్టెంబరు చివరి నాటికి మొత్తం 203 అన్న క్యాంటీన్ లు ప్రారంభించేలా ప్రభుత్వం పనులు చేపట్టింది. అన్న క్యాంటీన్ పునఃప్రారంభంపై మంచి స్పందన వస్తుందని ప్రభుత్వ వర్గాలు చెపుతున్నాయి. సాధారణ ప్రజలు, పారిశ్రామిక వేత్తలు వృద్ధులు సైతం తరలి వచ్చి అన్న క్యాంటీన్ లకు విరాళాలు ఇస్తున్నారు.

# జాతీయ చలనచిత్ర పురస్కారాలు

>> 2022 డిసెంబరు 31 నాటికి సెన్సార్ అయిన చిత్రాలకుగాను ఈ అవార్డులనుప్రకటించారు. కేంద్రం ప్రకటించిన అవార్డుల వివరాల్లోకి వెళితే..

| | | |
|---|---|---|
| ఉత్త చిత్రం | : | ఆట్టం (మళయాళం) |
| ఉత్తమ నటుడు | : | రిషబ్‌శెట్టి (కాంతార, కన్నడ) |
| ఉత్తమనటి | : | నిత్యామేనన్ (తిరుచిత్రంబళం-తమిళం), మానసిపరేఖ్ (కచ్‌ఎక్స్‌ప్రెస్, గుజరాతి) |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం | : | కార్తికేయ 2 (తెలుగు) |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం | : | కెజిఎఫ్2(కన్నడ) |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం | : | పొన్నియన్ సెల్వన్-1 (తమిళం) |
| ఉత్తమ దర్శకుడు | : | సూరజ్ బర్జాత్యా (ఊంచాయి-హిందీ) |
| బెస్ట్ ఫిలిం ప్రమోటింగ్ నేషన్, సోషల్ ఎన్విరాన్‌మెంటల్ వాల్యూస్ | : | కచ్ ఎక్స్‌ప్రెస్(గుజరాతీ) |
| ఉత్తమ హోల్‌సమ్ ఎంటర్‌టైన్‌మెంట్ | : | కాంతార (కన్నడ) |
| ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ | : | బ్రహ్మాస్త్ర పార్ట్ 1 శివ(హిందీ) |
| ఉత్తమ దర్శకుడు (డెబ్యూ) | : | ప్రమోద్‌కుమార్ (ఫౌజా) హరియాన్వీ |
| ఉత్తమ సహాయ నటి | : | నీనా గుప్తా (ఊంచాయి..హిందీ) |
| ఉత్తమ సహాయ నటుడు | : | పవన్ రాజ్ మల్హోత్రా (ఫౌజా,..హరియాన్వి) |
| ఉత్తమ సినిమాటోగ్రఫీ | : | పొన్నియన్ సెల్వన్ : పార్ట్-1 (తమిళం), సినిమాటోగ్రాఫర్ రవివర్మన్ |
| బెస్ట్ ఫిమేల్ ప్లేబాక్ సింగర్ | : | ఆర్జిత్‌సింగ్ (కేసరియా) బ్రహ్మాస్త్ర పార్ట్-1 శివ (హిందీ) |
| ఉత్తమ బాలనటుడు | : | శ్రీపాథ్ (మలికాపురమ్-- మళయాళం) |
| ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ | : | నిక్కీజోషి (కచ్ ఎక్స్‌ప్రెస్-గుజరాతీ) |
| ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ | : | ఆనంద ఆద్య (అపరాజితో) |
| ఉత్తమ ఎడిటింగ్ | : | ఆట్టమ్, ఎడిటర్: మహేశ్ భువనేండ్ |
| ఉత్తమ సౌండ్ డిజైన్ | : | పొన్నియన్ సెల్వన్-1(తమిళం), డిజైనర్ ఆనంద్‌కృష్ణమూర్తి |
| ఉత్తమ స్క్రీన్‌ప్లే(ఒరిజినల్) | : | ఆట్టం: ఆనంద్ ఏకార్షి |
| ఉత్తమ మాటల రచయిత | : | అర్పితా ముఖర్జీ, రాహుల్ వి చిట్టెల (గుల్‌మొహార్) |
| ఉత్తమ యాక్షన్ డైరెక్షన్ | : | అన్బరివు (కెజిఎఫ్-2) |
| ఉత్తమ కొరియోగ్రఫీ | : | జానీ మాస్టర్,సతీష్‌కృష్ణన్ మాస్టర్ (తిరుచిత్రంబళం:-తమిళ్) |
| ఉత్తమ లిరిక్స్ | : | ఫౌజా (హరియాన్వీ), రచయిత నౌషద్ సదర్‌ఖాన్ |
| ఉత్తమ సంగీతం | : | (పాటలు) బ్రహ్మాస్త్ర పార్ట్ 1: శివ హిందీ- ప్రీతమ్ |
| ఉత్తమ నేపథ్య సంగీతం | : | పొన్నియన్ సెల్వన్-1 (తమిళం) దర్శకుడు ఎఆర్ రెహమాన్ |
| బెస్ట్ మేకప్ | : | సోమనాథ్ కుందు (అపరాజితో-బెంగాలి) |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (ఒడియా) | : | దమన్ |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (మలయాళం) | : | సౌది వెల్లక్క సిసి 225/2009 |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (మరాఠి) | : | వాల్వీ (ది టెర్మైట్) |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (హిందీ) | : | గుల్‌మొహార్ |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (బెంగాలీ) | : | కబేరి అంతర్దాన్ |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (పంజాబీ) | : | బాగీ డి దీ |
| బెస్ట్ టివా ఫిల్మ్ | : | సికాసిల్ |
| స్పెషల్ మెన్షన్ | : | గుల్‌మొహార్(హిందీ) నటుడు మనోజ్‌బాజ్‌పాయ్, కదికన్(మళయాళం) |
| సంగీత దర్శకుడు | : | సంజోయ్ సలీల్ చౌదరి |

**నాన్‌ఫీచర్ సినిమాలు**

| | | |
|---|---|---|
| బెస్ట్ డాక్యుమెంటరీ | : | మర్మర్స్ ఆఫ్ ది జంగిల్ - మరాఠి |
| బెస్ట్ ఆర్ట్స్ /కల్చర్ ఫిలిం | : | రంగ విభోగ (టెంపుల్ డ్యాన్స్ ట్రెడిషన్) (కన్నడ) |
| బెస్ట్ ఆర్ట్స్ /కల్చర్ ఫిలిం | : | వర్ష(లెగసీ) మరాఠీ |
| బెస్ట్ డెబ్యూ ఫిలిం ఆఫ్ ఎ డైరెక్టర్ | : | మధ్యంతర (ఇంటర్‌మిషన్) కన్నడ, దర్శకుడు బస్తీ: దినేశ్ షెనోయ్ |
| బెస్ట్ నాన్ ఫీచర్ ఫిలిం | : | అయనా (మిర్రర్) |
| బెస్ట్ డైరెక్షన్ | : | ఫ్రమ్‌ది షాడో (బెంగాలీ, హిందీ, ఇంగ్లీష్) దర్శకుడు మిరియం చాండీ మినాచెరి |
| బెస్ట్ షార్ట్ ఫిలిమ్ | : | ఉన్యుత (వాయిడ్) అస్సామీ |
| బెస్ట్ యానిమేషన్ సినిమా | : | ఎ కోకోనట్ ట్రీ (సైలెంట్) |
| బెస్ట్ నాన్‌ఫీచర్ ఫిలిం ప్రమోటింగ్ సోషల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్‌వాల్యూస్ | : | ఆన్‌ది బ్రింక్ సీజన్-2-ఘరియాల్) ఇంగ్లీష్ |
| బెస్ట్ ఎడిటింగ్:(ఇంటర్‌మిషన్) | : | కన్నడ, ఎడిటర్ సురేష్ యుఆర్ఎస్ |
| బెస్ట్ సౌండ్ డిజైన్ | : | యాన్ (వెహికల్), హిందీ/మాల్వి, సౌండ్ డిజైనర్ మానస్ చౌదరి |
| బెస్ట్ సినిమాటోగ్రఫీ | : | మోనో నో అవేర్(హిందీ-ఇంగ్లీష్), సినిమాటోగ్రాఫర్: సిద్ధార్థ్ దివాన్ |
| బెస్ట్ నేరేషన్/వాయిస్ ఓవర్ | : | మర్మర్స్ ఆఫ్ ది జంగిల్ (మరాఠి) వాయిస్ ఓవర్ : సుమంత్ షిండే |
| బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్ | : | పుర్సత్ (లీజర్)-విశాల్ భరద్వాజ్ |
| ఉత్తమ స్క్రిప్ట్ | : | మోనో నో అవేర్ (హిందీ-ఇంగ్లీష్) రచయిత: కౌశిక్ సర్కార్ |
| స్పెషల్ మెన్షన్ | : | బిరుబాలా విచ్‌టు పద్మశ్రీ(అస్సామీ) దిగ్రేటర్ అడ్జుటెంట్ స్టార్క్ (అస్సామీ) |
| బెస్ట్‌బుక్ ఆన్ సినిమా | : | కిశోర్‌కుమార్ (ది అల్టిమేట్ బయోగ్రఫీ)- ఇంగ్లీష్ రచయితలు అనిరుద్‌భట్టాచార్జీ, పార్థీవ్‌ధార్ |
| ఉత్తమ క్రిటిక్ | : | దీపక్ దుహా (హిందీ) |

# అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బాలకృష్ణ



**హిందూపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శుక్రవారం విస్తృతంగా పర్యటించి ప్రారంభోత్స వాలు, భూమిపూజ తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక పభుత్వాసుపత్రి, చిన్న మార్కెట్ ప్రాంతాల్లో గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన అన్న క్యాంటీన్‌ను జగన్ ప్రభుత్వం మూసివేయగా మరలా వాటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపి నిధులతో లేపాక్షి మండలం మానేపల్లిలో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. స్థానిక మెయిన్‌బజార్‌లో అర్థాంతరంగా నిలిచిపోయిన మసీదు నిర్మాణ భవనాన్ని పరిశీలించారు. పట్టణం లోని పశువుల ఆసుపత్రి ప్రాం గణంలో 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న మందుల దుకాణానికి భూమిపూజ చేశారు. అదేవిధంగా సాయంత్రం 4 గంటలకు స్థానిక ఆర్టీసి బస్టాండ్‌లో తిరుపతి, కర్నూల్ వెళ్లే నూతన బస్సులను ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసి బస్సును బాలయ్య స్వయంగా డ్రైవింగ్ చేయడంతో అభిమానులు, టిడిపి కార్యకర్తలు జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు ఒక జిమ్ కేంద్రాన్ని ప్రారంభించగా ఎంతో ఉత్సాహంగా బాలయ్య వ్యాయామం చేయడంతో అభిమానులు కేరింతలు కొట్టారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ మర్యాదపూర్వకంగా విచ్చేసి ఎమ్మెల్యే బాలకృష్ణతో మాట్లాడారు. అదేవిధంగా సాయంత్రం జిల్లా ఎస్‌పి రత్న కూడా బాలయ్యతో బేటీ అయి పుష్పగుచ్ఛం అందచేశారు. కాగా వివిధ విభాగాలకు చెందిన అధికారులు బాలయ్యను కలిసి పుష్పగుచ్చాలు అందించారు. ఎమ్మెల్యే పర్యటనలో కలెక్టర్ టిఎస్ చేతన్, పెనుకొండ సబ్‌కలెక్టర్ అపూర్వభరత్, ఎమ్మెల్యే కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ, జిల్లా టిడిపి అధ్యక్షులు అంజనప్ప, మున్సిపల్‌మాజీచైర్మన్, కౌన్సిలర్ విపక్షనేత డిఇ రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరుకు కార్యాచరణ ప్రణాళిక

**సచివాలయం,ఆగస్టు 16,ప్రభాతవార్త :** ఆరోగ్య,కుటుంబ సంక్షేమం,వైద్య విద్య మంత్రిత్వ శాఖ పాత 11అనుబంధ భోధనాస్ప త్రులతోపాటు కొత్తవాటితో సహ అని న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రుల నిర్వహణ,ఆరోగ్య సంరక్షణ సేవల నాణ్యత పనితీరులో మార్పు కోసం ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది.ప్రతిరోజు పెద్దసంఖ్యలో వచ్చే రోగులు,సందర్శకులకు మెరుగైన సేవలు మరియు సంతృప్తిని కలిగించడమే దీని లక్ష్యం.వైద్య ఆరోగ్య మంత్రి సూచన మేరకు ఆగస్టు 13న 15ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్,జిజిహెచ్‌ల సూపరింటెండెంట్‌లు,ఇతర ఆస్పత్రుల ప్రతినిధులతో ఆరోగ్యశాఖ జరిపిన భేటీలో వివిధ సమస్యలు,వాటికి పరిష్కార మార్గాలతోపాటు పలు అంశాలపై దాదాపు ఏడు గంటలకుపైగా చర్చించి తీసుకోవాల్సిన చర్యలు నిర్ధారించారు.జిజిహెచ్ గురించి ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని సృష్టించడం కోసం ఆస్పత్రి ప్రాంగణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలి.మరుగుదొడ్లు,మూత్రశాలలు మొదలైన వాటినిర్వహణ,బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను పటిష్టంగా నిర్వహించాలి,తద్వారా ఆస్పత్రుల పట్ల ప్రజల్లో సదాభిప్రాయాన్ని కలుగచేయాలన్నారు.రోగులు అటెండెంట్‌లను సాధరంగా ఆహ్వనించి సానుకూల దృక్పథంతో వారికి సాయాన్ని అందించడానికి ఫ్రంట్ డెస్క్/రిసెప్షన్ సేవలను బలోపేతం చేయాలి.మరిన్ని ఓపి కౌంటర్లు ప్రారంభించి,నర్సింగ్ ట్రైనీలు,డేటా ఎంట్రీ ఆపరేటర్ల భాగస్వామ్యంతో రోగులు ఆస్పత్రులకు చేరుకున్న అరగంటలో ఓపి నమోదయ్యేలా చేసి అవాంతరాలు లేని అవుట్ పేషంట్ సేవల్ని అందుబాటులోనికి తేవాలి.సీనియర్లు / స్పెషలిస్టు వైద్యులు తప్పనిసరిగా ఓపి విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి.రక్త పరీక్ష నివేదికలు,ఇతర రోగనిర్ధారణ నివేదికలు మధ్యాహ్నం 2గంటల్లోపు రోగులకు అందుబాటులో ఉంచడంతోపాటు వాటిని రోగుల ఫోన్‌కు పంపాలి.సాయంత్రం పూట ఓపి సేవలు 2నుంచి సాయంత్రం 4గంటల సమయంలో నిర్వహించాలి.

# నగరాభివృద్ధికి కార్పొరేషన్ అన్ని విభాగాల సమన్వయంతో పని చేయాలి :మంత్రి నారాయణ

**నెల్లూరు కార్పొరేషన్,ఆగస్టు 16,ప్రభాతవార్త :** నెల్లూరు నగరాభివృద్ధికి నగరపాలక సంస్థలోని అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ది శాఖామంత్రి పి.నారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ నిర్వహణలో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో శానిటేషన్,టౌన్ ప్లానింగ్ విభాగాలు సెక్రటరీలు,అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ముందుగా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో శానిటేషన్ విభాగంతో జరిగిన సమీక్షలో నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ జరుగుతున్న విధానాన్ని పవర్ పాయింట్ ద్వారా మంత్రికి వివరించారు.పారిశుద్ధ్య విభాగంలోని అధికారులు,సిబ్బంది విధివిధానాలను మంత్రి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.పారిశుద్ధ్య విభాగంలోని అధికారులు,సిబ్బంది విధివిధానాలను మంత్రి ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.పారిశుద్ధ్య పనుల నిర్వహణలోని వివిధ ఆంశాలలో మెరుగైన సేవలు కల్పించేందుకు అవసరమైన చర్యలను విభాగంతో చర్చించారు.నగర వ్యాప్తంగా వంద శాతం పారిశుద్ధ్య నిర్వహణ జరిపేందుకు,నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన నూతన వాహనాల కొనుగోలుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలను సిద్ధం చేయాలని మంత్రి చెప్పారు.పందులు,కుక్కలు,కోతులను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు.పశువులు రోడ్ల పై సంచరించకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు .జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో చిన్నపాటి సమస్యలను పరిష్కరించి,పూర్తి స్థాయిలో ఆన్లైన్ విధానాన్ని మాత్రమే పాటించాలని ఆదేశించారు.

# వరలక్ష్మి దేవిగా దుర్గమ్మ



**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 16, ప్రభాత'వార్త' :** శ్రావణమాసపు రెండవ శుక్రవారం పర్వదినాన బెజవాడ దుర్గమ్మ భక్తులకు సిరిసంపదలనొసగే శ్రీ వరలక్ష్మి మాతగా అభయ ప్రధానం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే నిత్య సేవల్లో పలువురు భక్తులు పాల్గొనటంతో ఆలయ ప్రాంతం భక్తజనంతో రద్దీగా మారింది. ఇఓ కెఎస్ రామారావు ఎప్పటికప్పుడు భక్తులరద్దీకి అనుగుణంగా సిబ్బందిని, అధికారులను అప్రమత్తం చేస్తూ త్వరితంగా దర్శనమయ్యేలా ఏర్పాట్లు చేపట్టారు. దుర్గమ్మను శుక్రవారం నాడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి గోపాలకృష్ణారావు కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అలాగే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లిఖార్జునరావు కుటుంబసభ్యులతో కలిసి దుర్గమ్మవారిని దర్శించుకుని, దుర్గమ్మవారికి జరిగే పంచహారతులను దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు.

# రైతుల కోసం పని చేస్తున్నాం: రెవెన్యూ మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త బ్యూరో** అత్యంత వేగంగా తుంగభద్ర డ్యాం గేట్ పునరుద్ధరించే ప్రక్రియ చెప్పడం జరుగుతోందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. శుక్రవారం అనంతపురం నగరంలోని ఆర్ అండ్‌బి అతిథి గృహంలో తుంగభద్ర డ్యాంలో గేట్ పునరుద్ధరించే ప్రక్రియపై మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మ ంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. తుంగభద్ర డ్యామ్‌లో గేట్ నెంబర్ 19వరదలో కొట్టుకొనిపోగా దానిని పునరుద్ధరించే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. గంట గంటకు డ్యామ్ వద్ద ఏం జరుగుతోంది అనేది అధికారుల బృందంతో పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. గేట్ ఏర్పాటుకు సంబంధించి అడ్డంకిగా పైనున్న 30 టన్నుల కౌంటర్ వైట్‌ని శుక్రవారం కిందికి దించడం జరిగిందని, అతి జాగ్రత్తగా, సురక్షితంగా దానిని కిందకి తేవడం జరిగిందన్నారు.

# వ్యవసాయ పనుల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త బ్యూరో** రాజకీయాలు, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యేగా బిజీ బిజీగా ఉండే పరిటాల సునీత.., శుక్రవారం వ్యవసాయ పనులు చేస్తూ కనిపించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి వరి నాట్లు ప్రారంభించారు.కూలీలతో బురద మడిలోఓ దిగి.. వరి నాట్లు వేశారు. ఎంతో ఉత్సాహంగా కూలీలతో సమానంగా పని చ ఏస్తూ కనిపించారు. మధ్యాహ్నం వరకు వ్యవసాయ పనుల పర్యవేక్షించారు.

# టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో మంత్రి లోకేష్ భేటి



**మంగళగిరి,ఆగస్టు 16,ప్రభాతవార్త :** టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటి అయ్యారు.ముఖ్యమంత్రిని కలసేందుకు సచివాలయం వచ్చిన చంద్రశేఖరన్‌తో లోకేష్ ప్రతే ్యకంగా సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలు,ప్రోత్సాహకాలను ఆయనకు వివరించారు. ముఖ్యంగా ఐటి,ఎలక్ట్రానిక్స్,ఫుడ్ ప్రాసెసింగ్,ఆటోమొబైల్,రెన్యూవబుల్ ఎనర్జీ,టెలికమ్యూ నికేషన్స్,కెమికల్ మాన్యుఫాక ్చరింగ్,ఆహార ఉత్పత్తుల రంగాల్లో అభివృద్ధి సాధించడానికి అవసరమైన అన్ని వనరులు ఉన్నాయని,ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు.రాష్ట్రంలో రాబోయే ఐదేళ్ళలో యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని,ఇందుకు సహకరించే అన్నిరకాల పరిశ్రమలకు తాము మెరుగైన ప్రోత్సహకాలను అందజేస్తామని చెపా ్పరు.

17-8Pg5exHMNWJQETL.qxd:17-8Pg5exHMNWJQETL.qxd 1/1/02 6:53 AM Page 1



# ఆందోళనలతో బెంగాల్ ఉక్కిరి బిక్కిరి

## లేడీ డాక్టర్ హత్యాచారంపై రోడ్డెక్కిన అధికార, ప్రతిపక్షాలు

**కోల్‌కతా, ఆగస్టు 16:** కోల్‌కతాలోని ఆర్‌జికర్ ఆసుపత్రిలో జూనియర్ మహిళా డాక్టర్‌పై జరిగిన దారుణ ఘటన యావత్ దేశాన్ని కుదిపేసింది. దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. మహిళా డాక్టర్‌పై అత్యాచారం చేసి ఆ తర్వాత హత్య చేయడంపై బెంగాల్ నుంచి ఢిల్లీ వరకు నిరసనలు వ్యక్తమవుతున్నాయి. బాధితురాలికి న్యాయం చేయాలని ఎక్కడికక్కడ సమ్మెలు, భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. బాధితురాలికి న్యాయం చేయాలని ఎక్కడికక్కడ సమ్మెలు, భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. బాధితురాలికి న్యాయం చేయాలనే డిమాండ్ ప్రతి ఒక్కరి నుంచి పెద్ద ఎత్తున వినిపిస్తోంది. మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారపక్షంతో పాటు ప్రతిపక్షాలు, వైద్యులు ఆందోళనబాట పట్టారు. కోల్‌కతా డాక్టర్ హత్యాచారం కేసులో బాధితురాలికి న్యాయం జరగాలనేది మొదటి డిమాండ్‌గా వినిపిస్తోంది. అన్ని ఆసుపత్రుల్లో వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలకు భద్రత కల్పింఆచలని వైద్యులు డిమాండ్ చేస్తున్నారు. చనిపోయిన వైద్యురాలి కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించి ఈ విషయంలో సత్వరమే న్యాయం






చేయాలనే డిమాండ్ ప్రధానంగా వినిపిస్తోంది. మరోవైపు సెంట్రల్ హెల్త్‌కేర్ ప్రొటెక్షన్ యాక్ట్‌ని తీసుకురావాలని వైద్యులు కోరుతున్నారు. కోల్‌కతా ఆసుపత్రిలో జరిగిన దారుణ ఘటనపై ప్రతిపక్షాలు మమత ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నాయి. మమత ప్రభుత్వంపై బిజెపి నిరంతరం నిరసనలు తెలుపుతోంది. మరోవైపు నిందితులను కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పేర్కొంది. సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకే ఆసుపత్రిని ధ్వంసం చేశారని బెంగాల్ బిజెపి అంటోంది. ఇక్కడ అక్కాచెల్లెళ్లు, కూతుళ్లకు భద్రత లేదని, సాక్ష్యాలను తారుమారు చేయకుండా ఆర్‌జికర్ ఆసుపత్రిలో కేంద్ర బలగాలను మోహరించాలని బిజెపి నాయకుడు సువేందు అధికారి కేంద్ర హోంకార్యదర్శి అజయ్ భల్లాకు లేఖ రాశారు. ఈ ఘటనపై పశ్చిమబెంగాల్ సిఎం మమత మాట్లాడుతూ తాను సిఎంగా విద్యార్థులను నిందించడంలేదన్నారు. సిపిఎం, బిజెపి కలిసి బెంగాల్‌లో విధ్వంసం సృష్టిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన చాలా దురదృష్టకమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని తమ ప్రభుత్వం కోరుకుంటుందన్నారు. పశ్చిమబెంగాల్ గవర్నర్ సివి ఆనంద్ బోస్ బెంగాల్‌లో జరిగిన ఘటన మానవత్వానికి సిగ్గుచేటని అభివర్ణించారు. ఆయన ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తాను విన్నది చూశానని చెప్పాడు. చట్టాన్ని కాపాడే వారే ఈ కుట్రలో భాగస్వాములయ్యారన్నారు.

బెంగాల్‌లో తల్లులకు, కూతుళ్లకు రక్షణలేదని, దీనిని మొదటి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై సిబిఐ విచారణ జరుపుతోంది. గతంలో ఈ కేసును కోల్‌కతా పోలీసులు విచారించారు. కోల్‌కతా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ మొత్తం కేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించారు. కోల్‌కతా పోలీసుల నుంచి అన్ని పత్రాలను స్వాధీనం చేసుకున్న తర్వాత, సిబిఐ తన దర్యాప్తును ప్రారంభించింది. బాధితురాలికి న్యాయం చేసేందుకు సిబిఐ మూడు వేర్వేరు బృందాలను ఏర్పాటు చేసి, వివిధ కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తోంది.



### హిందూ మైనార్టీల రక్షణ, భద్రతకు

# కట్టుబడి ఉన్నాం

### ప్రధాని మోడీకి హామీ ఇచ్చిన బంగ్లా సారథి యూనస్

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** తమ దేశంలో నివసిస్తున్న హిందువులు ఇతర అన్ని మైనార్టీ వర్గాలప్రజల రక్షణ,భద్రతకు ఆదేశ చీఫ్ అడ్వయిజర్ తాత్కాలిక సారథి మహ్మద్ యూనస్ హామీ ఇచ్చారు. శుక్రవారం ప్రధానిమోడీతోజరిగిన టెలిఫోన్ సంభాషణలో ఆయన మాట్లాడుతూ తమ దేశంలో నివసిస్తున్న అందరూ సమానమేనని, వారుకూడా తమ ప్రజలేనని, వారి భద్రత, రక్షణకు పూర్తి హామీ ఇస్తున్నట్లు ప్రకటించారు. ముందురోజు జరిగిన పంద్రాగస్టు సందేశంలో ప్రధానిమోడీ బంగ్లాదేశ్‌లో హిందువులు, మైనార్టీలపట్ల జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తంచేసారు. 140కోట్ల భారతీయులు బంగ్లాదేశ్‌లోని మైనార్టీ వర్గాల భద్రతపై ఆందోళన చెందుతున్నారని ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై పీఎంఒ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ప్రొఫెసర్ మహ్మద్‌యూనస్ నుంచి టెలిఫోన్ కాల్ అందుకున్నాం. ఇరువురు ప్రస్తుత పరిస్థితిపై చర్చలు జరిపాం. ప్రజా స్వామ్యయుతమైన, సుస్థిర, శాంతియుత, ప్రగతిశీల బంగ్లాదేశ్‌కు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని కూడా మోడీ హామీ ఇచ్చారని పిఎంఒ కార్యాలయం ప్రకటన జారీచేసింది. అంతేకా కుండా మహ్మద్‌యూనస్ కూడా బంగ్లాదేశ్‌లోని మైనార్టీల రక్షణకు కట్టుబడి ఉన్నట్లు హామీ ఇచ్చారని ప్రధానిమోడీ తన ఎక్స్‌పోస్ట్‌లో వివరించారు. ఇటీవలి జరిగిన హింసాకాండలో మైనార్టీల ఆస్తులు ధ్వంసం, వారిపై దాడులు చేసిన వారిని ఉపేక్షించబోమని కఠినంగా శిక్షిస్తామని యూనస్ కూడా అన్నారు. హిందూస్ ఉంటున్న ప్రాంతాలను పర్యటించి ఢాకేశ్వరి దేవాలయానికి వెళ్లినయూనస్ హిందువులతో చర్చలు జరిపారు. హిందువులు, ఇతర మైనార్టీలపై ఇప్పటికీ దాడులు కొనసాగుతూనే ఉన్నాయని ఈసందర్భంగా వారు యూనస్‌కు వివరించారు. భారతీయ సాంస్కృతిక కేంద్రాన్ని ధ్వంసం చేసారని, అనేక హిందూ సంస్థలను విధ్వంసానికి గురిచేసారని ఇస్కాన్ మందిరం కూడా ధ్వంసం అయిందన్నారు.

రెండు రోజులక్రితమే బంగ్లాదేశ్ ఆర్మీ సిబ్బంది, మైనార్టీ హిందూ వర్గాలమధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఒక హిందూ కుటుంబం తమ కుటుంబసభ్యులు అదృశ్యం అయ్యా రని పోస్టర్లతో నిరసన ప్రదర్శన చేసింది. జమునా ప్రభుత్వ అతిథిగృహం బయట ఈ ధర్నాలు నిర్వహించింది. 15 ఏళ్లపాటు బం గ్లాదేశ్‌ను యధేచ్ఛగా పాలించిన హాసీనా ఉవ్వె త్తున ఎగిసిన కోటా మంటలతో రాజీనామా చేసి వైదొలిగారు. రిజర్వే షన్ల ఆందోళన ముసుగులో ఉగ్రవాదులు చొర బడ్డారని ఇప్పటికీ ఆమె ఆరోపిస్తూనే ఉన్నారు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో పాల్గొన్న అమ రులు, సైనికుల కుటుంబాలకు 30శాతం రిజర్వే షన్లు ప్రకటించడంపైనే విద్యార్థులు ఆందోళన లేవనెత్తారు. సుప్రీంకోర్టు రిజర్వేషన్లు కుదించినా కూడా ఆందోళన ఎక్కడా సద్దుమణగలేదు.



# మూడు విడతల ఎన్నికల నిర్వహణ విడ్డూరం

### ఎన్నికల సంఘం నిర్ణయంపై మాజీ సిఎం ఓమర్ అబ్దుల్లా

**శ్రీనగర్, ఆగస్టు 16:** జమ్ముకాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలను మూడు విడతలుగా నిర్వహించడంపై మాజీ సీఎం ఓమర్ అబ్దుల్లా తీవ్ర ఆక్షేపణ వ్యక్తంచేసారు. 1987-88 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తోందని, అయినా కూడా మేం ఎన్నికలకు సిద్ధమేనని పార్టీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీచేసేందుకు సమాయత్తం అయిందని ఆయన అన్నారు. దశాబ్దకాలం తర్వాత అయినా జమ్ముకాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహిస్తున్నారని, ఈనిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. 2018 నుంచి రాష్ట్రపతి పాలనలో ఉన్నదని కనీసం ఇప్పటికయినా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. అయితే ఎన్నికల నోటీఫికేషన్‌కు రెండురోజుల ముందు ఇంటెలిజెన్స్ చీఫ్ దగ్గర్నుంచి సీనియర్ పోలీస్ అధికారులు అందరినీ బదిలీలు చేయడంతో ఎన్నికల నిర్వహణపై ఓమర్ అబ్దుల్లా సందేహాలు వ్యక్తం చేసారు. ఈ బదిలీలు కేవలం బిజెపి ప్రయోజనాల కోసమేనని అన్నారు. జమ్ముకాశ్మీర్ పాలనాయంత్రాంగం స్వాతంత్ర్య దినోత్సవం రోజున విధులకు రావాలని ఉత్తర్వులు జారీ చేసినపుడే తనకు అనుమానం వచ్చిందని, సామూహిక బదలీలపై ఎంతమాత్రం బయటకు పొక్కకుండా లీక్ అవకుండా అంతా గోప్యంగా చేసారని అన్నారు. బిజెపి నియమించిన లెఫ్టినెంట్ గవర్నర్ తన పార్టీ,ఎన్డీయే మిత్ర పక్షాల మేలు కోరి ఇదంతా చేసారని ఆయన ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా బదలీలు జరిగాయని, వాటిని వెంటనే నిలిపివేయాలని కోరారు. ప్రధాన పార్టీలకు సెక్యూరిటీ కల్పించడంపైనా ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. కొన్నింటికి తొలగించారని, మరికొన్ని పార్టీలకు తగ్గించారని వెంటనే యధావిధిగా పునరుద్ధరించాలనికోరారు. గడచిన నాలుగునెలల్లో ఉగ్రవాదం మరింతగా పెరిగిందని, ఇపుడు ఎన్నికల తరుణంలో కేంద్రం మరింతగా భద్రతను పెంచాల్సినఅ వసరం ఉందని అన్నారు.

**ఎన్నికలు స్వాగతించిన జమ్ముకాశ్మీర్ బిజెపి**

జమ్ముకాశ్మీర్ బిజెపి ఇన్‌ఛార్జి తరుణ్‌చుగ్ మాట్లాడుతూ ఎన్నికల తేదీలు స్వాగతిస్తున్నామని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో హోంమంత్రి అమిత్‌షాల ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ ఎన్నికలు జరుగుతున్నాయని, ప్రజలకు ప్రధాని మోడీపై ఎంతో నమ్మకం ఉందన్నారు. బిజెపి ఈ ఎన్నికల్లో పోటీచేసి గెలుస్తుందన్న ధీమాను వ్యక్తం చేసారు. కాగా గత ఏడాది డిసెంబరులోనే సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి డెడ్‌లైన్ విధించింది. సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. 370వ అధికరణం రద్దును సవాల్‌చేస్తూ ఒకటి, జమ్ముకాశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడం మరో పిటిషన్ దాఖలయిన సంగతి తెలిసిందే. ఎక్కువ సంఖ్యలో దాఖలయిన పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. అలాగే కొన్ని వారాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సిన తరుణంలో లడక్‌కు కేంద్రపాలితప్రాంతం చేసే నిర్ణయాన్ని కూడా సుప్రీంకోర్టు సమర్థించింది.

# మహారాష్ట్రలో మహిళల ఖాతాల్లోకి రూ.1500

### 'లడ్కీ, బహెనా యోజన' కొత్త పథకం ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

**ముంబయి, ఆగస్టు16:** మహారాష్ట్రలో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికారంలో ఉన్న బిజెపి శివసేన ఎన్సీపి కూటమి ప్రభుత్వం మహిళలకు శుభవార్తను చెప్పింది. ముఖ్యమంత్రి లడ్కీ బహెన యోజన కింద నెలకు రూ.1500 అకౌంట్లలో వేసే కొత్త పథకాన్ని శనివారం నుంచే అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తాజాగా ప్రకటించారు. అయితే అర్హులైన మహిళలు ఇప్పటికే బ్యాంక్ అకౌంట్ వెరిఫై చేయించుకున్నవారికి రెండు నెలలకు కలిపి ఒకేసారి ఖాతాల్లో రూ.3 వేలు వేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని కోటిమందకిపైగా మహిళలకు ఆర్థిక సహకారం అందించేందుకు షిండే సర్కార్ ఈ ముఖ్యమంత్రి లడ్కీ బహీన్ యోజనను తీసుకువచ్చింది. మహారాష్ట్రలో నివసించే మహిళలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునే మహిళల శాశ్వత నివాసం మహారాష్ట్ర అయిఉండాలి. ఈ పథకం కింద 21 ఏళ్ల నుంచి 65ఏళ్ల వయసు మధ్య ఉన్న మహిళలు అర్హులు. పెళ్లి అయిన మహిళలు, పెళ్లికాని వారు, భర్త విడిచిపెట్టిన వారు, విడాకులు తీసుకున్న వారు, నిరుపేద మహిళలు అర్హులు. దరఖాసుదారుల పేరు మీద ఏ బ్యాంకులోనైనా అకౌంట్ కలిగి ఉండాలి. దరఖాస్తుదారుల కుటుంబ ఆదాయం ఏడాదికి రూ.2.5 లక్షల కంటే ఎక్కువ ఉండకూడదు. పథకం దరఖాసునతకు ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డు, బ్యాంక్ అకౌంట్, కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, వయసు ధృవీకరణ పత్రం, రేషన్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆదాయ ధృవీకరణ పత్రం, జనన ధృవీకరణ పత్రం, ఓటర్ ఐడి కార్డు ఉండాలి. కుటుంబ ఆదాయం రూ.2.5 లక్షలకు మించి ఉండకూడదు. మహిళ కుటుంబసభ్యుల్లో ఎవరైనా ఆదాయపు పన్ను చెల్లిస్తుంటే అర్హతకు అనర్హులు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వం నుంచి రిటైర్మెంట్ పెన్షన్లు పొందేవారు ఇందుకు అర్హులు కారు. ప్రస్తుత, మాజీ ఎంపి, ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులు కూడా ఈ పథకం కిందకు రారు. రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన చైర్మన్, వైస్‌చైర్మన్, డైరెక్టర్, బోర్డు మెంబర్ కుటుంబసభ్యులు, ట్రాక్టర్ మినహా ఇతర 4 చక్రాల వాహనాలు కలిగి ఉన్నవారు, వారి కుటుంబ సభ్యులు ఈ పథకం కిందకు రారు. ముఖ్యమంత్రి లడ్కీ బహీన్ యోజన కింద అప్లై చేసుకునేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ఒక యాప్‌ను తీసుకువచ్చింది. నారీ శక్తి దూత్ యాప్‌లో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించింది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ డివైజ్‌లలో డౌన్‌లోడ్ చేసుకునేందుకు ప్లే స్టోర్, యాప్ స్టోర్‌లలో ఈ నారీ శక్తి దూత్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చారు.



## ఇక ప్రతి నెలా 'కిసాన్ కీ బాత్' శివరాజ్‌సింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** రైతులకు శాస్త్రీయ పరిజ్ఞానం అందించేందుకు ఇకపై ప్రతి నెలా రేడియోలో కిసాన్ కీ బాత్ కార్యక్రమం నిర్వహిస్తామని కేంద్రవ్యవసాయశాఖ మంత్రి శివ రాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. జాతీయ తెగుళ్ల నిఘా వ్యవస్థను ప్రారంభించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. కిసాన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా వ్యవసాయ మంత్రి, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు వివరిస్తారని తెలిపారు. తగు అవగాహన లేకపోవడంతో రైతులు ఇష్టం వచ్చినట్లు క్రిమిసంహారక మందులు వాడుతున్నారని, దీనిపై చైతన్యం కలిగించాల్సి ఉందని చెప్పారు. కృషి విజ్ఞాన కేంద్రాల నిర్వహణను మరింత మెరుగుపరిచి రైతులకు అందుబాటులోకి తేవాల్సి ఉందన్నారు.

## కెబిసిలో 'సంజూ శాంసన్‌పై ప్రశ్న.. రెండు లైఫ్‌లైన్‌లు వాడినా నిష్ప్రయోజనం

**ముంబయి, ఆగస్టు 16:** 'కౌన్ బనేగా కరోడ్ పతి' కార్యక్రమం ఎన్నో సీజన్లుగా ప్రేక్షకుల ఆదరాభిమానాలను చూరగొంటుంది. వ్యా ఖ్యాతగా అమితాబ్ బచ్చన్ తనకంటూ ప్రత్యే కముద్ర వేసుకున్నారు. కాగా 'కౌన్ బనేగా కరోడ్‌పడి 16' తాజా ఎపిసోడ్‌లో పోటీదారు రామ్‌కిషోర్ పండిట్‌ను అమితాబ్ రూ. 80,000 విలువైన క్రికెట్ సంబంధిత ప్రశ్న అడిగారు. దీనికి ఆయన రెండు లైఫ్‌లైన్లు విని యోగించుకున్నప్పటికీ సమాధానం చెప్ప లేక పోవడంతో పోటీనుంచి తప్పుకోవాల్సి వచ్చింది. '2024లో ఐపిఎల్ కెప్టెన్‌లుగా ఉన్న ఈ ఆట గాళ్లలో భారత్ కోసం ఎన్నడూ టెస్ట్ మ్యాచ్ ఆడనివారుఎవరు? అని అడిగారు. ఆప్షన్ గా ఎ-శ్రేయస్ అయ్యర్,



బి-హార్దిక్ పాండ్య, సి- సంజు శాంసన్, డి-రిషబ్ పంత్ ఇచ్చారు. దీనికి రామ్ కిషోర్ ఆడియన్స్ పోల్ ఉపయో గించు కున్నా సమాధానం చెప్పకపోవడంతో అమితాబ్ మరో లైఫ్‌లైన్ ఫోన్ ఎ ఫ్రెండ్, డబుల్ డిప్ ఉపయోగించుకోవచ్చని తెలిపారు. పోటీదారు ఇందులో స్నేహితుడికి కాల్ చేసే ఆప్షన్‌ను ఎంచుకున్నారు. అయినా సమాధానం తెలియకపోవడంతో డబుల్ డిప్ లైఫ్‌లైన్‌ను ఎం చుకొని ఎ-శ్రేయస్ అయ్యర్ పేరును స మాధానంగా ఎంచుకున్నారు. కానీ కంప్యూటర్ స్క్రీన్ అది తప్పుడు సమాధానం అని చెప్ప డంతో అతడు రూ.80వేలను కోల్పోవాల్సి వచ్చింది. రెండు లైఫ్‌లైన్లు ఉపయోగించుకున్నా ఫలితం లేకుండాపోయింది. సరైన సమాధానం సి-సంజు శాంసన్ అని బిగ్ బీ తెలిపారు. ఐపిఎల్‌లో రాజ స్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా ఉన్న సంజు టీమ్ ఇం డియా తరఫున ఇంకా టెస్టు ల్లోకి అరంగేట్రం చేయలేదని వివరించారు.



## పాలస్తీనియన్ల వీసాలు తిరస్కరించిన ఆస్ట్రేలియా..

**సిడ్నీ, ఆగస్టు 16:** పది వేలమంది పాలస్తీనియన్లు గత 10నెలలుగా వీసాకు దరఖాస్తు చేసుకున్నారని ఆ దేశ హోంమంత్రి టోని బుర్కో పేర్కొన్నారు. ఇజ్రాయెల్-గాజా మధ్య జరుగుతున్న యుద్ధంలో వేలాదిమంది పాలస్తీనీయులు మరణించారు. కొంతమంది శరణార్థులుగా పునరావాసం కోరుతూ పలు దేశాలకు వీసాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియాకు చేరుకున్న వీసా దరఖాస్తులు ఎక్కువ తిరస్కరణకు గురవుతు న్నాయని తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్ పౌరులు వీసాలు ఆమోదం పొందటం గమనార్హం. ఇప్పటివరకు 10 వేల మంది పాలస్తీనియన్లు ఆస్ట్రేలియా వీసాకు దరఖాస్తు చేసుకున్నారని ఆ దేశ హోం శాఖ మంత్రి టోనీ బుర్కో పేర్కొన్నారు. మీడి యా సంస్థ కథనం ప్రకారం 10,033 మంది పాలస్తీనియన్లు ఆస్ట్రేలియా వీసాకు దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో 2,922 వీసాలు ఆమోదంపొందగా 7,111తిరస్కరణకుగురయ్యాయి. ఇక ఇజ్రాయెల్ పౌరుల వీసాల్లో 235 తిరస్కరిచంగా, 8,646 ఆమోదం పొందాయి. ఇటీవల ఆస్ట్రేలియా సంకీర్ణ పార్లమెంటు సభ్యులు నిర్వహించిన సమావేశంలో హమాస్‌కు మద్దతు ఇవ్వటంలేదని నిర్ధారించాలనుకున్నారు. గాజా నుంచి వచ్చే వీసా దరఖాస్తుల మూల్యాంకనాన్ని కఠినతరం చేయాలని నిర్ణయించారు. పాలస్తీనియన్ల ప్రవేశం జాతీయ భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని ఆ దేశ ప్రతిపక్షనాయకుడు పీటర్‌డటన్ ఆ సమాశంలో పేర్కొన్నారు.

# ట్రంప్ ప్రచారానికి సీక్రెట్ సర్వీసెస్ ప్రత్యేక భద్రత

**వాషింగ్టన్, ఆగస్టు 16 :** అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్‌పై ఇటీవల జరిగిన దాడి నేపథ్యంలో సీక్రెట్ సర్వీసెస్ ఆయనకు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినట్లు అంతర్జాతీయ మీడి యాలో కథనాలు వచ్చాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు భద్రత పెంచినట్లుగా అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఆయన బహిరంగ సభలపై సీక్రెట్ సర్వీసెస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఫ్లోరిడా, వాషింగ్టన్‌లో ఉన్న ట్రంప్ కార్యాలయాల వద్ద కూడా సాయుధ



భద్రతను పెంచినట్లుగా అధికారులు పేర్కొన్నారు. భద్రతా ప్రమాణాల దృష్ట్యా అధ్యక్షుడు బైడెన్‌తో సహా ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేస్తున్నవారి భద్రతను సైతం పెంచినట్లు ఇతర అధికారులు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఓ సమావేశానికి ఆయన భారీ భద్రతో వచ్చారు. ట్రంప్‌నకు అభిమా నులు కరచాలనం ఇవ్వడానికి, సెల్ఫీలు దిగడానికి అధికారులు అనుమతించలేదు. చుట్టూ బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్ వలయం ఏర్పాటు చేశారు. సెక్యూరిటీని బలోపేతం చేశారు. దీనిపై ప్రచార ప్రతినిధి స్టీవెన్ చియుంగ్ మీడియా ప్రశ్నించగా ఆయన మాట్లాడుతూ భద్రతా వ్యవ హారాల వివరాలను వెల్లడించడం కుదరదన్నారు.

# మంత్రి జెపి నడ్డా ఎదుట వైద్యుల 'ఆరు డిమాండ్లు'

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జి కార్ మెడికల్ కాలేజీ ఆసు పత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రైయినీ వైద్యురాలిపై హత్యాచార ఘ టన దేశవ్యాప్తంగా సంచలనం సృ ష్టించింది. దీంతో దేశవ్యాప్తంగా వైద్యులు ఆందోళన బాట పట్టారు. శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపినడ్డాతో వైద్యులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి ఎదుట వైద్యులు తమ ఆరు డిమాండ్లను ఉం చారు. ఈ డిమాండ్లను వెంటనే అమ లు చేయాలని వారు ఈ సందర్భంగా మంత్రి జెపి నడ్డాను డిమాండ్ చేశారు. ఆగస్టు 9వతేదీ కోల్‌కతాలో వైద్యురాలి హత్యా చార కేసుపై నిష్పక్షపాతంగా విచారణ జరగాలన్నారు. అలాగే ఆరోగ్యరంగంలో విధులు నిర్వహిస్తున్న వారి సంరక్షణ కో సం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు. అందుకు సంబంధించిన ఆర్డినెన్స్ 48 గంటల్లో తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆర్డినెన్స్ బిల్లును వచ్చే పార్లమెంట్ శీతాకాలసమావేశాల్లో ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి సూచించారు.

## మహావికాస్ అఘాడి సిఎం అభ్యర్థిని ప్రకటించాలి

### శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే

**ముంబయి, ఆగస్టు 16:** ఈ యేడాది చివరిలో జ రిగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు విపక్ష మహా వికాస్ అఘాది (ఎంవిఎ) సన్నద్ధమవుతున్నది. ఏక్‌నాథ్ షిండే సర్కారుపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను సొమ్ముచేసుకొని అధికారంలోకి రావాలని పావులు కదుపుతోంది. అసెంబ్లీ ఎన్నికలకు సిఎం అభ్యర్థిని ప్రకటించి ఆపై ప్రచా రానికి శ్రీకారం చుట్టాలని శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే విపక్ష కూటమికి పిలుపు ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్, శరద్ పవార్ ఎన్సీపి ప్రకటించే సిఎం అభ్యర్థికి తమ పార్టీ బేషరతుగా మద్దతు ఇస్తుందని ఠాక్రే స్పష్టం చేశారు. ఎంపిఎ సమావేశంలో ఠాక్రే ఈ విషయాన్ని నొక్కి చెప్పారు. రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు ఈ ఎన్నికల్లో ఎంవిఎ పోరాడుతుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఎంవిఎ సిఎం అభ్యర్థిని ప్రకటించాలని, పృథ్వీ రాజ్ చవాన్ లేదా శరద్‌పవార్ సిఎం పదవికి




వారి ప్రతిపాదనలు ప్రకటిస్తే వారికి తాము బేషరతుగా మద్దతిస్తామని ఠాక్రే స్పష్టం చేశారు. అత్యధిక సీట్లు గెలిచిన పార్టీ నుంచి సిఎం అభ్యర్థిని ప్రకటించాలనే పద్ధతిని గతం నుంచి అనుసరించడం జరుగుతున్నదని చెప్పారు. గత కూటముల్లోనూ తాము ఇదే ఫార్ములా అనుసరించామని గుర్తు చేశారు. పార్టీ గుర్తును ఏక్‌నాథ్ షిండే శివసేన దక్కించుకోవడంపై ఠాక్రే స్పందిస్తూ వారు నా 'విల్లుబాణం' చిహ్నాన్ని దొంగిలించినా, నేను వారి వెన్నులో మంట పెట్టడానికి 'లైటింగ్ టార్చ్'ను గుర్తుగా తీసుకున్నానని చెప్పారు.

## థాయ్‌లాండ్ నూతన ప్రధానిగా పేటోంగ్టార్న్ ఎన్నిక

**బ్యాంకాంక్,ఆగస్టు 16 :** మాజీ ప్రధానమంత్రి తక్సిన్ షినవత్ర కుమార్తె పేటోంగ్టార్న్ థాయ్‌లాండ్ నూతన ప్రధానిగా ఎన్నికయ్యారు. నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏండ్ల ప్రధాని స్రెట్టా థావిసిన్ పదవి నుంచి దిగిపోవడంతో 37 ఏళ్ల పెటోంగ్టార్న్ అభ్యర్థిత్వానికి పాలక ఫ్యూ థాయిపార్టీ నేతలు, సంకీర్ణ భాగస్వాములు మద్దతు ప్రకటించాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం పార్లమెంట్ ఓటింగ్ ద్వారా ఆమె అభ్యర్థిత్వం ఖరారైంది. దీంతో థాయ్‌కి రెండో మహిళా ప్రధానిగా ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు. అదే విధంగా షినవత్ర కుటుంబం నుంచి మూడో ప్రధానిగా, దేశంలో అతిపిన్న ప్రధానిగా కూడా పెటోంగార్న్ రికార్డు యుంగ్లక్ షినవత్ర ప్రధాని బాధ్యతలు నిర్వర్తిం చారు. వారి తర్వాత ఆ కుటుంబం నుంచి తక్సిన్ కుమార్తె థాయ్‌లాండ్ ప్రధానిగా ఎన్నికయ్యారు.

కాగా, థాయ్‌లాండ్ రాజ్యాంగ న్యాయస్థానం తీర్పు ఈ దేశ రాజ కీయాల్లో ప్రకంపనలు సృష్టించింది. నైతిక ఉల్లం ఘనలకు పాల్పడిన 62ఏండ్ల ప్రధాని స్రెట్టా థా విసిన్‌ను తక్షణం పదవి నుంచి తొల గిస్తూ న్యాయస్థానం ఇప్పుడు మరో సంచలన తీర్పును ప్రకటించింది.


**రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌ల గమనిక కోసం ఎగ్జిట్ ఆఫర్ బహిరంగ ప్రకటన**

**స్కూటర్స్ ఇండియా లిమిటెడ్**

(భారత ప్రభుత్వ సంస్థ) CIN: L25111UP1972GOI003599

3/481 యొక్క 1వ అంతస్తు, వికల్ప్ ఖండ్, గోమ్తీ నగర్, లక్నో, UP 226010, ఇండియా, టెలిఫోన్ నం.0522-3119593

ఇ-మెయిల్: csscootersindia@gmail.com, వెబ్‌సైట్: www.scootersindialimited.com

ఈ ఎగ్జిట్ ఆఫర్ బహిరంగ ప్రకటన ("Exit Offer PA") నిబంధన 26 మరియు SEBI (ఈక్విటీ షేర్ల యొక్క డిలిస్టింగ్) నిబంధనలు 2021 యొక్క వర్తించే ఇతర ఏర్పాట్లు, న్యూఢిల్లీ, భారత ప్రభుత్వ భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ద్వారా భారత రాష్ట్రపతిచే ఎప్పటికప్పుడు SEBIచే మంజూరు అయిన మినహాయింపులు అనుగుణంగా జారీ చేయబడుతోంది. ప్రస్తుత కంపెనీ యొక్క చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నవీన్ కౌల్ ("Acquirer") ప్రాతినిధ్యంతో కంపెనీ యొక్క ప్రొమోటర్ స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ ("Company") యొక్క మిగిలిన పబ్లిక్ షేర్‌హోల్డర్స్ ("Residual Shareholders")కు, BSE లిమిటెడ్ ("BSE") అనగా స్టాక్ ఎక్స్ఛేంజ్ నుండి ఒక్కొక్క- రూ.10/- యొక్క ముఖ విలువతో (ఈక్విటీ షేర్లు) కంపెనీ యొక్క పూర్తి పెయిడ్-అప్ ఈక్విటీ షేర్స్ యొక్క స్వచ్ఛంద డీలిస్టింగ్ సంబంధించి, ఈ ఎగ్జిట్ ఆఫర్ PA, మే 03, 2023 తేదీ గల ఇనీషియల్ పబ్లిక్ ఎనౌన్స్‌మెంట్ ("IPA") డిసెంబర్ 06, 2023 తేదీ గల పబ్లిక్ ఎనౌన్స్‌మెంట్ డిసెంబర్ 08, 2023న మరియు డిసెంబర్ 09, 2023 ("PA") ప్రచురింపబడినది. మరియు డిసెంబర్ 20, 2023 తేదీ గల లెటర్ ఆఫ్ ఆఫర్ ("Letter of Offer") వాటికి కొనసాగింపు అయివున్నది. ఈ ప్రకటనలో నిర్వచించబడకుండా ఉపయోగించబడిన నిబంధనలు IPA, PA మరియు లెటర్ ఆఫ్ ఆఫర్‌లలో ఉద్దేశించబడిన విధంగానే అవే అర్థాలు కలిగి ఉంటాయి.

BSE దాని నోటీస్ నంబర్ 20240605-51 తేది: జూన్ 05, 2024 ప్రకారం, 12.06.2024 నుండి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్ల ట్రేడింగ్ (Scrip Code: 505141) నిలిపి వేసిందని మరియు జూన్ 20, 2024 నుండి పైన పేర్కొనబడిన స్క్రిప్ BSE నుండి డిలిస్టెడ్ చేయబడిందని సమాచారం వెల్లడి చేసింది.

డిలిస్టింగ్ ఆఫర్ తర్వాత కూడా ఈక్విటీ షేర్స్ కలిగి ఉండటం కొనసాగిస్తున్న రెసిడ్యుయల్ షేర్‌హోల్డర్‌లు, వారి ఈక్విటీ షేర్స్‌ను ఒక్కొక్క ఈక్విటీ షేర్ ("Exit Price") రూ.31.78/- వద్ద ఎక్వైరర్‌కు టెండర్ చేయడం SEBIచే ("Exit Window") అనుమతింపబడిన అటువంటి ముందు తేదీ లేదా 20.06.2024 నుండి 19.06.2026 వరకు చేయవచ్చును. రెసిడ్యుయల్ షేర్‌హోల్డర్‌లకు, ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్ ఎగ్జిట్ దరఖాస్తు ఫారం ("Exit Letter of Offer")తోసహా పంపబడుతోంది.

రెసిడ్యుయల్ షేర్‌హోల్డర్‌లు అవసరమైన డాక్యుమెంట్‌లతో సహా వారి ఎగ్జిట్ దరఖాస్తు ఫారంను ఎటువంటి ఆలస్యం లేకుండా దాఖలు చేయవచ్చును. ఎక్వైరర్‌చే ఎగ్జిట్ దరఖాస్తు ఫారం అందుకొన్న సంబంధిత క్యాలెండర్ నెల ముగింపు నుండి 10 పని రోజులలోగా నెలవారీ ప్రాతిపదికపై ఎక్వైరర్ చెల్లింపు చేస్తారని గమనించ కోరుతున్నాము. ("Monthly Payment Cycle") ప్రథమ నెలవారీ చెల్లింపు సైకిల్, ఆగస్టు 31, 2024 నుండి 10 పని రోజులలోపుగా చేయబడుతుంది.

ఒకవేళ ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్ అందకపోయినా లేదా తదుపరి ఏవైనా వివరాలు లేదా విచారణకైనా, రిజిస్ట్రార్‌కు రాయవచ్చు లేదా కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.scootersindialimited.com వద్ద లేదా క్రింద పేర్కొనబడిన మేనేజర్/రిజిస్ట్రార్ యొక్క వెబ్‌సైట్ నుండి సాఫ్ట్ కాపీ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

| ఎగ్జిట్ ఆఫర్‌కు మేనేజర్ | ఎగ్జిట్ ఆఫర్‌కు రిజిస్ట్రార్ |
| --- | --- |
| Corporate Professionals<br>కార్పొరేట్ ప్రొఫెషనల్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్<br>D-28, సౌత్ ఎక్స్‌టెన్షన్ పార్ట్-1, న్యూఢిల్లీ-110049, ఇండియా<br>సంప్రదించవలసిన వ్యక్తి: Ms. అంజలీ అగర్వాల్<br>ఫోన్: 011-40622230/40622209, ఇ-మెయిల్: mb@indiacp.com,<br>వెబ్‌సైట్: www.corporateprofessionals.com<br>SEBI రిజిస్ట్రేషన్ నెం.: INM000011435 చెల్లుబాటు కాలం: శాశ్వతం<br>కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్: U74899DL2000PTC104508 | Skyline Financial Services Pvt. Ltd.<br>స్కైలైన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్<br>D-153-A, 1వ అంతస్తు, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఏరియా, ఫేజ్-1, న్యూఢిల్లీ-110020, ఇండియా<br>సంప్రదించవలసిన వ్యక్తి: Mr. పవన్ సింగ్ బిష్త్<br>ఫోన్: 011-26812682/83 & 64732681 నుండి 88<br>ఇ-మెయిల్: admin@skylinerta.com, వెబ్‌సైట్: www.skylinerta.com<br>SEBI రిజిస్ట్రేషన్ నెం.: INR000003241 చెల్లుబాటు కాలం: శాశ్వతం<br>కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్: U74899DL1995PTC071324 |

ప్రదేశం : లక్నో
తేది : ఆగస్టు 17, 2024

ఎక్వైరర్ తరపున మరియు కొరకు
సం/- నవీన్ కౌల్
(అధీకృత చేవ్రాలుదారుడు)



## విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబుకు అవార్డు

ఆరిలోవ, ఆగస్టు 16, ప్రభాతవార్త

విశాఖ పోలీస్ గ్రౌండ్స్‌లో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్స వ వేడుకల్లో భాగంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖభత్ర బాగ్చి సమక్షంలో విమ్స్ డైరెక్టర్ ఏపీ జీవన్దాన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ కె. రాంబాబు ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. విమ్స్ ఆసుపత్రికి వచ్చే రో గులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు జీవన్దాన్ పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు కల్పించడం పట్ల ఆయన సేవలను ప్రశంసించారు. విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాం బాబుకు లభించిన అవార్డు పట్ల ఉద్యోగులు, ఆసుపత్రి సిబ్బంది అభినందనలు తెలిపారు.

## సెబీ వద్ద డిఆర్ హెచ్ పి దాఖలు చేసిన మెటల్‌మ్యాన్ ఆటో లిమిటెడ్

ఆరిలోవ, ఆగస్టు 16, ప్రభాతవార్త

మెటల్‌మ్యాన్ ఆటో లిమిటెడ్ ("మెటల్‌మ్యాన్" లేదా "ది కంపెనీ), దాని డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ("డిఆర్ హెచ్ పి")ని మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ("సెబీ") వద్ద దాఖలు చేసింది. ఆటోమోటివ్, నాన్-ఆటోమోటివ్ రంగాల్లోని అసలైన పరికరాల తయారీదారుల ("ఓఈఎంలు") కోసం షీట్ మెటల్, ట్యూబ్యులర్ ఫ్యాబ్యులర్ ఫ్యాబ్రికేషన్, మెటల్ ఫినిషింగ్, కాంపోనెంట్‌ల అసెంబ్లింగ్ కోసం ఒక స్టాప్ షాప్‌గా కంపెనీ వెలుగొందుతుంది. ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ఒక్కొక్కటి ముఖ విలువ రూ.2) ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా నిధులను సేకరించాలని కంపెనీ యోచిస్తోంది. దీనిలో ఫ్రెష్ ఈక్విటీ రూ.350 కోట్ల రూపాయలు ఉంటే, 12,636, 162 ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్‌గా అందుబాటులో ఉంచారు. యాక్సిస్ క్యాపిటల్ లిమిటెడ్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్, మరియు మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ లిమిటెడ్ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌లుగా వ్యవహరించనున్నాయి.

## 19నుంచి గీతంలో అంతర్జాతీయ సిన్ ఫ్యూయల్స్ సదస్సు

విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త



మొట్టమెదటి అంతర్జాతీయ సిన్ ఫ్యూల్స్ సదస్సుని 2024ఆగస్టు 19, 20తేదీలలో తమ విశాఖ క్యాంపస్‌లో గీతం డీమ్డ్ టుబి యూనివర్సిటీ నిర్వహించనుంది స్వచ్ఛ ఇంధన వనరులకు మారడంలో ఎదురువుతున్న ప్రపంచ సవాళ్ళను తక్షణమే పరిష్కరించడానికి విద్య పరిశ్రమ, ప్రభుత్వ రంగంలోని నిపుణులను ఈసదస్సు ఒకచోట చేర్చనుందని చెప్పారు. ఇంధన పరివర్తన కోసం న్యూక్లియర్ హైడ్రోజన్ ఇంధనాల ఏకీకరణ అనే నేపథ్యంతో నిర్వహించనున్న ఐఎస్ఎఫ్ సి 2024 పర్యావరణ అనుకూల నమ్మదగిన ఇంధన భవిష్యత్తు కోసం వినూత్న పరిష్కారాలను పరిశీలిస్తుం దన్నారు. భారతదేశం యొక్క వికసిత్ భారత్ మొక్క లక్ష్యంకు అనుగుణంగా స్వచ్ఛ ఇంధనం పర్యావర ణ అనుకూల అభివృద్ధి పట్ల దేశం యొక్క నిబద్ధతను ఐఎస్ఎఫ్ సి వెల్లడిస్తుందని పచ్చదనం మరింత సంపన్నమైన భవిష్యత్తు దిశగా మన ప్రయాణానికి దోహదపడుతుందన్నారు. భాగస్వామ్యాలు పెంచుకోవటం జ్ఞానాన్ని పంచుకోవడం శిలాజ ఇంధనల నుంచి దూరంగా మారడాన్ని వేగవంతం చేయడానికి అవసరమైన వ్యూహాల అభివృద్ధి ప్రోత్సహిం చడం ఈ సదస్సు లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఐఐపీఈ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వివిఎస్ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ ఇంధన పరివర్తన సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యంగా భారతదేశానికి స్వచ్ఛమైన ఇంధన భవిష్యత్తు దిశగా ఒక కిలకమైన దశను ఇంటర్నేషనల్ సిన్ ఫ్యూల్స్ కాన్ఫరెన్స్ 2024 సూచిస్తుంద న్నారు. ప్రపంచ గణనీయంగా ఇందన సవాళ్ల ఎదుర్కొంటున్న సమయంలో పెరిగిన పునరుత్పాదక సామర్థ్యం తగ్గిన ఉద్గారాలు గ్రీన్ హైడ్రోజన్ స్వీకరణ ఇంధన సామర్థ్యం గురించి నొక్కిచెప్పడం చేస్తుంది. విద్యా పరిశ్రమ, ప్రభుత్వం నుంచి నిపుణులను ఒకచోట చేర్చడం ద్వారా మేము స్థిరమైన ఇంధన పరిష్కారాలు అభివృద్ధి, విస్తరణను వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇవి ఆలోచనలు, వ్యూహాల క్రాస్ పొలినేషన్ ద్వారా మన గ్రహం యొక్క భవిష్యత్తుకు ముఖ్యమైనవి అని అన్నారు. ఈసదస్సులో నీతి ఆయోగ్ సభ్యుడు వికె సారస్వత్ ఇంధన పరివర్తనపై ప్రధాన మంత్రికి సలహాదారు తరుణ్‌కపూర్ వంటి ప్రముఖుల ముఖ్యోప న్యాసాలు ఉంటాయిని అదనంగా ప్యానెల్ చర్చలు సెషన్‌లు అంతర్జాతీయ,అధిక ఉష్ణోగ్రత సబ్‌క్రిటికల్ మైక్రో రియాక్టర్‌లు భారతదేశంలో హైడ్రోజన్ భవిష్యత్తు వంటి అనేక రకాల అంశాలను స్పృశిస్తాయి. పరివర్త నాత్మక పరిశోధనల ద్వారా వాతావరణ మార్పు ఆహార భద్రత, పర్యావరణ అనుకూల ఇంధన ప్రజారోగ్యం వంటి ప్రపంచ సవాళ్లను ఎదుర్కొవడంలో కీలకమైన సంస్థగా గీతం ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా ఆవిష్కరణ లను నడిపించే పరిష్కారాలను చురుకుగా అనుసరిస్తుందని తెలిపారు.

## మరమ్మతులు, చెట్ల నరికివేత నేపథ్యంలో విద్యుత్ అంతరాయం

మధురవాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త

శనివారం ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నాం 2గంటల వరకు 11కెవి గొరపల్లి ఫీడర్ పిఎంఐ, అలాగే రాంపురం సబ్ స్టేషన్ నిర్వహణ మరామత్తులు, చెట్ల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాదించబడింది. ఈ కింద ప్రాంతాలైన గంగమ్మపేట గొరపల్లి, గవరపాలెం, వెల్ఫేర్ కాలేజ్ కోట్ని వాణిపాలెం సంతపాలెం, గొల్లలపాలెం మొదైలన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదు కావున స్థానిక ప్రజలు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జోన్-3 విశాఖ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో వెల్లడించారు.



## ప్రశంసాపత్రంను అందుకున్న బివి పార్వతీశం

విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రతిభ కనబరిచిన హెల్త్ సూపర్‌వైజర్ బివి పార్వతీశంకు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రశంసాపత్రంను అందచేసారు.

## సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ తక్షణమే అమలు చేయాలి

### తెలుగుశక్తి అధ్యక్షుడు బివి రామ్ డిమాండ్

విశాఖపట్నం ఆగస్టు 16, ప్రభాతవార్త



దేశంలో మహిళలందరికీ రక్షణ కల్పించే విధంగా జాతీయ రక్షణ చట్టం తక్షణమే అమలు చేయాలని ఇందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు అడుగు ముందుకు వేయా లని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేశారు. కోల్‌కత్తాలో వైద్య విద్యార్థిని పై దారుణంగా అత్యా చారం చేసి హత్యచేయడానికి నిరసిస్తూ శుక్రవారం ఉదయం విశాఖ సాగర తీరంలో భారీ సంఖ్యలో వైద్య విద్యార్థులు, వైద్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనకు తెలుగుశక్తి సంఘీభావం ప్రకటించారు. ఈ ఘట నకు పాల్పడిన వారిపై ప్రోత్సహించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## పోర్టు చైర్మన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నడా.సిహెచ్ అవతారం నాయుడు

జగదాంబ, ఆగస్టు 16, ప్రభాతవార్త



విశాఖపట్నం పోర్టు అథారిటీ ట్రాఫిక్ విభాగంలో డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ డాక్టర్ సిహెచ్.అవతారం నాయుడుకు పోర్టు చైర్మన్ అంగ ముత్తు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అంద చేసారు. విశాఖపట్నం పోర్టులో ట్రాఫిక్ విభాగంలో కార్మికులకు ఆరోగ్య పర్యావరణ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నందుకుగాను అవతారం నాయుడుకు అవార్డు అందచేసారు.జీవిఎం పోర్టు పరిసర విభాగంలో వెకేటెన్, జబ్బర్‌తోట, జాలారిపేట తదితర ప్రాంతాల్లో లక్ష మొక్కలను పంపిణీ చేసారు. పోర్టులోని కార్మికులకు సేఫ్టీ అవగాహన విషయంలో తగు సూచనలు, సలహాలు ఇచ్చినందుకుగాను అవార్డును అందుకున్నారు. సిహెచ్ సూపర్‌వైజర్లు అవతారం నాయుడుకు అభినం దనలు తెలిపారు. సూపర్‌వైజర్లు కె.శ్రీనివాసరావు,జి.వి.రమణ, వెంకట్ గణేశ్, జి.ఆర్ అభినందనలు తెలిపారు.

## మైనార్టీ వక్ఫులు పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా అన్‌లమ్‌ఖాన్ నియామకం

జగదాంబ, ఆగస్టు 16, ప్రభాతవార్త



రాష్ట్ర మైనార్టీ వక్ఫులు పరిరక్షణ సమితి విశాఖ జిల్లా అధ్యక్షుడిగా 14వ వార్డు సీతమ్మధారకు చెందిన మహమ్మద్ అన్‌లమ్‌ఖాన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మైనార్టీ వక్ఫులు పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ ఫారూఖ్ షుబ్లీ నగరంలోని ఓ హోటల్లో జరిగిన సమావేశంలో నియామకపత్రాన్ని అంద చేసారు. అధ్యక్షుడు ఫారూఖ్ మాట్లాడుతూ త్వరలో విశాఖలోని అన్ని నియోజక వర్గ ఆగలకు అధ్యక్షులను కొత్తగా నియమితులైన అధ్యక్ష, కార్యదర్శుల సారథ్యంలో నియామకాలు జరుగుతున్నాయన్నారు. మైనార్టీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. మహ్మద్ అన్‌లమ్‌ఖాన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గౌరవప్రదమైన పదవిని కేటాయించడం ఆనందంగా ఉందన్నారు. ఫారూఖ్ షుబ్లీ, మహమ్మదీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సెబికి డీఆర్‌హెచ్‌పి దాఖలు చేసిన ఇన్వెంచరస్ నాలెడ్జ్ సొల్యూషన్స్

విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

టెక్నాలజీ ఆధారిత హెల్త్‌కేర్ సొల్యూషన్స్ సంస్థ ఇనవెంచరస్ నాలెడ్జ్ సొల్యూషన్స్ లిమిటెడ్ తమ ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్‌ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా సెబీకి సమర్పించింది. కంపెనీ ప్రధానంగా అమెరికా మీద ఫోకస్ తో కెనడా ఆస్ట్రేలియాలో కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఆఫర్‌ఫర్ సేల్ విధానంలో రూ.1ముఖ విలువ చేసే 2,81,84,060వరకు షేర్లను కంపెనీ విక్రయిస్తోంది. 2024మార్చి 31నాటికి ఇన్వెంచరస్ నాలెడ్జ్ సొల్యూషన్స్‌కి 800పైచిలుకు హెల్ కేర్ సంస్థల క్లయింట్లుగా ఉన్నాయి. అమెరికాలో ప్రొవైడర్ ఎనేబుల్‌మెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ మార్కెట్ 2028 నాటికి 323 బిలియన్ డాలర్లకు చేరవచ్చని అంచనా. ఇండియా జేఎం ఫైనాన్షియల్‌లో జేపీ మోర్గాన్ ఇండియా నోమురా ఫైనాన్షియల్ అడ్వైజరీ అండ్ సెక్యూరిటీస్ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## కెనరా విద్యాజ్యోతి పథకం క్రింద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు

విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

కెనరా బ్యాంక్ డా.అంబేడ్కర్ విద్యాజ్యోతి స్కాలర్‌షిప్ స్కీమ్ క్రింద కెనరా బ్యాంక్ విశాఖ ప్రాంతీయ కార్యాలయం ఆవరణలో 5నుంచి 10వ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఎస్సీ ఎస్టీ విద్యార్థులు ఆరుగురికి రూ.24వేలు చొప్పున ఉపకారవేతనాలు అందించారు. ఈసందర్భంగా కెనరా బ్యాంక్ విశాఖపట్నం ఏజిఎం ఎన్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే చదువుపై ఇష్టం పెంచుకునే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. 11ఏళ్లుగా ప్రతిభ గల ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు తెలిపారు. సామాజిక సేవలో కెనరా బ్యాంక్ ఎప్పుడూ ముందుంటుందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్న తెలిపారు. ప్రభుత్వాల సహకారంతో ఇతర దేశాల్లో చదువుకునే వారికి విద్యా రుణాలు అందిస్తున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి కె రామేశ్వర్ జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి వి నాగశిరీష్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలుఅందించిన అధికారులు, ఉద్యోగులకు ఉత్తమ ప్రశంసా పత్రాలు

### జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా అందజేత



పాడేరు, ఆగస్ట్16, ప్రభాతవార్త:

78వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిద శాఖల అధికారు లకు. ఉద్యోగులకు,వైద్యులకు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాలను అందజేసారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురష్కరించు కుని పాడేరు జిల్లా కేంద్రం తలారిసింగిలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో అవార్డులను అ్దజేసారు. ఉత్తమ సేవలతో పాటు ఇటీవల వరల్లో విస్తృత సేవలు అందించిన అధికారులకు,సిబ్బందికి,ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ఉత్తమ ప్రశంసా పత్రాలను అందజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్‌కలెక్టర్ అభిషేక్ గౌడ్,పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్,జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమోదకొండమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారంతో కుంకుమార్చనలు..పూజలు

పాడేరు, ఆగస్ట్16, ప్రభాతవార్త:



శ్రావణ శుక్రవారం కావడంతో ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు.శ్రావణ మాసంతో పాటు శ్రావణ శుక్రవారం కావడంతోఅమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశిస్సులు పొందటానికి భక్తులు ఉదయం నుంచే అమ్మవారి దర్శనానికి ఖటల యానికి రావడంతో భక్తులతో కిక్కిరిసి పోయింది. ఇదిలా ఉండగా శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారి కళ్యాణమ ఒడపంలో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంశర్మ భక్తులతో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.అమ్మవారికి కుంకుమరాచ్చన ప్రత్యేక పూజలు నిర్వహించడానికి అధిక సంఖ్యలో మహిళలు వచ్చి కుంకుమార్చన పూజలో పాల్గొన్నారు. కుంకుమార్చనలో కొట్టగుల్లి సింహాచలంనాయుడు, రమాదేవీ, సల్లారామకృష్ణ పాల్గొనగా ఈ కార్యక్రమం శ్రీ మోదకొం డమ్మఅమ్మవారి ఆలయకమిటీ ప్రధానకార్యదర్శి కిల్లుకోటిబాబునాయుడుపర్యవేక్షణలో నిర్వహించారు.

## చింతూరు ఎఎస్పీగా పంకజ్‌కుమార్ మీనా

చింతూరు ఆగష్టు16 ప్రభాతవార్త

చింతూరు ఎయస్‌పిగా పంకజ్‌కుమార్ మీనాను ప్రభుత్వం నియవమించింది.చింతూరులో ఎయస్‌పి గా పనిచేస్తున్న రాహుల్‌మీనాను గుంతకల్ రైల్వే యస్‌పిగా బదిలిచేశారు.ఎపి ప్రభుత్వం 10 మంది ఐపియస్ అధికారులను బదిలి చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారి చేసింది.తాజా ఉత్తర్వుల్లో చింతూరు ఎయస్‌పిగా పనిచేస్తున్న రాహుల్‌మీనాను బదిలి చేశారు.



## జాతీయ రహదారి 30పై బస్సు ప్రమాదం

### తృటిలో తప్పించుకున్న 42 మంది ప్రయాణికులు

చింతూరు ఆగష్టు16 ప్రభాతవార్త

ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన గుప్తా ట్రావెల్స్ బస్సు జాతీయ రహదారి ఎన్.హెచ్.30పై శుక్రవారం చీకటిపడే సమ యంలో ప్రమాదానికి గురైంది.రహదారి నిర్మాణం జరు గుతున్న ప్రాంతంలో అదుపు తప్పిన బస్సు రోడ్డు ప్రక్క కు దిగిపోయింది. ఈ ఘటన ఎటపాక మండలం రామగోపాలపురం- పాలమడుగు మధ్య నిర్మాణంలో ఉన్న టోల్‌ప్లాజా దగ్గర జరిగింది.బస్సు ఛత్తీస్‌ఘడ్‌లోని జగ్దల్‌పూర్ నుండి హైద్రాబాద్ వెళ్తుండగా ఈ ప్రమా దం జరిగింది. తృట్టిలో పెను ప్రమాదం తప్పటంతో 42 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటప డ్డారు.గుత్తెదారు సంస్ద నిర్వాకం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నట్టు ప్రయాణికులు, బస్సు, లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. అయినా చెవిటోడి ముందు శంఖం ఊదినట్టు ఉంది పరిస్దితి అని స్దానికులు సోషల్‌మీడియాలో దుమ్మెత్తిపోస్తున్నారు.సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవ ని విమర్శలు వస్తున్నాయి.సోయన్.హెచ్.అధికారులు కాస్త స్పందించాలని బాధితులు కోరుతు న్నారు.సార్/మేడం..ఈ సర్పంచ్ మనకు యాడ్ ఇచ్చారు, దయచేసి ప్రాధాన్యతనివ్వగలరు.

## అధికారంతో తేలేని 'పాఠశాల'..ఆందోళనతో తెస్తారట!

### అనవసర ఆవేశంతో ఆరోగ్యంపాడు-ఎంపిపికి రేవళ్ల సర్పంచ్ చురక

కొయ్యూరు, ఆగష్టు16, ప్రభాతవార్త



అయిదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు తేలేని ప్రాధమికపాఠశాల, ఆందోళనచేసి తెస్తాననటం విడ్డూరంగా ఉందని, అనవసర ఆవేశానికిలోనై ఎంపిపి బడుగురమేష్ ఆరోగ్యంపాడుచేసుకోవద్దంటూ రేవళ్లసర్పంచ్ జనుమూరి వెంకటలక్ష్మి ఎద్దేవాచేసారు. శుక్రవారం ఆమెవిలేకరులతో మాట్లాడుతూ-అయిదు సంవత్సరాలు వైసిపి అధికారంలో ఉండగా, వైసిపిఎమ్మెల్యే, వైసిపిఎంపి ఉన్నసమయంలో రేవళ్లగ్రామానికి ప్రాధమికపాఠశాలను మంజూరు చేయించలేకపోయారని, అటువంటిది టిడిపి అధికారంలోనికి వచ్చిన మూడునెలల్లో రేవళ్లలో పాఠశాలను ఏర్పాటుచేయడంతోపాటు, త్వరలో రెగ్యులర్ చేయను ఒడగా అభినందించాల్సి న ఎంపిపి బడుగురమేష్ విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. అరకునియోజక వర్గంలో తక్షణమే పాఠశాలపక్కాభవనాన్ని మంజూరుచేసిన మంత్రి లోకేష్‌తోపాటు తమ టిడిపినేతల చొరవతో రేవళ్లపాఠశాలను ఖచ్చితంగా రెగ్యులర్‌చేయిస్తామని, టిడిపి ప్రభుత్వం చేతలప్రభుత్వమని, గత వైసిపిలా మాటల ప్రభుత్వంకాదని అన్నారు. దీనికోసం అనవసర ఆమరణ దీక్షలకు పాల్పడి ఎంపిపి ఆరోగ్యం పాడుచేసు కోవద్దని హితవుపలికారు. ఎన్నికలు ఎప్పుడువచ్చినా మంప సెగ్మెంట్‌లో 75శాతం మెజార్టీసాధిస్తామని చెప్పిన ఎంపిపి రమేష్, ఇటీవలజరిగిన సార్వత్రికెన్నికల్లో తనసొంత పంచాయితీలో కూటమికి 300ఓట్లు మెజార్టీరా వడంపై ఏమంటారని?ప్రశ్నించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఎంపిపి, తమప్రభు త్వంచేస్తున్న అభివృద్ధికి సహకరించాలని, లేదంటే మౌనంవహించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపినేతలు మట్టపర్తి అప్పలరాజు, చవాకులస్వామి, బేతాళఅప్పారావు పాల్గొన్నారు.

### ఎంపిపికి లేని ఎన్నికలకోడ్ సర్పంచులకేనా?: సర్పంచుల ధ్వజం

ఆగస్టు15వేడుకల నిర్వహణకు సంభంధించి ఎంపిపి బడుగురమేష్‌కు లేని ఎన్నికలకోడ్, సర్పంచులకుమాత్రమే వర్తించిందా?అని రాజేంద్రపాలెం, కొయ్యూరు సర్పంచులు పీటాసింహాచలం, మాకాలబాలరాజు ప్రశ్నించారు. అధికారులు ఇంకా గతప్రభుత్వఛాయలు నుండి బయటపడలేదని, ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేస్తామని వారు హెచ్చరించారు.



## బురదలోదిగబడ్డ మంప నైట్‌హాల్ట్ ఆర్టీసి బస్సు

కొయ్యూరు, ఆగస్టు16, ప్రభాతవార్త

శుక్రవారం పాడేరునుండి మండలంలోని మంప బయలుదేరిన పాడేరు ఆర్టీసిడిపోకుచెందిన నైట్‌హాల్ట్ ఆర్టీసిబస్సు ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి, రోడ్డుప్రక్కనున్న బురదలో దిగబడిపోవడంతో ప్రయాణికులు కొంతసేపు ఇబ్బందికి గురయ్యారు. సాయంత్రం నిర్ణీతసమయానికి బయలుదేరిన ఆర్టీసి బస్సు కోడాపల్లి, బడిమెల కోలని గ్రామాలమధ్య బురదలో దిగబడటంతో కొంతసేపు డ్రైవర్‌ప్ర యత్నించినా, బస్సు బురదనుండి బయటకురాకపోవడంతో అటుపై జెసిబిసాయంతో బస్సును బురదనుండి బయటకులాగడంతో ప్రయాణీకులు ఊపిరిపీల్చుకున్నారు.

## విద్యార్థులకు స్కూలు బ్యాగ్‌లు పంపిణి

జగదాంబ, ఆగస్టు 16, ప్రభాతవార్త



భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చినవాల్తేరు మహమ్మదీయు మసీదు ప్రాంగణంలో 21వ వార్డు బిజెపి నాయకుడు మహ్మద్‌గౌస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, పుస్తకాలు, స్వీట్లు పంచిపెట్టారు.కార్యక్రమానికి ముఖ్యఅ తిధిగా హాజరైన బిజెపి జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు మేడపాటి రవీంద్రరెడ్డి మాట్లాడుతూ దేశస్వాతంత్ర్యం కోసం అశువులుబాసిన అమరవీరులకు నివాళులర్పిం చారు.ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బద్రున్నిషాగౌస్, జనసేననా యకురాలు జి.నందిత, బిజెపి నాయకులు దానేష్, దామోదర్ యాదవ్, మురళీమోహన్‌రాజు, ఎల్.శ్రీరామ్‌ప్రసాద్, జగదీష్, రామకృష్ణ, ఆకుల శ్రీనివాస్,యోగేష్ పాల్గొన్నారు.

## హోం మంత్రి వంగలపూడి అనిత ఇంట్లో వరలక్ష్మీ వ్రతం

నక్కపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఏపీ రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనిత నక్కపల్లి మండలం సారి పల్లిపాలెం స్వగృహంలో వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అని తతో పాటు కుటుం బ సభ్యులు ఈ పూజల్లో పాల్గొన్నా రు. వేదపండి తులు పూజా క్రతవులు జరి పించారు. ఈపూజా కార్యక్రమానికి హోం మంత్రి పలువురు మహిళలను ఆహ్వా నించారు.



## ఎమ్మెల్సీగా బొత్ససత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక

విశాఖపట్నం ఆగస్టు 16 , ప్రభాతవార్త

స్థానిక సంస్థల కోటాలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీ గా ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. ఇటీవల ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి ఇద్దరు నామినేషన్లు దాఖలు చేయగా అందులో షేక్ షఫీ ఉల్లా ఈనెల 14వ తేదీన నామినేషన్ ఉపసం హరిం చుకున్నట్టు అంగీకారపత్రం అందచే సారు. దీంతో వైకాపా నుంచి నామినేషన్ వేసిన బొత్స సత్యనారాయణ ఒకరే బరిలో నిలిచారు. 16వ తేదీ సాయంత్రం 3 గంటలకు నామినేషన్ల ఉపసంహారణ గడువు ముగియడంతో ఎమ్మెల్సీ గా బొత్స సత్య నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు పేర్కొంటు సంబంధిత పత్రాన్ని రిటర్నింగ్ అధికా రి కె.మయూర్ అశోక్ తన కార్యాలయంలో అందచేసారు. శుక్రవారం సాయంత్రం వైకాపా నేతలు, పలువురు ప్రజాప్రతినిధులతోకలిసి బొత్స సంబంధిత పత్రాలపై సంతకాలు చేసి ఆర్వో నుంచి ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఆయన వెంట రాజ్యసభ సభ్యులు గొల్లబాబురావు, మేయర్ గొలగాని హరివెంకట కుమారి, ఎమ్మెల్సీలు సురేష్‌బాబు, వరుదు కళా ్యణి, కుంభారవిబావు, జడ్పీ చైర్‌పర్సన్ జెజ.సుభద్ర, మాజీ మంత్రి గుడివాడ అమర్నాధ్, మాజీ ఎమ్మెల్యేలు కన్నబాబురాజు, ధర్మశ్రీ, అదీప్‌రాజు, నాగిరెడ్డి కంబాల జోగులు ఇతర నేతలు ఉన్నారు.

## ప్రమాదరహిత డ్రైవర్లకు

7వ పేజీ తరువాయి..

సూచనలు వారి జీవన విధానానికి ఆటంకం కలిగించకూడదు అని తెలిపే బోర్డులు ప్రదర్శిం చాలని సూచించారు. ముఖ్యంగా జీపులు, ఇతర భారీ వాహనాల ఓవర్ లోడింగ్ నియంత్రించాలని తద్వారా ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు జరగని విధంగా డ్రైవ్ చేసిన డ్రైవర్లకు ప్రోత్సా హకం అందిస్తే వారు మరింత జాగ్రత్తగా ఉంటారని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఘాట్ రోడ్లలో జీపులు బదులు 30, 40సీట్లతో మినీ బస్సులు ఏర్పాటు చేయడానికి గల అవకాశాలు పరిశీలిస్తే ఒక ప్రాంతంలో ట్రయిల్ బేసిన్‌లో పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని అందుకు అవసరమైన అనుమతులు ఇస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి జీపు డ్రైవర్లవివరాలతో డాటా రూపొందించాలని ఆదేశించారు. వడ్డాది పాడేరు కొక్కిరాపల్లి ఘాట్ రోడ్డు లంబసింగ్ డౌనూరు ఘాట్ రోడ్లను విస్తరించడానికి ప్రతిపాదనలు నివేదించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతం వరకు ఎప్పుడు ప్రమాదాలు జరిగాయి లాంటి వివరాలతో సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణికులు జాగ్రత్త పడతారన్నారు. ఈసమావేశంలో జిల్లా రావాణాధికారి లీలాప్రసాద్, మోటార్ వాహనాల అధికారి రాజేష్, ఆర్‌టిసి డిపో మేనేజర్ వి శ్రీనివాస్‌రావు, డిఎంహెచ్‌ఓ డా.జమాల్ భాషా పంచాయితీ రాజ్, ఆర్‌బి ఇఇలు కొండయ్య పడాల్ బాలసుందరబాబు జాతీయ రహదారుల ఎఇలు కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా పలువురు అధికారులకు అవార్డులు

మాకవరపాలెం అగష్టు 16 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో విధి నిర్వహణలో ఉత్తమ ఫలితాలు సాధించిన పలువురు అధికారులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈమేరకు స్వాతంత్ర్య దినోత్స వేడుకల్లో భాగంగా మండల విధ్యుత్ ఇంజనీర్ బాలకృష్ణ విధ్యుత్‌శాఖ సూపరిండిండెంట్ ఇంజనీర్ జి.శ్యామ్‌బాబు చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకునా న్నరు.అదే విధంగా ఉపాది హామీపధకం ఎంపిఓ వి.వరలక్ష్మి ఇంజనీరింగ్ అధికారి బాలాజీ టెక్నికల్ సహాయకులు ఎం.మురళి కె.లలిత సిబ్బంది నాగేశ్వరారవు ఉమామహేశ్వరిలకు డుమా పి.డి చేతుల మీదగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. అదే విధంగా మండలంలోని వజ్రగడ సచివాలయంలో వ్యవసాయ సహాయకులుగా పనిచేస్తున్న పి.రాంప్రసాద్ అనకాపల్లి ఎంపి సి.ఎం.రమేష్ హోంమ ంత్రి అనిత చేతుల మీదగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

## వైభవేపేతంగా శ్రావణమాస వరలక్ష్మి పూజలు

మాకవరపాలెం అగష్టు 16 ప్రభాతవార్త :



శ్రావణమాసం రెండవ శుక్రవారం శ్రావణలక్ష్మి పూజలు మండలంలో అత్యంత సాంప్రదాయ పద్దతి లో నిర్వహించారు. ఈమేరకు శుక్రవారం తెల్లవారు ఝామునుంచే ప్రతీ ఇంటిలో మహిళలు గృహాలు సుభ్రంచేసుకొని మామిడి.జామ వంటి పత్రాలతో గు మ్మాలకు అలంకరించి ఇంటి ముంగిట ముగ్గులతో అల ంకరించి లక్ష్మిదేవిని అహ్వానిస్తూ ప్రత్యేక అకర్శణగా నిలిచాయి. శ్రావణమాశంలో వచ్చే రెండ శుక్రవారం వరలక్ష్మి వ్రతం ప్రతీ ఇంటీలో మరి ముఖ్యంగా మహిళలు అత్యంత సాంప్రదాయ పద్దతిలో పూజలు చేయడం అనవాయితీ వస్తుంది.దీనిలో భాగం గా ఈరోజు ఉదయం నుంచే ప్రతీ ఇంటిలో అమ్మవారి పూజకు ప్రత్యేక వంటిన పిండివంటలు పళ్లు పూలతో వరలక్ష్మి అమ్మవారిని ప్రత్యే పీఠంపై అమ్మవారి చిత్రపటాన్ని ప్రతిష్టించి ప్రత్యేకపూజలు చేసారు. సిరులు కల్పించే కల్పవల్లిగా వరలక్ష్మి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలతో ప్రతీ ఇంటి అధ్యాత్మశోభ విరజిల్లింది.అమ్మవారి పూజలు అనంతరం సమీపంలో అమ్మవారి అలయాలకు వెళ్లి మరీ ప్రత్యేక దర్శినాలు చేసుకుండా అమ్మవారి అనుగ్రహం పొందాలని మహిళా భక్తులు మరింత భక్తిశ్రద్దలతో ఈపండుగను నిర్వహించడం సాంప్రదాయంగా మారింది.దీనిలో భాగంగా మండల కేంద్రం మాకవరపాలెం బి.సి కాలనీలో వేంచేసిన శ్రీశ్రీశ్రీదుర్గామళ్లేశ్వరి అలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయానికి వచ్చిన భక్తులకు అర్చక స్వాములు కొమ్మనమంచి మల్లికార్జునశర్మగారు భక్తులచే ప్రత్యేక పూజలు చేయించారు. అదే విదంగా వామలింగేశ్వరఅలయంలోను తామరంలో వేంచేసిన దుర్గాఅమ్మవారి గుడిలోను భక్తులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు.

## నేడు విద్యుత్ అంతరాయం : ఏఇ చిన్నబాబు, సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, అగష్టు 16, ప్రభాతవార్త

బడదనాంపల్లి పీడర్ విద్యుత్ లైన్లపై చెట్టు కొమ్మలు తొలగింపు నిమిత్తం శనివారం ఉదయం 8గం.నుండి మద్యాహ్నాం ఒంటి గంటవరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల జరుగుతుందని ఏఇ చిన్నబాబు, సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్ తెలిపారు. బడదనాంపల్లి, కిర్రాబు, కొండపల్లి, శరభవరం పంచాయతీల్లో గల గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని అన్నారు. వినియోగదారులు సహకరించాలని ఏఇ, సబ్‌ఇంజనీర్ కోరుతున్నారు.



## పారిశుద్య నిర్మూలనకు కృషి చేసినందుకు సన్మానం

రాజవొమ్మంగి, అగష్టు 16, ప్రభాతవార్త

చికిలింత పంచాయతీ కొండలింగంపర్తి గ్రామంలో పారిశుద్య నిర్మూలనకు ఇంటింటా అవగాహన కల్పిస్తూ క్లీన్ అండ్ గ్రీన్‌గా తయారు చేసినందుకుఅదే గ్రామపెద్ధ దబ్బా రాజ్‌మోహన్‌ను సర్పంచ్ కోండ్ల సూరిబాబు, మాజీ సర్పంచ్ కాకర శంకురమయ్య, పంచాయతీ కార్యదర్శి రాంబాబు శాలువా కప్పి సత్కరించారు. ప్లాస్టిక్ సంచెలు,కవర్లను ఎవరూ వినియోగించవద్ధని పంచాయతీ కార్యదర్శి రాంబాబు కోరారు.

## పట్టు వస్త్రాలంకరణలో కన్యకాపరమేశ్వరి

7వ పేజీ తరువాయి..

సంఘ అధ్యక్షకార్యదర్శులు ఆరిశెట్టిదనకర్,పెనుగొండ కామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవసాద నేతృత్వంలో సుమారు 250 మంది మహిళలచే సామూహిక కుంకుమపూజలు నిర్వహించినట్టు శ్రావణమాస ఉత్సవ కమిటి చైర్‌ప్సన్ కొల్లూరు వెంకటసుజాత, కొల్లూరు విశాల,దేవాలయ మహిళా విభాగ అధ్యక్షులు బాదం నాగవెంకటకమల, సహాయకార్యదర్శి కట్టమూరి ప్రసన్న తెలిపారు.

## అన్నక్యాంటీన్‌కి లక్ష రూపాయలు విరాళం

నక్కపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త

అన్నా క్యాంటీన్స్ నిర్వహణ కోసం యస్ రాయవరం మండలం గుడివాడ గ్రామానికి చెందిన చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ దండు ప్రవీణ్‌కుమార్‌రాజు, రూ.1లక్ష నగదును విరాళంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు శుక్రవారం రాత్రి అందజేశారు. ఈ నగదు చెక్కును నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం మంత్రి నివాసం వద్ద రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కి అందజేశారు. ఈకార్యక్రమంలో యస్ రాయవరం టిడిపి మండల అద్యక్షులు అబద్ధం మాజీ ఎంపీపీ వినోద్‌రాజు, మాజీ మండల పార్టీ అద్యక్షులు వెంకటరాజు సురేష్, రాజు, డాక్టర్ అనిల్‌వర్మ పాల్గొన్నారు.

## విశాఖ ఎమ్మెల్సీ ఏకగ్రీవంపై హార్షం

రాజవొమ్మంగి, అగష్టు 16, ప్రభాతవార్త




విశాఖ ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎంపిక కావడంపై రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి, బడదనాంపల్లి యంపిటిసిసుంద్రు లోవలక్ష్మిలు హార్షం వ్యక్తం చేసారు. ఈవిజయానికి 600 మంది యంపిటిసిలు, జెడ్‌పిటిసిలు ఏకత్రాటిపై కృషి చేసారన్నారు.



## జిల్లాకలెక్టర్ చేతులు మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న పశువైద్య ఉద్యోగి

### : ప్రశంసాపత్రాలను అందుకున్న ఐసిడియస్ సూపర్‌వైజర్లు

రాజవొమ్మంగి, అగష్టు 16, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పాడేరులో జరిగిన కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ దినేష్‌కుమార్ చేతులు మీదుగా జడ్డంగి పశువైద్య లైవ్‌స్టాక్ అసిస్టెంట్‌అనుసూరి లక్ష్మణరావు విశిష్టసేవా ప్రసంశాపత్రాన్ని అందుకున్నారు. పశువైద్యా ధికారి డా.తరుణ్‌కుమార్, సచివాలయాల పశువైద్యస హాయకులుపలువురు లక్ష్మణరావుకు అభినందనలు తెలిపారు

### ఇద్దరు ఐసిడియస్ సూపర్‌వైజర్లకు ప్రశంసాపత్రాలు

రంపచోడవరంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కె.సింహాచలం, సబ్‌కలెక్టర్ ప్రశాంత్‌కుమార్‌ల చేతులు మీదుగా రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలో గల రాజవొమ్మంగి సెక్టార్ సూపర్‌వైజరు పుల్లి అరుణలత, జెడ్డంగి సెక్టార్ సూపర్‌వైజర్ బొరగా అమ్మిరాజులు విశిష్ట సేవా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. దూసరపాము పంచాయతీ కార్యదర్శి, ఇన్‌చార్జి ఇఒపిఆర్డీ శ్రీనివాస సుబ్రమణ్యం కూడా విశిష్ట సేవా పత్రాలను అందుకోవడం జరిగింది.



## మారేడుబాకలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభ

రాజవొమ్మంగి, అగష్టు 16, ప్రభాతవార్త

శుక్రవారం మారేడుబాక గ్రామంలో పంచాయతీ సర్పంచ్ తొంటా ఆదిరాజు అద్యక్షతన ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభ జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ తొంటా ఆదిరాజు, ఏపిఓ సురేష్‌కుమార్, ఎస్సార్పీ గ్రేడ్.5 కార్యదర్శి రాంబాబు ,పీల్డ్‌అసిస్టెంట్ తొంటా సత్యనారాయణ, బి.ఎఫ్‌టి లోవకుమారి, ఉపాధిహామీ వేతనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

### ఉపాధిహామీ సామాజిక తనిఖీల గ్రామసభలు వివరాలు ఇవే : యంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి మండలంలో గల 19 పంచాయతీలో గత సంవత్సరం ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ఈఏడాది మార్చి 31 తేదీ వరకూ గ్రామాల్లో జరిగిన ఉపాధిహామీ పనులు, పింఛన్లపై బృందాలు తనిఖీలు చేసిన అనంతరం గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని యంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. 16న మారేడుబాక, 17 తేదీన వంచంగి, వాతంగి, లోదొడ్డి, 18న జడ్డంగి, బడదనాంపల్లి, లబ్బర్తి, 20న అమీనాబాద్, 21న చెరుకుంపాలెం, చికిలింత, 22న శరభవరం, తంటికొండ, 24 రాజవొమ్మంగి, కింద్ర, 25న కొండపల్లి, కిర్రాబు, దూసరపాము,లాగరాయి, గడుఓకుర్తి పంచాయతీల్లో గ్రామసభలు జరుగుతాయన్నారు. గ్రామసభలు ముగిసిన పిదప మండలస్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదిక ఉంటుందని యంపిడిఓ అన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం. e-mail ID: sbi.10077@sbi.co.in

ఇ-వేలం రద్దు ప్రకటన

తేది.08-08-2024న ఈనాడు దినపత్రిక డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా & వార్త విశాఖపట్నం + హైదరాబాద్ ఎడిషన్స్ యందు ప్రచురించిన ఇ-వేలం నోటీసులోని తేది. 11-09-2024న జరుపవలసిన ఋణగ్రహీత : మెస్సర్స్ అస్త్ర ఇంట్రాక్టివ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన ఆస్తుల యొక్క ఇ-వేలం కొన్ని పరిపాలన కారణముల వలన రద్దు చేయడమైనది. సం/- అధీకృత అధికారి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SVLN SVP జూనియర్ కాలేజ్ బ్రాంచ్, విశాఖపట్నం.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినను, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 23.08.2024 శుక్రవారం మ. 3.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SVLN SVP జూనియర్ కాలేజ్ బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును.ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 112416630000602 | షేక్ దున్నీషా, తండ్రి: మహ్మద్, డి.నెం. 2-194, ముత్యాలమ్మ వీధి, వేపగుంట-530047 | 5.50 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 23.08.2024 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "SVLN SVP జూనియర్ కాలేజ్ బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.
తేది: 17.08.2024 సం/- బ్రాంచ్ మేనేజర్, ఫోన్: 9321911241

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం, 17 ఆగస్టు, 2024


# హోంమంత్రి వంగలపూడి అనిత ఇంట్లో వరలక్ష్మీ వ్రతం



6లో

## పాయకరావుపేట పోలీస్ స్టేషన్‌ను
# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ దీపిక



అనకాపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ ఎం.దీపిక పాయకరావుపేట పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులు పట్ల ముఖ్యంగా నిరుపేదలు వృద్ధులు, మహిళలు సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా సహకరించాలన్నారు. నేషనల్ హైవేలో వాహనాలు నిలపకుండా చర ్యలుచేపట్టాలన్నారు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా, నాటు సారా తయారీ పై పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాల కట్టడికి ఆకస్మిక డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు తరుచు రిపోర్ట్ అవుతున్న నేరాలు గురించి ఆరా తీశారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్‌ను పరిశీలించి ఆయా కేసులు పురోగతి ని తెలుసుకుని తగు సూచనలు ఇచ్చారు. రౌడీ షీటర్స్ చెడునడత కలిగిన వ్యక్తుల వివరాలు తెలుసు కుని వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు గూర్చి ఆరా తీశారు. జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సమయంలో ఇన్చార్జిలు నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ బి.అప్పారావు పాయక రావుపేట ఇన్స్‌పెక్టర్ పి.అప్పలరాజు ఎస్సై బి.జోగారావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్ హంతకులను
# శిక్షించాలి



**17న దేశవ్యాప్తంగా వైద్య సేవలు బంద్ -ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షుడు జయచంద్ర నాయుడు**

9లో

విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతావార్త

కలకత్తాలోని ఆర్జికార్ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలు మౌమితపై అత్యాచారం చేసిన ఘటనను నిరసిస్తూ ఈనెల 17న దేశావ్యాప్తంగా వైద్య సేవలు నిలిపివేతకు ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఐఎం ఏ) నిర్ణయించిందనీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జయచంద్ర నాయుడు తెలిపారు. దీనికి సంబందించి జిల్లాలో ఐఎంఏ ఆధ్వర్యంలో శనివారం చేపట్టనున్న నిరసన కార్యక్రమాల వివరాలను ఆయన తెలిపారు. ఈమేరకు శుక్రవారం సాయంత్రం జగదాంబ జంక్షన్ దగ్గరలోని







## అనకాపల్లి జిల్లా టూరిజం కౌన్సిల్ సభ్యులుగా
# విజయ్‌మోహన్, పవన్‌కార్తీక్



విశాఖపట్నం ఆగస్టు 16, ప్రభాతవార్త

జిల్లా పర్యాటన రంగ అభివృద్ధే లక్ష్యంగా ఏర్పాటు చేసిన అనకాపల్లి జిల్లా టూరిజం కౌన్సిల్‌కు నామినేటెడ్ సభ్యులుగా విశాఖకు చెందిన కె.విజయ్‌మోహన్ (ఏపీ టూర్స్ అండ్ ట్రావెలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు) ఎంవీ పవన్ కార్తీక్ (ఏపీ హోటల్స్ అండ్ రాస్టారెంట్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్) ఎంపికయ్యారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. వాస్తవానికి ఈ కౌన్సిల్‌లో 14 మంది సభ్యులుగా ఉంటారు. ఛైర్మన్‌గా జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్ కన్వీనర్‌గా ఏపీటిడిసీ జిల్లా పర్యాటన అధికారి ఎన్‌వీఎస్ సుబ్బలక్ష్మి, సభ్యులుగా జిల్లా ఎస్పీ దీపికతో పాటు మిగతా సభ్యులు కూడా ఉంటారు. ఈ మేరకు జిల్లా టూరిజం అధికారి సుబ్బలక్ష్మి వివరాల్ని తెలియజేశారు.

# ఎమ్మెల్సీగా ఎన్నికైన బొత్సకు తిప్పల అభినందనలు



**ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక**
**ధృవీకరణ పత్రం అందచేసిన ఆర్వో కె.మయూర్ అశోక్**

6లో

విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

శాసనమండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొత్స సత్యనారాయణకి అభినందనలు మాజీ ఎమ్మెల్యే, వైఓస్సార్ కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ రీజినల్ కో-ఆర్డినేటర్ తిప్పల నాగిరెడ్డి, గాజువాక ఎన్నికల పరిశీలకులు తిప్పల దేవాన్ రెడ్డిలు అభినందనలు తెలియజేశారు.

## వికసిత్ ఆంధ్ర 2047లక్ష్యాలను సాధించేందుకు
# అధికారులు సమిష్టి కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్**



అనకాపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త

వికసిత భారత్‌లో భాగంగా వికసిత్ ఆంధ్ర 2047కు సంబందించిన రాబోయే 5సంవత్సరాల జిల్లా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునాతన పద్ధతులు వినియోగించడం ద్వారా ఇప్పుడు ఉన్న అభివృద్ధి ఉత్పత్తులను పెంచవచ్చని తద్వారా ఎకనామిక్ గ్రోత్ పెరుగుతుందన్నారు. జిల్లా యాక్షన్ ప్లాన్ 2024-29 తయారులో అధికారులు విజన్‌తో పనిచేయాలని డాక్యుమెంట్స్ తయారు చేయడంతో పాటు జిల్లా ప్రణాళిక అధికారికి నిర్ణీత సమయంలో సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ యాక్షన్ ప్లాన్ డాక్యుమెంట్ తయారు చేసే విధానంపై అధికారులకు దిశానిర్ధేశం చేశారు. సమావేశంలో చీఫ్ ప్లానింగ్ అధికారి జి.రామారావు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులను అవగాహన కల్పించారు. ఈసమీక్షా సమావేశంలో సంబందిత శాఖల జిల్లా అదికారులు పాల్గొన్నారు.

# ప్రమాదరహిత డ్రైవర్లకు ప్రోత్సాహకాలు



**జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్**

పాడేరు, ఆగస్టు 16, ప్రభాతవార్త

రహదారి ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ అదేశించారు. శుక్రవారం మినీ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన రహదారి భద్రతా కమిటీకి అధ్యక్షత వహించిన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఘాట్ రోడ్లులో కొమ్మలు పొదలు తొలగించాలని అవసరమైన చోట్ల సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి జాతీయ రహదారుల సంస్థ ఇంజనీరింగ్ అదికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రతి బోర్డు ప్రాంతాలలో ఎంట్రీ వైపు ఏజన్సీకి స్వాగతం, బయటకు వెళ్ళే ప్రాంతంలో ధన్యవాదాలు తెలియజేసే బోర్డులతో పాటు ఏజన్సీలో చేయదగిన, చేయకూడనివి, స్పీడ్ లిమిట్ గిరిజనుల పట్ల మెసిలే మిగతా 6లో

# అన్న క్యాంటీన్‌కి లక్ష రూపాయలు విరాళం



6లో

# పట్టు వస్త్రాలంకరణలో కన్యకాపరమేశ్వరి



జగదాంబ, ఆగస్టు 16, ప్రభాతవార్త

వన్‌టౌన్ కురుపాంమార్కెట్ ప్రాంతంలో గల కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రావణ మాస ఉత్సవాల సందర్భంగా రెండో శుక్రవారం అమ్మవారు పట్టువస్త్రం అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారి మూలవిరాట్‌కు తెల్లవారు జామున ఐదు గంటలకు దశుద్ధజలం, పాలు, పెరుగు, తేనె, గంధం, పసుపు, కుంకుమ వివిధరకాల పండ్లరసాలతో సహా 108 ద్రవాల ప్రత్యేక క్షీరాభిషేకం నిర్వహించిన అనంతరం అమ్మవారికి పట్టువస్త్రం అలంకరణ, అమ్మవారికి వివిధ రకాల పుష్పాలు, పసుపు కొమ్ములు, గాజులతో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించినట్టు దేవాలయ మిగతా 6లో

## కెనరా విద్యాజ్యోతి పథకం క్రింద
# ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు



6లో

## ప్రభుత్వ రంగంలో ఉంటేనే పేద, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు



మాధవధార, ఆగస్టు, 16, ప్రభాతవార్త

ప్రభుత్వ రంగంలో ఉంటేనే పేద,మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. వైద్య రంగంలో పిపిపి పద్ధతిని ప్రవేశపెట్టాలని ఆలోచన ఆందోళన కలిగిస్తుంది అని అన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం శ్రేయస్సును నిజంగా మెరుగు పరచడానికి పరిగణించాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. ఆరోగ్యం,కుటుంబ సంక్షేమానికి బడ్జెట్లో గణనీయమైన మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వాలి ముఖ్యంగా వెనకబడిన గ్రామీణ ప్రాంతాల్లో వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టడం అత్యంత అవసరం. పౌరులందరికీ ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడంలో కీలకమైన ఆసుపత్రులు, క్లినిక్ లు,డయాగ్నస్టిక్స్ సెంటర్లు నిర్మించడంతోపాటు ఉన్న కేంద్రాలను అభివృద్ధి చేయాలి. పి పి పి మోడల్ ప్రైవేట్ రంగానికి ఉపయోగపడటం తప్ప ప్రజలకు ఉపయోగపడదు. కోవిడ్ -19 సమయంలో సరైన ఆరోగ్య సంరక్షణ అందించడంలో ప్రైవేట్ వైద్య రంగం పూర్తిగా విఫలం అయింది అది ప్రజల ఆర్థిక బలహీనతలు ఉపయోగించుకుంది. ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రభుత్వాలు ఇప్పుడు ప్రజారోగ్యాన్ని బలోపేతం చేయడంలో ద్రుష్టి సారిస్తే మనం ప్రైవేటు వ్యవస్థ కోసం ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఆరోగ్య వ్యవస్థ వనరులను మళ్ళించాలని ఆలోచిస్తున్నాము. మీలాంటి అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి ఏ ప్రలోభాలకు అవకాశం ఇవ్వవద్దని రాష్ట్ర ప్రజల తరపున విశ్వసిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరుతునట్లు తెలిపారు.

## ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు

### ప్రమాద రహిత డ్రైవర్లకు ప్రోత్సాహకాలు - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



పాడేరు, ఆగస్టు, 16, ప్రభాతవార్త

రహదారి ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం మినీ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన రహదారి భద్రతా కమిటీకి అధ్యక్షత వహించిన కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఘాట్ రోడ్లలో కొమ్మలు, పొదలు తొలగించాలని, అవసరమైన చోట్ల సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి, జాతీయరహదారుల సంస్థ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రతి బోర్డర్ ప్రాంతాలలో ఎంట్రీ వైపు ఏజన్సీ కి స్వాగతం, బయటకు వెళ్లే ప్రాంతంలో ధన్యవాదాలు తెలియజేసే బోర్డులతో పాటు ఏజన్సీలో చేయదగినవి, చేయకూడనివి, స్పీడ్ లిమిట్, గిరిజనుల పట్ల మెసిలే సూచనలు, వారి జీవన విధానానికి ఆటంకం కలిగించ కూడదు అని తెలిపే బోర్డులు ప్రదర్శించాలని సూచించారు. ముఖ్యంగా జీపులు, ఇతర భారీ వాహనాల ఓవర్ లోడింగ్ నియంత్రించాలని, తద్వారా ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు జరగని విధంగా (జీరో ఆక్సిడెంట్) డ్రైవ్ చేసిన డ్రైవర్లకు ప్రోత్సాహకం అందిస్తే వారు మరింత జాగ్రత్తగా ఉంటారని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఘాట్ రోడ్లలో జీపులు బదులు 30, 40 సీట్లతో మినీ బస్సులు ఏర్పాటు చేయడానికి గల అవకాశాలు పరిశీలిస్తే ఒక ప్రాంతంలో ట్రయల్ బేసిస్ లో పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని అందుకు అవసరమైన అనుమతులు ఇస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి జీపు, డ్రైవర్ వివరాలతో డాటా రూపొందించాలని ఆదేశించారు. వడ్డాది - పాడేరు, కొక్కిరాపల్లి ఘాట్ రోడ్, లంబసింగి %-% దౌనూరు ఘాట్ రోడ్లను విస్తరించడానికి ప్రతిపాదనలు నివేదించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతం వరకు ఎప్పుడు ప్రమాదాలు జరిగాయి లాంటి వివరాలతో సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణికులు జాగ్రత్త పడతారన్నారు. ఈ సమావేశంలో జిల్లా రావాణాదికారి లీలా ప్రసాద్, మోటార్ వాహనాల అధికారి రాజేష్, ఆర్ టి సి డిపో మేనేజర్ వి. శ్రీనివాస రావు, డిఎంహెచ్ఓ డా. జమాల్ భాషా, పంచాయతి రాజ్, ఆర్ %ఉ% బి ఇఇలు కొండయ్య పడాల్, బాల సుందర బాబు, జాతీయ రహదారుల ఎఇలు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## డి.ఎల్.డి.ఓ.లక్ష్మీపతిని అభినందిస్తూ ధృవీకరణ పత్రం అందజేత



భీమునిపట్నం ఆగస్టు, 16, ప్రభాతవార్త

భీమిని పట్నం డి.ఎల్.డి.ఓ. లక్ష్మీపతి చేసిన సచివాలయాల పర్యవేక్షణ, మీసేవ పై దృష్టి పెట్టి ప్రత్యేక తనిఖీలు, తూర్పు నియోజకవర్గం జనరల్ ఎలక్షన్లలో నోడల్ అధికారిగా చార్జ్ తీసుకొని పోస్టల్ బ్యాలెట్ ఎలక్షన్లు ఎటువంటి ఆటంకములు జరగనీయకుండా తగు జాగ్రత్తలు తీసుకొని విజయవంతం చేసినందుకుగాను డి ఎల్ డి ఒ లక్ష్మీపతిని ప్రశంసిస్తూ డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ వారు ధృవీకరణ పత్రం అందజేశారు.

## ఆ వృద్ధులకు న్యాయం జరిగేనా...

### ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ



పాడేరు, ఆగస్టు, 16, ప్రభాతవార్త

ఏళ్ల తరబడి పింఛన్ తీసుకున్న ఆరుగురు వృద్ధులకు పింఛన్ ను తక్షణమే పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ:అల్లూరి జిల్లా పాడేరు మండలం చప్పిపుట్టు గ్రామంలో (PVETG) కుటుంబాలకు చెందిన 1) మర్రి బుటిలి w/O (లేటు) పండన్న 73 సం " లు (కళు కనబడదు) . 2) మర్రి చిట్టో w/O భీమయ్య 74 సం "లు. 3) మర్రి పులిసే w/o లేటు లింగన్న 69 సం "లు . 4) మర్రి నిసో W/O(లేటు) 69 సం"లు. 5) కోర్ర జింబ్బో W/O (లేటు) చెంబో 58 సం "లు . 6) పాంగి కృష్ణ S/O చిల 68 సం" లు ఈ ఆరుగురు వృద్దులు కొద్దిమంది భర్తలు కోల్పోయారన్నారు. మరొకరికి కళ్ళు కనబడదు. పాపం ఈ ఆరుగురు వృద్దాప్య పింఛన్ 200/- రూపాయల నుండి 2,250/- రూపాయల వరకు. సెప్టెంబర్ 2021 సంవత్సరం వరకు పింఛన్ ఇచ్చి అదే సంవత్సరం అక్టోబర్ నెలలో పింఛన్ ఆపేశారు. గతంలో వాలంటీర్లు తప్పుడు సర్వే వల్ల మాకు పింఛన్ ఆగిపోయిన బాధితులు వాపోతున్నారు. పాపం వృద్ధులు అధికారుల చుట్టూ అనేక మార్లు తిరిగిన పింఛన్ రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. వారు వృద్ధులు కావడం భర్తలు కోల్పోవడం, అటు పింఛన్ ఆపేయడంతో, బ్రతుకు భారంగా మారి, దిక్కుతోచని నిస్సహాయ పరిస్థితిలో ఉన్నారు. కొద్దిమంది తప్పుడు సర్వేలతో పింఛన్లు కోల్పోయిన ఆరుగురికి తక్షణమే పింఛన్లు పునరుద్ధరించాలని , అధికారులు చుట్టూ ఆఫీసు ల చుట్టూ తిరగలేని పరిస్థితిలో ఉన్న ఆ వృద్ధుల దగ్గరకు అధికారులు వెళ్లి పూర్తిస్థాయి విచారణ జరిపించి వారికి పింఛన్ పునరుద్ధరించేల చర్యలు తీసుకోవాలని కూడా రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## దివిస్ లేబరేటరీ లిమిటెడ్ వారికి ప్రత్యేక అవార్డు



భీమునిపట్నం ఆగస్టు, 16, ప్రభాతవార్త

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా విశాఖపట్నం జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ శ్రీ ఎం ఎన్ హరేంధ్ర ప్రసాద్, ఇంచార్జి మినిస్టర్ అలగాని సత్యప్రసాద్ సామాజిక సేవల విభాగంలో అత్యంత అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిన దివిస్ లేబరేటరీ లిమిటెడ్ వారికి ప్రత్యేక అవార్డు ప్రధాన ఉత్సవంతో పాటు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోదివిస్ కంపెనీ నుండి జనరల్ మేనేజర్ శ్రీ వై యస్ కోటేశ్వరరావు ఈ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లైజన్ కన్సల్టెంట్ శ్రీ వరహాల్ రెడ్డి , సిఎస్ఆర్ మేనేజర్ డి సురేష్ కుమార్ పాల్గొన్నారు

# తప్పిపోయిన బాలుడు



డుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 16, ప్రభాతవార్త

మండలంలోని అరకు సంత బయలు శుక్రవారం వారపు సంతలో ఎరుపు టీ షర్టు వేసుకుని ఉన్న ఓ బాలుడు తప్పిపోయాడు. ఆ బాలుడు తల్లిదండ్రుల పేర్లు అడిగిన చెప్పలేకపోతున్నాడు ఈ బాబు వివరాలు ఎవరికైనా తెలిస్తే అరకులోయ పోలీస్ స్టేషన్ కు తెలుపగలరాని తప్పిపోయిన బాలుడను గుర్తించిన వ్యక్తులు పోలీస్ స్టేషన్ అప్పగించారు.

## ఎటపాక నూతన సీఐగా కన్నప్ప రాజు...



ఎటపాక, ఆగస్టు, 16, ప్రభాతవార్త

ఎటపాక మండల నూతన సీఐ గా కన్నప్ప రాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మండల ప్రజల తో అంతా స్నేహ వాతావరణంలో ఫ్రెండ్లీ పోలీస్ విధానానికి అన్ని పార్టీ నాయకులు ప్రజలు, యువత అందరు ముందుకు రావాలని అన్నారు. మండలంలోని ఏ విధమైన అసాంఘిక కార్యక్రమాలకు చోటు లేకుండా చూస్తాను అని అలాగే లా అండ్ ఆర్డర్ అమలు అయ్యే విధంగా చూస్తాను అన్నారు. మద్యం ,గంజాయి, పేకాట కోడిపందాలు, ఎవరు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని వాటిని ప్రోత్సహించిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఎటపాక నూతన సిఐను మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగు యువత నాయకులు...



ఎటపాక, ఆగస్టు, 16, ప్రభాతవార్త

ఎటపాక నూతన సిఐ యం.కన్నప్ప రాజు ని తెలుగు యువత నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించి పుష్ప గుచ్చం అందజేశారు. సిఐ నీ కలిసిన వారి లో జిల్లా తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్, అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్, ఎటపాక మండలం తెలుగు యువత ఉపాధ్యక్షుడు పాటి .సంపత్ కుమార్, బిజెపి మండల చాంపియన్ బాడిని శ్రీకాంత్ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ నలజాల శ్యామ్, తెలుగు యువత నాయకులు బానోత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు .

## నూకాంబిక ఆలయంలో సామూహిక వ్రతాలు



అనకాపల్లి, ఆగస్టు, 16, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీ దేవి పూజ సందర్భంగా బాలాలయంలో సామూహిక వరలక్ష్మిదేవి వ్రతాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రావణమాసం నాలుగు శుక్రవారం కూడా ఆలయ మండపంలో సామూహిక వరలక్ష్మీ దేవి వ్రతాలు జరుగుతాయని ఆలయ సహాయ కమిషనర్ బందారు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మి అలంకరణలో సంతోషిమాత



అనకాపల్లి, ఆగస్టు, 16, ప్రభాతవార్త

శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మిదేవి పూజ సందర్భంగా గవరపాలెంలో కొలువైన సంతోషిమాత అమ్మవారిని ధనలక్ష్మిగా అలంకరణ చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం దేవదాయ శాఖ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి రాజా సులోచన, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంవార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీకి సేవా పురస్కారం

### మంత్రి సత్యప్రసాద్ చేతుల మీదుగా సేవా పురస్కారం అందజేత



గాజువాక, ఆగస్టు, 16, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విశాఖలో నిర్వహించిన వేడుకల్లో పలువురు సేవా పురస్కారాలు అందుకున్నారు. గాజువాక జోన్ గొంతినపాలెం సచివాలయంలో వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీగా పనిచేస్తున్న పిన్నింటి అనిల్ ప్రకాశ్ కు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధ్ర ప్రసాద్ ప్రశంసా పత్రం అందజేశారు. ఉద్యోగ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ పురస్కారం అందుకోవడం పట్ల తోటి ఉద్యోగులు,కుటుంబ సభ్యులు అనిల్ ప్రకాశ్ ను అభినందించారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న పశుసంవర్ధక సహాయకులు



డుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 16, ప్రభాతవార్త

స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పశుసంవర్ధక శాఖ సహాయకులుగా పనిచేస్తున్న వారిని వారి సేవలను గుర్తించి మండలంలోని అరంతరావు, త్రినాధరావు, హుకుంపేట మండలం రంగశీల గ్రామ సచివాలయం పశు సంవర్ధక సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న ప్రేమ మల్లి, రాజు, క్లైవ్ వీరి వీరి యొక్క పనితనాన్ని గుర్తించిన పశుసంవర్ధక శాఖ జెడి సిహెచ్ నరసింహులు స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పాడేరు జెడి కార్యాలయంలో ఉత్తమ అవార్డులుగా ఎంపిక చేసి వీరిని ఉత్తమ అవార్డులు పశుసంవర్ధక శాఖ జేడీ నరసింహులు చేతుల మీదుగా అవార్డును అందజేశారు. పశు సంవర్ధక శాఖ వైద్యాధికారులు వీరిని అభినందించారు.

## పేదవారి కంటి వెలుగు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి



అనకాపల్లి, ఆగస్టు, 16, ప్రభాతవార్త

పేదవారి కంటి వెలుగు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి అని వర్తక సంఘం అధ్యక్షుడు తమ్మన రఘుబాబు అన్నారు. స్థానిక ఏ ఎమ్ ఏ ఏ హైస్కూల్లో శంకర్ ఫౌండేషన్ రాజా ఆప్టికల్స్ అండ్ కంటి ఆసుపత్రి అనకాపల్లి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది మంది పేదలకు కంటి వెలుగు అందించిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి మండలంలో ఉందని, వారికి తమ వర్తక సంఘం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎంతోమంది పేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు ద్వారా కంటి చూపు ప్రసాదించి వారి జీవితాల్లో ఆనందాన్ని నింపుతున్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారికి, తన సొంత ఖర్చుతో వారి సేవలను విస్తృత పరుస్తున్న రాజా ఆప్టికల్ కంటి ఆసుపత్రి అనకాపల్లి అధినేత పూసర్ల రాజాకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వీరికి ఎటువంటి సేవా కార్యక్రమాల్లో అవసరమైన వర్తక సంఘం తరఫున అన్ని సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. గురువారం ఏ ఎం ఏ ఏ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షా శిబిరంలో 282 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితముగా మందులను అందజేశారు. వారిలో 62 మందికి శస్త్ర చికిత్సల అవసరమని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం కి తరలించామని, 45 మందికి కంటి అద్దాలు పడతాయని వారికి ప్రత్యేక రాయితీతో కళ్లద్దాలు అందజేస్తామని రాజా ఆప్టికల్స్ అండ్ కంటి ఆసుపత్రి అధినేత పూసర్ల రాజా తెలిపారు. ప్రతి నెలలో రెండుసార్లు ఈ విధంగా ఉచిత కంటి పరీక్ష శిబిరాలు ఏర్పాటు చేస్తామని, ఎవరి గ్రామంలోనైనా ఈ ఉచిత కంటి పరీక్షా శిబిరాలు ఏర్పాటు చేయాలంటే తమని 903 222 3330 కి సంప్రదించాలని కోరారు. ఈ ఉచిత కంటి పరీక్షా శిబిరంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యులు సువర్ణ, సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి పరీక్షా శిబిరాన్ని ప్రారంభించిన వర్తక సంఘం ప్రెసిడెంట్ తమ్మన రఘు బాబుని శాలువా కప్పి పూసర్ల రాజా ఘనంగా సన్మానించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన కొణతాల లక్ష్మీనారాయణ, ఏఎంఏఏ హై స్కూల్ కరస్పాండెంట్ కొణతాల రాజాబాబు, అన్నం రాజశేఖర్, ఈ కంటి పరీక్ష శిబిరానికి తన సొంత నిధులతో మందులను అందజేసిన తాడికొండ జీవన్ కి పూసర్ల రాజా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డిసెంబరు నాటికి సెల్ టవర్ల నిర్మాణం పూర్తి చేయండి:

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:



పాడేరు, ఆగస్టు, 16, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సెల్ టవర్ల నిర్మాణాలు డిసెంబరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. సెల్ టవర్ల నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని సెలవర్ల నిర్మాణం ఎదురవుతున్న సమస్యలను అడిగితెలుసు కున్నారు. సెల్ టవర్ల నిర్మాణాల పురోగతిపై శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో బి ఎస్ ఎన్ ఎల్, జియో, ఎయిటెల్ నెట్ వర్కుల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెట్ వర్కు సదుపాయాలు కల్పిస్తే రేషన్ల బయోమెట్రిక్ హాజరు, అంగన్వాడీలకు సరుకుల పంపిణీ సక్రమంగా జరుగుతుందన్నారు. బి ఎస్ ఎన్ ఎల్ సంస్థకు 938 టవర్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 112 టవర్లు రేడియేషన్ సదుపాయం కల్పించారని 739 టవర్లకు రేడియేషన్ సదుపాయాలు కల్పించవలసి ఉందని ఎప్పటిలో పనులు పూర్తి చేస్తారని అధికారులను ప్రశ్నించారు. బి ఎస్ ఎన్ ఎల్ టవర్లను డిసెంబరు నాటికి పూర్తి చేయాలని సూచించారు. పెదబయలు మండలం బూరుగుపుట్టు, మారేడిపల్లి మండలం గుడిసె టవర్ల భూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. 105 టవర్లను ఇంకా గ్రౌండ్ చేయవలసి ఉందని బి ఎస్ ఎన్ ఎల్ అధికారులు వివరించారు. ఈనెల 27 వతేదీన డి ఎల్ సి మీటింగ్ చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. జియో టెలికాం సంస్థకు 465 టవర్లు కేటాయించామని 396 టవర్లకు రేడియేషన్ సదుపాయం కల్పించారని అన్నారు. 739 టవర్లకు రేడియేషన్ కల్పించి వినియోగం లోకి తీసుకుని రావాలని సూచించారు. 29 టవర్లు పూర్తి చేసారని మరో 25 గ్రౌండింగ్ చేయాలని అన్నారు. అక్టోబరు నాటికి పూర్తి చేస్తామని జియో అధికారులు జిల్లా కలెక్టర్ కలెక్టర్కు వివరించారు. ఎయిర్ టెల్ 112 టవర్లకు 107 టవర్లకు రేడియేషన్ సదుపాయం కల్పించారని, ఐదు టవర్లు రేడియేషన్ సదుపాయం ఆగస్టులోగా పూర్తి చేస్తామని ఎయిర్ టెల్ అధికారులు జిల్లా కలెక్టర్కు వివరించారు. కేబుల్ లైన్లు వేసేటప్పుడు పటిష్టంగా వేయాలని కలెక్టర్ ఆదేశించారు. రహదారులు దెబ్బతినకుండా కేబుల్స్ వేయాలని సూచించారు. కేబుల్ వర్కులను పర్యవేక్షించడానికి ఇంజనీరింగ్ అధికారులను భాగ స్వామ్య చేస్తామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, బి ఎస్ ఎన్ ఎల్ డిజియం (ప్రాజెక్టులు) ఆర్. శ్రీకాంత్ పట్నాయక్, డిజి ఎం ( ఐటి మరియు టి ఎస్) ఎం. సత్య ప్రసాద్, ప్రాజెక్టు డి. ఇకే.వి.బి గంగాధర్,జియో అధికారులు సత్య, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## మండిభ గ్రామంలో రెగ్యులర్ టీచర్ని నియమించాలి

### ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుకి వినతి



పాడేరు, ఆగస్టు, 16, ప్రభాతవార్త

జి.మాడుగుల మండలం బొయితిలి పంచాయితీ మండిభ గ్రామంలో %-జి.% పాఠశాల లో రెగ్యులర్ ఉపాధ్యాయుని నియమించాలని శాసనసభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు, మండిభ గ్రామంలో సుమారు 50 మంది విద్యార్థులు ఉన్న కనీసం రెగ్యులర్ టీచర్ ని నియమిస్తే పిల్లలు భవిష్యత్తు బాగుంటుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .శాసనసభ్యులు స్పందిస్తూ తక్షణమే అధికారులతో మాట్లాడి రెగ్యులర్ ఉపాధ్యాయుని నియమించేలాచర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## గ్రామ సేవకులకు ప్రోత్సాహం పంపిణీ



గొలుగొండ ఆగస్టు, 16, ప్రభాతవార్త

మండలం లో 27 గ్రామ పంచాయతీ ల్లో గ్రామ సేవకులకు ప్రోత్సాహం అందించారు.ఏ యల్ పురం మేజర్ పంచాయతీలో 78 వ స్వతంత్ర్య దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి లోచల సుజాత అధ్యక్షతన సచివాలయ కార్యదర్శి కె.రాజేష్ సారధ్యంలో ఘనంగా నిర్వహించి పారిశుధ్య కార్మికులకు ప్రోత్సాహం అందించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో గల పాఠశాల యందు రాజ్యాంగం పట్ల విద్యార్థి స్థాయి నుంచే దేశం పట్ల గౌరవాన్ని పెంచే అంశాలపై క్విజ్, డిబేట్, మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు, అలాగే గ్రామానికి సేవ చేసే పారిశుధ్య కార్మికులను సన్మానించి నిత్యావసర సరుకులను అందిస్తూ వారి సేవలను కొనియాడారు,అలాగే స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ గ్రామస్థులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు, ప్రజలు, విద్యార్థులు యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## స్వచ్ఛంద సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోండి



డుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 16, ప్రభాతవార్త

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో స్వచ్ఛందంగా స్వచ్ఛంద సేవ సంస్థలు కల్పిస్తున్న సేవలను ప్రతి ఒక్క విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక అరమ పంచాయతీ సూపర్ సర్పంచ్ కే.దేవగున్ కోరారు. మండలంలోని అరమ పంచాయతీ పూలుగుడ ఎంపీపీ పాఠశాలలో అమెరికాలోని సత్య కళ మిత్రబృందం ప్రేమ్ బండ్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో విద్యార్థుల సౌకర్యార్థం మరుగుదొడ్లను నిర్మించారు. నూతన నిర్మించిన మరుగుదొడ్లను స్థానిక పంచాయతీ సూపర్ సర్పంచ్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన నిరుపేద పాఠశాలల్లో చదువుతున్న గిరి విద్యార్థులకు స్వచ్ఛంద సేవ సంస్థలు ముందుకు వచ్చి ఇటువంటి కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడం ఎంతో ఆనందదాయకమని ఆయన చెప్పారు. విశాఖపట్నం చెందిన ఏ మన్మధరావు, శశి పట్నాయక్ ఆ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ ను బహుకరించారు. దీంతోపాటు పూలుగుడ ,గుమ్మగుడ, గంగవలస, చెలమెర వలస, శోభారు, కింజెరు, పడాలపుట్టు ఎంపీపీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విశాఖపట్నంకి చెందిన శ్రీమతి దంతులూరి ప్రభావతి ఉచితంగా ప్లేట్లను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, కె రమేష్ కుమార్, ఎస్ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్ లు వి జలరాం, డొంబులు, కోశేశ్వర్ ,నీలంబర్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఓగా బాపన్న దొర...



ఎటపాక, ఆగస్టు, 16, ప్రభాతవార్త

ఎటపాక మండల అభివృద్ధి అధికారిగా కె .బాపన్న దొర శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు.ఆయన వై రామ వరం ఎంపిడిఓ గా బాధ్యతలు నిర్వహించి బదిలీ పై ఇక్కడికి వచ్చారు. గతం లో ఇక్కడ ఎంపిడిఓ గా బాధ్యతలు నిర్వహించిన మురళీ కృష్ణ ఏలూరి జిల్లా చింతల పూడి కి బదిలీ అయ్యారు.

## ఉన్నతాధికారుల ప్రశంసలు మరింత స్ఫూర్తిని నింపింది

### ఏపీఎస్ అధ్యక్షులు చట్టు మోహన్



అరకులోయ, ఆగస్టు, 16, ప్రభాతవార్త

దేశ 78 వ స్వాతంత్ర దినోత్సవం రోజున అల్లూరి సీతారామరాజు జిల్లా ఉన్నతాధికారులు తనకు అందించిన ప్రశంస పత్రాలు తనలో మరింత స్ఫూర్తిని నింపిందని ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షులు చట్టు మోహన్ అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తాను చేపట్టిన సామాజిక సేవలను గుర్తించి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పిఓ , జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రశంస పత్రాలను అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ స్ఫూర్తితో ఆదివాసి గిరిజన కుటుంబ సభ్యులకు మరింత సేవ చేస్తానని, తన సేవలను గుర్తించిన జిల్లా ఉన్నతాధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చట్టు మోహన్ తెలిపారు.

## అన్ని శాఖల సమన్వయంతో బాల్య వివాహాలు నివారణ

**యుక్త వయసు ఆడ పిల్లలతో సఖి గ్రూపులు - జేసి డా. అభిషేక్**



పాడేరు, ఆగస్టు, 16, ప్రభాతవార్త

అన్ని శాఖలు పరస్పర సహకారం సమన్వయముతోనే బాల్య వివాహాలు నియంతించగలమని సంయుక్త కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ చెప్పారు. శుక్రవారం జేసి చాంబర్ లో జేసి అధ్యక్షతన డివిజన్ స్థాయి బాల్య వివాహాల నిషేధం మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ కమిటీ సమావేశంలో జేసి మాట్లాడుతూ, డ్రాప్ అవుట్లు, పదవ తరగతి తప్పిన వారిపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా బాల్య వివాహాలు నియంత్రిన్చావచ్చన్నారు. అందుకు సంబంధించి జిల్లా స్థాయిలో జిల్లా విద్యాశాఖాధికారి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముందుగా బాల్య వివాహాలు జరిగే అవకాశమున్న హాట్ స్పాట్లను గుర్తించాలని, బాల్య వివాహాలకు కారణాలను విశ్లేసించాలని సూచించారు. పివిటిజిలలో, మారుమూల గ్రామాలలో ఎక్కువగా ఇటువంటి సాంఘిక దురాచారాలు ఉంటాయని అభిప్రాయపడ్డ జేసి వారి ఆచార, వ్యవహారాలూ, సాంప్రదాయాలను గౌరవిస్తూనే వారికి బాల్య వివాహాల పట్ల జరుగు నష్టాలు, కష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో 11 -14, 14 -18 మధ్య వయసు అమ్మాయిలతో ప్రత్యేకంగా సఖి గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జేసి సూచించారు. ఐసిడిఎస్ సిడిపిఓ ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ డివిజన్లో బాల్య వివాహాలు చేయదలచిన 12 మందిని ముందుగానే గుర్తించి బాల్య వివాహాలు నివారించామని అందులో ఏడుగురు చదువుకుంటున్నారని, ఒకరు హెూం షెల్టర్ లో ఉన్నారని, మిగిలిన నలుగురు వారి ఇళ్ళల్లో ఉన్నారని తెలిపారు. ఈ కమిటీ సమావేశంలో కన్వీనర్ సిడిపిఓ ఝాన్సీలక్ష్మి, సభ్యులు డిఎంహెచ్ఓ డా. జమాల్ బాషా, డిపిఓ టి. కొండలరావు, డిఇఓ పి. బ్రహ్మాజీ, వెలుగు ఎపిడి చిన్నా రావు, గ్రామ వార్డు సచివాలయాల కో ఆర్డినేటర్ జి. సునీల్, డిపిఆర్ఓ పి. గోవింద రాజులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, డ్వామా పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాదేవీపేట ఎస్ఐ ఉపేంద్ర..

**గొలుగొండ లైన్ మెన్ లకు ఉత్తమ పురిస్కారాలు**






గొలుగొండ ఆగస్టు, 16, ప్రభాతవార్త

విధి నిర్వహణ లో అంకిత భావం.. ప్రజా సేవ లో వృత్తి పట్ల గౌరవం తో మెలిగిన మండల అధికారులకు ఉత్తమ పురస్కారం అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన కృష్ణా దేవిపేట ఎస్ఐ ఎం.ఉపేంద్ర కు హెూమ్ మంత్రి అనిత, ఎంపీ సీఎం రమేష్ చేతుల మీదుగా అవార్డు అనకాపల్లిలో అందుకున్నారు. అలాగే గొలుగొండ లైన్ మేన్ దేవార్జునకు జిల్లా ఉత్తమ లైన్మెన్ గా ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆనందపురం, ఆగస్టు, 16, ప్రభాతవా

33/11 కేవీ శొంఠ్యాం సబ్ స్టేషన్, 11కెవి 33/11 కేవీ పరదేశిపాలెం సబ్ స్టేషన్ లో లైన్లు మెయింటెనెన్స్ కొరకు , ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని జోన్-3 ఈ ఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. ఆ కారణంగా రామవరం, కణమాం, యర్రవానిపాలెం, గోరింటబోయపాలెం, గంభీరం, కొత్త కళ్లివానిపాలెం తదితర ప్రాంతాలకు కు గృహ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ అంతరాయము కలుగుతుందని శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు.

## సిరులు అందించే వరలక్ష్మీదేవికి.. ఇంటింటా ప్రత్యేక పూజలు



గొలుగొండ ఆగస్టు, 16, ప్రభాతవార్త

ప్రతి ఇంటిలో వరలక్ష్మీదేవి అనుగ్రహం కలిగి కుటుంబం మొత్తం సంతోషంగా ఉండాలని గ్రామంలో ప్రతి ఇంటిలో వరలక్ష్మీదేవి వ్రతం ఆచరించారు. అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తుందని, కుటుంబం లో తమ ఐశ్వర్యం పెంచాలని కోరుతూ మహిళలు ప్రత్యేక అలంకరణతో అమ్మవారికి పూజలు అందించారు. ఈ పవిత్రమైన రోజు అమ్మవారికి ప్రత్యేక పిండివంటలు వండి వడ్డిస్తారు. ప్రతి ఇంటిలో వరలక్ష్మీదేవి పూజలో బంగారాన్ని ఉంచుతారు. అమ్మవారి ఆశీస్సులు ఉంటే ఐశ్వర్యం వృద్ధి చెందుతుందని నమ్మకంతో మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు ఆచరించారు. అలాగే కృష్ణాదేవి పేటలో కనకదుర్గ, వీధిగుమ్మల కనకదుర్గమ్మ ఆలయంలో భక్తులు దర్శనం కోసం బారులు తీరారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలు భారీగా అమ్మవారికి పూజలు అందించేందుకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వైద్య సేవలకు అంతరాయం - రహదారులు అస్తవ్యస్తం

**బురదలో కూరుకుపోయిన అంబులెన్స్..**





గూడెం కొత్తవీధి, ఆగస్టు,16, ప్రభాతవార్త

మండలంలో రింతాడ పంచాయితీ పరిధిలో ఇంద్రనగర్ కొత్తూరు గ్రామానికి వైద్య సేవలు అందించేందుకు వెళుతున్న సిబ్బందికి ఇబ్బందులు ఎదురయ్యాయి.. రహదారులు అస్తవ్యస్తంగా ఉండడంతో గ్రామానికి వెళ్లే మార్గమధ్యలో అంబులెన్స్ బురదలో కూరుకు పోవడంతో తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. గంటలకు కొద్ది సాహసం చేస్తూ సిబ్బంది ప్రయత్నించినప్పటికీ అంబులెన్స్ బయటకు రాకపోవడంతో మరో మార్గం లేక హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ రింతాడ గ్రామానికి చేరుకొని ట్రాక్టర్ ను తీసుకురావడంతో దాదు సహాయంతో అంబులెన్స్ ని బయటకు నెట్టారు. గ్రామ గ్రామాలకు సందర్శించిన వైద్యం అందించాలనే తపన వైద్య సిబ్బందికి ఉన్నప్పటికీ రహదారులు అస్తవ్యస్తంగా ఉన్న కారణంగా గ్రామాలకు చేరుకోలేకపోతున్నామని రహదారుల నిర్మాణానికి అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారిస్తేనే అన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో వైద్యం అందుతుందని వైద్య సిబ్బంది తెలిపారు. పూర్తిస్థాయి రహదారుల నిర్మాణం చేపట్టకపోవడంతోనే గిరిజన ప్రాంతాలలో డోలి మోతలు తప్పడం లేదని ప్రభుత్వం తక్షణమే స్పందించి అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించి వైద్యపరమైన ఇబ్బందులను తొలగించాలని రింతాడ ఉప సర్పంచ్ మడపల సోమేష్ కుమార్ ప్రభుత్వాన్ని సంబంధిత శాఖ అధికారులను కోరారు.

## బొత్సను కలిసిన వైకాపా నాయకులు



నక్కపల్లి, ఆగస్టు, 16, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ మంత్రి స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొత్స సత్యనారాయణను తోపాటు రూర్నీలను పాయకరావుపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు నాయకత్వంలో విశాఖపట్నంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, తోపాటు పార్టీ నాయకులు లోగోసు చంద్ర రావు, బయ్యల రాజు, దేవుళ్ళ ,మెరుగు కొర్లయ్య, గొర్ల అప్పలరాజు ,ఎరుపల్లి నగేష్, దేవరపు సత్తయ్య బోడెపాటి శివ దత్తు తదితరులు కలసి సత్కరించారు.

## పాము గణేష్ పుట్టినరోజు వేడుకల్లో "తోట"



నక్కపల్లి, ఆగస్టు, 16, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేశ్వరరావు పుట్టినరోజు వేడుకల్లో జనసేన పార్టీ నాయకులు మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ తోట నగేష్ ,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు తో పాటు జనసేన పార్టీ నాయకులు ఉన్నారు.

## జ్వర బాధితులు విధిగా రక్త పరీక్షలు చేయించుకోవాలి

**సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : వైద్యాధికారి డీకే హిమబిందు**



గూడెం కొత్తవీధి, ఆగస్టు,16, ప్రభాతవార్త

జ్వర బాధితులు విధిగా రక్త పరీక్షలు చేయించుకోవాలని, జ్వరాలపై అశ్రద్ధ చేయరాదని ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తోకరాయి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలో 93 మందికి సాధారణ తనిఖీలు నిర్వహించారు. 20 మంది జ్వర బాధితులకు రక్తపూతల సేకరించి పరీక్షలు నిర్వహించారు. జ్వర బాధితుల్లో మలేరియా నిర్ధారణ కాలేదు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, వాతావరణంలో కలిగిన మార్పుల వల్ల గ్రామల్లో జ్వరాలు, అతిసార ప్రబలుతున్నాయన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. జ్వర బాధితులు ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలని, మలేరియా నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలి అన్నారు. గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గర్భిణీలు ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలని ఆమె తెలిపారు. గిరిజనులు గౌరవతనం, పసర మందులు, నాటు వైద్యానికి దూరంగా ఉండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ రాణి, ఎంపీహెచ్ఈవో పోతురాజు, ఏఎన్ఎం శోభ పాల్గొన్నారు.

## అరకు ఏరియా ఆసుపత్రి సందర్శించిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

**గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించండి**



అరకులోయ, ఆగస్టు, 16, ప్రభాతవార్త

అరకులోయ ఏరియా ఆసుపత్రిని శుక్రవారం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం సందర్శించారు. దీనిలో భాగంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు నేరుగా వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రతి వార్డుకు వెళ్లి వైద్యులు గురించి అక్కడ అందిస్తున్న మందుల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాము తో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రస్తుతం ఏజెన్సీలో వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, గిరిజనులంతా జ్వరాల బారిన పడుతున్నారని, అలాగే చాలామంది పాముకాటుకు గురవుతున్నారని, ఆసుపత్రికి వ్యాధులు బారిన పడి వచ్చే ప్రతి గిరిజనులకి మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అరకు నియోజకవర్గ ప్రజలకు అరకు ప్రాంతీయ ఆసుపత్రే ప్రధాన ఆసుపత్రి అని, ఇక్కడ మెరుగైన సేవలు అందించగలిగితే పాడేరు, విశాఖపట్నం వంటి ప్రాంతాలకు తరలి వెళ్లే పరిస్థితులు గిరిజనులకు తలెత్తవని అన్నారు. నిరంతరం వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలపై సూపరింటెండెంట్ పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

## గండిగుండం వద్ద గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ఆనందపురం, ఆగస్టు, 16, ప్రభాతవార్త

మండలంలోని సత్తరువు జంక్షన్ నుంచి అడవివరం వెళ్లే రూట్ లో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్టు సీఐ టీవీ తిరుపతి రావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. గండిగుండం విఆర్ఏ సింహాచలం అడవివారం రూట్లో అశోక్ నగర్ లేఅవుట్ వద్ద తుప్పల్లో మృతదేహం పడి ఉన్నట్లు గుర్తించి వీఆర్వో మంగరాజుకు తెలియజేశారు. ఈ మేరకు ఆయన సీఐ టీవీ తిరుపతిరావుకు ఫిర్యాదు చేయగా ఆయన ఆదేశాలు మేరకు ఎస్ఐ సంతోష్ సంఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. సుమారు 25 సంవత్సరాల వయస్సు గల నలుపు రంగు ఆఫ్ నిక్కరు, తెలుపు నీలం రంగు గడులు చొక్కాను మృతుడు ధరించి ఉన్నాడు. ముడుకు, అరికాలు పై చిన్న చిన్న గాయాలు ఉన్నట్టు గుర్తించారు. ముఖం అంతా పురుగులు పట్టి గుర్తుపట్టలేని విధంగా ఉంది. ఈ మేరకు ఎస్ఐ సంతోష్ పరిసర ప్రాంతాలలో విచారణ జరగా మూడు రోజుల క్రితం ఆ వ్యక్తి సత్తరువు చెక్ పోస్ట్ వద్ద నడుచుకొని వెళ్లినట్టు పలువురు వ్యక్తులు తెలిపారు. ఈ మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించి సీఐ టీవీ తిరుపతి రావు ఆధ్వర్యంలో ఎస్ఐ సంతోష్ దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రక్కదోవ పడుతున్న ఉచిత ఇసుక విధానం

**ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్న వ్యాపారులు...**



ఎలమంచిలి, ఆగస్టు, 16, ప్రభాతవార్త

ఎలమంచిలి మున్సిపాలిటీలో కొందరు వ్యాపారులు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఉచిత ఇసుక విధానానికి తూట్లు పొడుస్తున్నారు. ప్రభుత్వ ఫలాలు తమకు అనుకూలంగా మార్చుకుని యదేచ్ఛగా ఇసుక వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. పట్టపగలు పట్టణ రోడ్లపై ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్న సరే అడ్డుకోవాల్సిన అధికారి యంత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో కొందరు వ్యాపారులకు అధికారులకు మధ్య వాడంబడిక కుదిరిందేమోనన్నా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి ఇసుక మాఫియా వ్యాపారులు సాగిస్తున్న ఇసుక వ్యాపారానికి అడ్డుకట్ట వేసి ప్రభుత్వ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో పలువురు ఇసుక మాఫియా దారులు ఉచిత ఇసుకను పట్టే విధంగా అనధికారిక ఇసుక నిల్వలను ఏర్పాటు చేసుకుని తమకు ఇష్టం వచ్చిన రీతిలో డాక్టర్ ఇసుకను ఎనిమిది వేల రూపాయలకు విక్రయిస్తున్నారు. వీరు భవన యజమానులను పూర్తిగా తమ అధీనంలోకి తెచ్చుకుని అడిగినప్పుడు వెంటనే తీసుకుని సరఫరా చేస్తామంటూ ప్రభావాలు గురి చేస్తున్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత ఇసుకను కొనుగోలు చేయాలంటే ఇబ్బందులు గురవుతారని మీకు అడిగిన వెంటనే ఇసుకను ట్రాక్టర్ ద్వారా సప్లై చేస్తామంటూ వారిని మభ్యపెట్టి అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తున్నారు. పట్టణంలో కొంతమంది భవన నిర్మాణ సామాగ్రిని సప్లై చేస్తామంటూ అనధికారికంగా ఇసుక నిల్వలను నిల్వచేసి అధిక ధరలకు అమ్ముతున్నారు ఎంత జరుగుతున్న అధికారులు మటుకు తమకు పట్టినట్లు వ్యవహరిస్తున్నారు దీనిపై శుక్రవారం పట్టణంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ను ఆఫీస్ డ్రైవర్ను అడుగుగా తమ వద్ద ఏ విధమైన బిల్లులు లేవని తెలియజేశారు దీనిపై సంబంధిత అధికారులకు తెలియజేయగా ముందుగా సచివాలయ సెక్రెటరీ ని సంప్రదించాలని తెలుపుతున్నారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక ఇలా ఇసుక మాఫియాదారులు తమకు నచ్చిన రీతిలో వాడుకుంటున్నారు ఇప్పటికైనా అధికారులు అక్రమంగా నిల్వచేసిన ఇసుకను ఆధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుచున్నారు

## ఘనంగా వరలక్ష్మీదేవి వ్రత పూజలు





కసింకోట ఆగస్టు, 16, ప్రభాతవార్త

-శ్రావణమాసం పురస్కరించుకొని శుక్రవారం వరలక్ష్మీదేవి వ్రతం పూజలు ఘనంగా ప్రజలు జరుపుకున్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారి చిత్రపటాలకు ప్రత్యేక అలంకరణ చేసి పండ్లు, పుష్పాలు, బంగారు, నగదు అమ్మవారి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్రతకల్పం చదివి అమ్మవారి వ్రతాన్ని చేపట్టారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కసింకోర్టులో గల శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో వరలక్ష్మి దేవి వ్రతం సందర్భంగా అమ్మవారి ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. ఇంటి వద్ద పూజలు అనంతరం మహిళలు అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారి దర్శనం పొందారు.

## ఘనంగా లక్ష్మీ వ్రతాలు..





నక్కపల్లి, ఆగస్టు, 16, ప్రభాతవార్త

లి నక్కపల్లి మండలం లోని ఉపమాక గ్రామం లో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో శ్రావణమాసం వరలక్ష్మీ వ్రతం రెండవ శుక్రవారం సందర్భంగా గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ కు గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులకు ఈరోజు ఉదయం నూతన వస్త్ర అలంకరణలు భక్తులకు విశేషంగా ఆకట్టుకుంది. సాయంత్రం గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులను రాజాధిరాజ వాహనంపై అధిష్ఠింప చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద లక్ష్మీ సహస్రనామ, అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు నిర్వహించడం జరిగింది. లిఅనంతరం విశేష ప్రసాద నివేదనలు తీర్థగోష్ఠి, ప్రసాద వినియోగం భక్తులకు అందజేశారు.

## జర్రెల బాలుర పాఠశాలలో డీడీ కొండలరావు ఆకస్మిక తనిఖీ

**విద్య విధానం పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు :డీడీ**



గూడెం కొత్తవీధి, ఆగస్టు,16, ప్రభాతవార్త

విద్య విధానంపై ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని డీడీ కొండలరావు అన్నారు. శుక్రవారం జర్రెల బాలుర పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యం విద్య బోధన మెనూ అంశాలపై ఆరా తీశారు. ఉపాధ్యాయులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని విద్య విధానంపై నిర్లక్ష్యం వహించరాదన్నారు. పాఠశాలలలో మెనూ సక్రమంగా అమలు చేయాలని విద్యార్థుల ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకుంటూ ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను గమనిస్తుండాలని సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు మాస్టారు గా మారి పాఠాలు బోధించారు. పరిశుభ్రంగా ఉంటూ చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆటపాటలలో రాణిస్తూ పాఠశాలలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడుముంచంగిపుట్టు,చింతపల్లి,కొయ్యూరు మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పాడేరు ఈఈ ఎవిఎన్ఎమ్ అప్పారావు:**

పాడేరు, ఆగస్టు, 16, ప్రభాతవార్త

ఈ నెల 17 వ తేదీ (శనివారం) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సబ్ స్టేషన్ల పరిధి లోని ఫీడర్ మరమ్మతుల నిమ్మితం పలు మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవిఎన్ఎమ్ అప్పారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముంచంగిపుట్టు సబ్ స్టేషన్ లో మాకవరం ఫీడర్ పరిది గ్రామాలూ అయిన కిచ్చపుట్టు, దరపల్లి, సరియపుట్టు, రంగబయలు, మాజిగూడ లో విద్యుత్ అంతరాయం ఉంటుందని అలాగే చింతపల్లి సబ్ స్టేషన్ లో 11 కె వి లోతుగెడ్డ ఫీడర్ పరిధి గ్రామాలూ అయినా తుడిగెడ్డ జంక్షన్, వంగసారా చిన్నగెడ్డ గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలగ నుండని అలాగే కొయ్యురు మండలం లోని 33కేవి విద్యుత్ లైన్ మరమ్మతులు కారణముగా %ఖణ% పేట, కాకరపాడు %ఝణూ% కోలనీ, సింగవరం, మంప, దొడ్డవరం, చింతలపూడి,%వీ% మాకవరం గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రత్యమ్నాయ సప్లై ఉంటే విద్యుత్ అంతరాయం ఉండకపోవచ్చని కావునా వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ AVNM. అప్పారావు కోరారు.

## నేరాల నియంత్రణకు విశాఖను జల్లెడ పడుతున్న సీపీ

**80 ప్రత్యేక బృందాలతో 120 లాడ్జులు,హెూటళ్లలో ఏక కాలంలో తనిఖీలు**

**4 గంజాయి..ఒక ఎక్సైజ్ కేసు నమోదు నిందితులు అరెస్టు**





విశాఖ క్రైమ్, ఆగస్టు, 16, ప్రభాతవార్త

విశాఖలో నేరాలను నియంత్రించడానికి పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి జల్లెడ పట్టారు..80 ప్రత్యేక బృందాలతో 120 లాడ్జులు,హెూటళ్లలో ఏక కాలంలో తనిఖీలు నిర్వహించి నిందితులను అరెస్టు చేశారు..శుక్రవారం ఉదయం 6.30 గంటల నుండి 11.30 వరకూ చేపట్టిన ఈ ప్రత్యేక దాడుల ప్రధాన ఉద్దేశం నగర భద్రతా ప్రమాణాలు మరింత మెరుగు పరుస్తూ నగరంలో జరుగుతున్న అసాంఘిక చర్యలనూ, నేరాలను పూర్తిగా నిర్వీర్యం చేయడం, పెండింగ్ కేసులలో ఉన్న నేరస్తులను గుర్తించడంగా పోలీసు అధికారులు తెలిపారు, బయట రాష్ట్రాల నుండి షెల్టర్ కొరకు నగరానికి వచ్చిన క్రిమినల్స్ ను గుర్తించడం, పెండింగ్ ఎన్.బి.డబల్ యు లో ముద్దాయిలు గుర్తించడం, మిస్సింగ్ పర్సన్స్ గుర్తించడం, విదేశీయులు ఎవరైనా ఉంటే వీసా కలిగి ఉన్నారా, నిర్ణీత వీసా గడువు లోబడి ఉన్నదీ/లేనిదీ, హెూటల్/లాడ్జిలలో మైనర్ బాలికలు ఎవరైనా మైనర్ బాలురు లేదా మేజర్ పురుషునితో తో ఉంటే గుర్తించడం, వ్యభిచారం ఎవరైనా నిర్వహిస్తే గుర్తించడంగా చెప్పారు. హెూటల్ కు వాలిడిటీ తో కూడిన ఎన్.ఓ.సీ..జీఎస్టీ.. ట్రేడ్ ఎఫ్. ఎస్. ఎస్.ఏ. ఐ లైసెన్స్ ఉన్నాయో లేదో నిర్ధారించడం,18 సంవత్సరాలు నిండని మైనర్లు పనులులో ఉండడం గుర్తించడం , మద్యం విక్రయాలు కలిగి ఉంటే సదరు లైసెన్స్ తనిఖీ చేయడం,వీఎంఎస్(విసిటర్ మానిటరింగ్ సిస్టమ్) నందు డేటా ఎంట్రీ చేస్తున్నదీ, లేనిదీ, గంజాయి,డ్రగ్స్ పెడ్లర్స్ ను గుర్తించి అరెస్టు చేయడం మరియు అన్ని హెూటల్/లాడ్జిలు చట్ట పరిధిలో అన్ని రికార్డులు పాటిస్తూ, భద్రతా ప్రమాణాలను పాటిస్తూ అన్ని అనుమతులు కలిగి ఉన్నాయో లేదో నిర్ధారించి తగు చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులు చెప్పారు.సిపి శంఖబ్రత ప్రత్యేక దృష్టి తో చేపట్టిన ఈ దాడులలో 121 లాడ్జిలలో తనిఖీ చేసి 4 గంజాయి ఎన్ . డి.పి.ఎస్ కేసులు..ఒక ఎక్సైజ్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. 10 కేజిల 50 గ్రాముల గంజాయి,9 బీర్ బాటిల్లను స్వాధీన పరచుకుని తగు చర్యలు తీసుకున్నారు. అలాగే హెూటల్/లాడ్జిలు లో పలు ఉల్లంఘనలు గుర్తించారు..చిన్న చిన్న లాడ్జులకు అనుమతులు లేనట్లు,చెక్ఇన్ సమయంలో సందర్శకులను తనిఖీ చేయక పోవడం, తగు గుర్తింపు కార్డు లేకుండా గదుల ఇవ్వడం, సీసీటీవీకెమెరాలు లేక పోవడం/నిర్వహణా లేకపోవడం, విజిటర్ రికార్డులను సక్రమంగా నిర్వహించక పోవడం, భద్రతా చర్యలు (అగ్ని , విద్యుత్)లేనట్లు, హెూటళ్లలో మైనర్లను అనుమతించడం, మరియు ఇతర చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను నిర్వహించడం గుర్తించడం జరిగి, తగు చర్యలకు సంబంధిత అధికారులకు సిఫార్సు చేసి పలు కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భముగా కమిషనరేట్ పరిధిలో గల అన్ని హెూటల్/లాడ్జిలు చట్ట పరముగా ఉన్న అన్ని నిబంధనలను ఖచ్చితముగా పాటించాలని కోరారు, తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు 30 రోజులు బ్యాక్అప్ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని తెలియజేస్తూ ఇకపై కూడా హెూటల్/లాడ్జిలు పై ఈ డైనమిక్ దాడులు కొనసాగుతాయి అనీ, నిబంధనలను పాటించని హెూటల్/లాడ్జిల యాజమానులపై కూడా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనుమానిత వ్యక్తులుగా ఎవరిపైనా అనుమానం కలిగినా హెూటల్ నిర్వాహకులు/ ప్రజలు కూడా ఎటువంటి సమాచారం ఉన్న సీపీ గారు నెంబర్ 7995095799 సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యముగా ఉంచుతూ తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. సిపి ఆదేశాలతో చేపట్టిన ఈ దాడులలో ప్రతీ టీమ్ బాడీ వార్న్ లేదా మొబైల్ కెమెరాలను వినియోగిస్తూ, హెూటల్/లాడ్జిల గదులు తనిఖీ చేస్తునప్పుడు ఒక మహిళా పోలీసు కానిస్టేబుల్/హెూం గార్డ్ కూడా ఉండి తనిఖీలను క్షుణ్ణంగా జరిపారు.

## అల్లిపురం పోలీసు క్వార్టర్స్ను సందర్శించిన సీపీ శంఖబ్రత



విశాఖ క్రైమ్, ఆగస్టు, 16, ప్రభాతవార్త

నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి శుక్రవారం అల్లిపురం పోలీసు క్వార్టర్స్ ను సందర్శించారు. సిబ్బంది వారి కుటుంబ సభ్యుల సంక్షేమం నిమిత్తం గత నెల సి పర్యటనలో పోలీసు కుటుంబ సభ్యులు కోరిన వసతు వినతులను ఏర్పాటు చేసి శుక్రవారం ప్రారంభించారు.సి గత నెల అల్లిపురం పోలీసు క్వార్టర్స్ నకు విచ్చేసినప్పు పోలీసు కుటుంబ సభ్యులు క్వార్టర్స్ మెయింటేనెన్స్ నిమిత్తం పీసీ లేదా హెూం గార్డ్ను ప్రత్యేకముగా మంజూరు చేయమనడం, త్రిశూల్ బ్లాక్ పైన లీకేజి సమస్యను పరిష్కరించమని, పరిసర ప్రాంత పొదలు తొలగించమని, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరచమని, లైటింగ్ తక్కువగా ఉందని, పెంచమని,క్వార్టర్స్ వెనుక వైపు చీకటిగా ఉందనీ అక్కడ తగినంత లైటింగ్ ఏర్పాటు చేయమని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయమని, డక్ట్ ఏరియా లను మూసి ఉంచేలా 05 బ్లాక్ లకు 10 ఐరన్ ఫ్రేమ్ కలిగిన అక్రిలిక్ షెడ్స్ వేయమని కోరగా సిపిగారు పై అన్నిటినీ నిర్ణీత సమయంలో ఏర్పాటు చేసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భముగా సిపి కి పూల తోరణాలతో ఆహ్వానం పలికిన పోలీసు కుటుంబ సభ్యులు తమ సమస్యలను విని సత్వర సమయంలో అన్ని వసతులను సమకూర్చిన సిపి కి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రారంభ అనంతరం సిపి ఇతర సమస్యలపై ఆరా తీయగా క్వార్టర్స్ కు సెక్యూరిటీ గా హెూం గార్డ్ ను ఇవ్వమని, పోలీసు గృహ సముదాయం నందు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయమని, సీనియర్లకు, వృద్దులు ఉండే కుటుంబాలకు, దీర్ఘ కాలం అనారోగ్యం ఉన్న కుటుంబసభ్యులకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ వారికి దిగువ మరియు మొదటి అంతస్తు నందు క్వార్టర్స్ మంజూరు చేయాలనీ , కుటుంబ సభ్యులకు కూడా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయమని కోరగా సిపి సానుకూలంగా స్పందించి పై వినతులు కూడా మంజూరు చేశారు.సీపీ పోలీసు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడిగారు, కుటుంబ పరముగా, ఉద్యోగం పరముగా, ఇతర ఏ సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని మరోమారు తెలిపారు.

## జూనియర్ డాక్టర్ హంతకులను

7వ పేజీ తరువాయి..

డాల్ఫిన్ దయా గ్నొస్టిక్ సెంటర్లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే జూనియర్ డాకర్లు కేజీహెచ్లో ఒకరోజు విధులు బహిష్కరించారు అని గుర్తు చేశారు. అలాగే శుక్రవారం బీచ్ రోడ్డులో ర్యాలీ కూడా జరిపి నిరసన తెలిపారు అన్నారు. ఆగస్టు 9న కలకత్తాలోని ఆర్జి కర్ హాస్పటల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేస్తున్నటువంటి వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం ఆపై హత్యను ఐఎంఎ తీవ్రంగా ఖండిస్తుంది. ఈఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఐఎంఎ డిమాండ్ చేస్తుంది. ఇటువంటి చర్యలు పునరావృత్త కాకుండా కట్టుదిట్టమైన పటిష్టమైన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఐఎంఎ కోరుతుంది. ప్రజల ప్రాణాలను కాపాడుతున్న డాక్టర్లకే ప్రాణ రక్షణ లేకపోతే వారు ఏ విధంగా పనిచేస్తారు. ఈ ఘటన యావత్ భారత దేశ ప్రజలను ఒక్కసారిగా తీవ్ర దిగ్భాంతికి గురిచేసింది.

### దోషుల్ని కఠినంగా శిక్షించాలి : ఏఐఎస్ఎఫ్

భారీ ర్యాలీకి ఆలిండియా స్టూడెంట్స ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈసంద్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ రోజురోజుకు మహిళలపై కామాంధుల ఆరాచకాలు పెరిగిపోతున్నాయని 78 సంవత్సరాల స్వాతంత్ర భారతశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దిశా నిర్భయ పోక్సో ఇలా ఎన్ని చట్టాలు వచ్చినప్పటికి ఎటువంటి రక్షణ లేకుం డా పోయిందని చట్టాలు డబ్బున్న వారి చేతుల్లో చుట్టాలుగా మారుతున్నాయని తెలిపారు. ఇటువంటి సంఘటనలు పున:రావృత్తం కాకుండా చూడవలసిన బాధ్యత రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపై ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్టట కోశాధికారి సాయికుమార్ జిల్లా అధ్యక్షుడు శ్రీను జిల్లా నాయకులు శేఖర్లవ కుమార్ గణేష్ కిరణ్, అధిక సంఖ్యలో వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

### జస్టిస్ ఫర్ అభయ...

దాడికి పాల్పడితే కోల్కత్తా పోలీసులు మాత్రం ఒకరే నిందితుడని చెబుతుండాన్ని ఆక్షేపించాయి సీబీఐకి విచారణకు ఆదేశించినా ఆసంస్థ కూడా ప్రభుత్వాల ఆదేశాల మేరకు పనిచేస్తుంటాయని గుర్తు చేశాయి. నిందితులకు శిక్ష పడేలా చేయాలని ఆయా సంఘాలు డిమాండ్ చేశాయి. హత్యాచారంపై వెల్లువెత్తిన నిరసనలు వెల్లువెత్తాయి ఇది దేశాన్ని మరోసారి ఉలిక్కిపడే విధంగా చేసిందన్నారు. అసుపత్రులను ఆలయాలుగా డాక్టర్లను దేవుళ్లుగా భావిస్తామని అటువంటి డాక్టర్లకే రక్షణ లేనప్పుడు సామాన్య మహిళలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. రోజుకు 87మంది మహిళలపై అత్యాచారాలు హత్యలు నమోదువుతున్నాయన్నారు. బెంగాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సీబీఐ నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిగేలా చేసి మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని ఫాస్ట్ట్రాక్ కోర్టుల ద్వారా తీర్పును వెంటనే వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు. మహిళా రక్షణకు జాతీయ రక్షణ కమిషన్ ఏర్పాటు చేయాని వర్మ కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు కె.సంతోషం, జి మణి, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో ముందంజలో టీడీపీ : మంత్రి



పాచిపెంట, ఆగస్టు 16 ప్రభాతవార్త : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో తెలుగుదేశం పార్టీ ముందంజలో ఉంటుందని శిశు సంక్షేమశాఖా మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి అన్నారు. పారమ్మకొండ వరకు 2.6 కిలోమీటర్లు బీటీ రోడ్డు నిర్మాణం పనులు కోసం శంకుస్థాపన శ్రీకారం చుట్టారు. ఈ బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.ఒక కోటి 60 లక్షలతో ఎస్ఆర్‌జీఎస్ నిధులు మంజూరు చేశారు. ఈ ప్రాంత ఆరాధ్యదైవమైన పారమ్మకొండ వద్ద వెలిసిన పార్వతీపరమేశ్వరులు ఆలయానికి బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు వల్ల భక్తులు రాక పోకలకు ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. ప్రతియేటా కార్తీక మాసంతో పాటు మహాశివరాత్రికి వెళ్ళే భక్తులు ఇబ్బందులు తొలగిపోయేవన్నారు. నియోజకవర్గంలో పర్యాటక కేంద్రాలు ఎంపిక కోసం 20 కోట్లు ప్రతిపాదించినప్పటికీ 12 కోట్ల వరకు మంజూరు కావచ్చన్నారు. అదేవిధంగా రెవెన్యూ సమస్యలపై కుటుంబాల్లో తరచూ వివాదాలకు వెళ్ళి మానవత్వాన్ని మరిచిపోయి రోడ్డున పడటం వంటి స్థాయిని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.పి భంజ్‌దేవ్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎం.సూర్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు పి.ప్రసాద్‌బాబు, పట్టణ అధ్యక్షుడు ఎస్.చిట్టి, సర్పంచ్‌లు జి.యుగంధర్, స్థానిక సీతారాం, సావిత్రి, టీడీపీ సీనియర్ నాయకులు, ఎం.మధ్యరావు, కొరిపిల్లి సురేష్, ఎ.సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

## ఎవరు కబ్జా చేసినా శిక్షార్హులే : తహశీల్దార్



రామభద్రపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త : మండల కేంద్రంలో స్టేట్ బ్యాంకు పక్కన ఉన్న భూమిని కొందరు 18 సెంట్లు కబ్జా చేస్తున్నారని కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలను తహశీల్దార్ స్పందించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఇంతకుముందు భూమి వద్ద ఒకరికి పట్టా ఇచ్చినట్టు సమాచారం ఉందన్నారు. సదరు భూమిలోకి ఎవరు చొరబడిన శిక్షార్హులని తహశీల్దార్ సులోచన రాణి అన్నారు. ఆ భూమిపై హెచ్చరిక బోర్డులు అమర్చామన్నారు.

## వరలక్ష్మిదేవి అమ్మవారికి మంత్రి ప్రత్యేక పూజలు



సాలూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త : సాలూరు పట్టణ మెయిన్ రోడ్డులో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో రెండవ శుక్రవారం శ్రీ వరలక్ష్మి వ్రతం సందర్భంగా మహిళా, శిశు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం సంధ్యారాణి శ్రీ వరలక్ష్మి అమ్మవారికి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుతున్నామని స్థానిక విలేకర్లకు తెలియజేశారు. టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది చిట్టి, అల్లు అప్పయ్యమ్మ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్‌కు డిజిపి కమాండో డిస్క్ అవార్డు



గజపతినగరం, ఆగస్టు 16 ప్రభాతవార్త : గజపతినగరం సర్కిల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఎం.సత్య నారాయణకు డిజిపి కమాండో డిస్క్ అవార్డు లభించింది. ఈ అవార్డును సత్యనారాయణ ఆగస్టు 15 స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకు న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి అందించే ఈ అవార్డు కోసం జిల్లాలో ఎనిమిది మంది ఎంపిక కాగా అందులో సత్యనారాయణ ఒకరు కావడం విశేషం. అవార్డు గ్రహీత సత్యనారాయణను సిఐ రమణ,ఎస్‌ఐ, సహచర సిబ్బంది అభినందించారు.

## గంజాయి పట్టివేత.. నిందితుడు అరెస్టు..

రామభద్రపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త : స్థానిక మండల పరిధిలోని జాతీయ రహదారిపై కొట్టక్కి జంక్షన వద్ద స్థానిక పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా సుమారు 20.5 కేజీల గంజాయితో ఒక వ్యక్తి పట్టుబడినట్టు స్థానిక ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు శుక్రవారం ఉదయం సుమారు 6.45 గంటలకు ఒడిశా రాష్ట్రం కలహండి జిల్లా అంపని పోలీస్‌స్టేషన్ పరిధిలోని బడదుగూడ గ్రామానికి చెందిన హరిప్రసాద్ ద్విచక్ర వాహనంతో ఒడిశా రాష్ట్రం నుంచి సాలూరు రామభద్రపురం మీదుగా ఒడిశా రాష్ట్రం రాయగడకు అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకున్నారు. ఈ మేరకు నిందితుడిని అరెస్టు చేసి విజయనగరం కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

## పారిశుద్ధ్య పనులు ఇలాగేనా



మక్కువ, ఆగస్టు 16 ప్రభాతవార్త : దబ్బగడ్డ పంచాయతీ పరిధిలోని దబ్బగడ్డ బీసీ కాలనీ ప్రధాన గ్రామం మధ్యలో ఉన్న రహదారిపైన అంతా అపారిశుద్ధ్యమే కనబడుతుంది. పారిశుద్ధ్య వారోత్సవాలు జరుపుతున్నప్పటికీ గ్రామాల్లో పారిశుద్ధ్యం మాత్రం కనిపించడం లేదు. కొన్ని గ్రామంలో కాలువల నుంచి పూడికలు తీసినప్పటికీ వాటిని కాలువలు పక్కనే వదిలేయడంతో కాలువల నుంచి తీసిన పూడికలు వెంటనే మళ్ళీ కాలువలలోకే నిండిపోతున్నాయి. కాలువలలో మురికి గుంటలలో నీరు నిలబడి దోమలకు కీటకాలకు నిలయంగా ఏర్పడి డెంగ్యూ, మలేరియా, దోమలకు ఆవాస కేంద్రాలుగా ఏర్పడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూడికలు తీసిన మట్టిని తొలగించాలని గ్రామ మధ్యలో ఉన్న అపారిశుద్ధ్యాన్ని వెంటనే తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీం కోర్టు అనుమతిపై నిరసన



గరివిడి, ఆగస్టు 16 ప్రభాతవార్త : ఎస్.సి, ఎస్.టి వర్గీకరణకు సుప్రీం కోర్టు రాష్ట్రా లకు అనుమతి మంజూరు చేయడం పట్ల దళిత సంఘాలు నిరసన గళమెత్తాయి. పార్లమెంటులో మెజారిటీ సభ్యులు ఆమోదం లేకుండా సుప్రీం కోర్టు తీర్పు ఆమోదయోగ్యం కాదని దళిత నాయకులు మండి పడుతున్నారు. గరివిడి మండల మాలమహానాడు నాయకులు గుంటుబారికి లక్ష్మణ్, అక్కివరపు రాజు, రమణ, రాము తదితర స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. వర్గీకరణ చేసుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు సూచించడాన్ని వారు మండి పడ్డారు. దళితుల మధ్య చిచ్చుపెట్టే విధానంపై వారు విరుచుకుపడుతున్నారు. దీర్ఘని పునః పరిశీలన చేయాలని వారు వేడుకున్నారు. ఈ మేరకు అంబేద్కర్ విగ్రహానికి మొరపెట్టుకున్నారు.

## అమ్మవారికి గాజులతో ప్రత్యేక అలంకరణ



వేపురుపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త : పట్టణంలో శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత అమ్మవారికి వివిధ రకాల గాజులతో అలంకరణ చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఛైర్మన్ ఇప్పిలి గోవింద దంపతులు వైస్ ఛైర్మన్ సూర్యకుమార్ దంపతులు ఆలయ కమిటీ సభ్యులు దంపతులకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రవిశర్మ శాస్త్రియూల మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.శ్రీనివాస్, ప్రధాన అర్చకులు రవిశర్మ, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్ని అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.

## పాఠశాల వాహనాలకు ఫిట్నెస్ పరీక్షలు

మెరకముడిదాం, ఆగస్టు 16 ప్రభాతవార్త : పాఠశాల, కళాశాల పిల్లలు చేరవేసే వాహనాలకు ఫిట్నెస్ పరీక్షలు ఆర్టీఓ అధికారులు నిర్వహిస్తున్నారు. ప్రైవేటు పాఠశాల, కళాశాల యాజమాన్యాల్లో వాహన పోటీల్లో గుండెల్లో గుబులు పుట్టుకుంది. శుక్రవారం పలు వాహనాలను తనిఖీ చేశారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా క్యాబ్‌లు, ఆటోలు ద్వారా విద్యార్థులకు పరిమితికి మించి వాహన చోదకులు ఎక్కిస్తున్నారో అలాంటి వాహనాలపై చర్యలు తీసుకుంటున్నారు. ఈ తనిఖీల్లో కొంత బయట వాహన చోదకులకు కూడా భయం పట్టుకుంటుంది. ఈ తనిఖీల వల్ల కొంతమంది లైసెన్స్ లేని వారి కూడా లైసెన్స్ లకు పరుగులు పెడుతున్నారు. ఏదిఏమైనా వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు.

## యువత పరిశోధనల వైపు దృష్టి సారించాలి

### సెంచూరియన్‌ను సందర్శించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



నెల్లిమర్ల, ఆగస్టు 16 ప్రభాతవార్త : యువత పరిశోధనల వైపు దృష్టి సారించాలని రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఐటిటి ద్వారా అభివృద్ధి చేసిన అడ్వాన్స్‌డ్ కుట్టు యంత్రాల కేంద్రాన్ని శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన తక్కువ ఎత్తులో ఎగిరే జైరోప్లేన్, ఎలక్ట్రిక్ బ్యాటరీతో నడిచే ఈ-ఆటోలు, సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయల ఆహార పదార్థాలు, విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు, 3డి యంత్రం, ఆగ్యుమెంటెడ్ రియాల ఈ వర్చువల్ రియాల్టీ తదితర వాటిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడ యువత నైపుణ్యాలు నేర్చుకునేందుకు అవసరమైన సౌకర్యాలు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో కలిసి పనిచేద్దామని అన్నారు. ఛాన్సలర్ జిఎస్ఎన్ రాజు మంత్రి శ్రీనివాస్‌కు విశ్వవిద్యాలయం లక్ష్యాల గురించి వివరించారు. విశ్వవిద్యాలయం ప్రగతికి సంబంధించి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి పవర్ పోయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డీన్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు,డీన్ డాక్టర్ సన్ని దయాళ్,ఎంఎల్ఎన్ ఆచార్యులు, మురళి, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్ఎస్ వర్మ, ఎన్‌సిసి అధికారి డాక్టర్ సతీష్,యాజమాన్య ప్రతినిధి సురవరం రవీంద్ర, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరి గ్రామాల్లో తాగునీటి ఎద్దడి



మెంటాడ, ఆగస్టు 16 ప్రభాతవార్త : మండలంలోని మైదాన, మారుమూల, గిరిజన గ్రామాల్లో తాగునీటి సౌకర్యం లేక ఆ గ్రామాల్లో తీవ్రమైన తాగునీటి ఎద్దడి నెలకొంది. ప్రస్తుతం వేసవిని తలపించే ఎండలు తీవ్రంగా మండుతున్నాయి. దీంతో గిరిజన మారుమూల, మైదాన గ్రామాల్లో ఉన్న ఊట గెడ్డలు బావులు, తాగునీటి బోర్లు ఎండ తీవ్రతకు ఇంకి పోతుండటంతో మరింత తాగునీటి కొరత ఏర్పడుతుంది. దీంతో మారుమూల గ్రామాల గిరిజనులు, మైదాన ప్రాంతవాసులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న సౌకర్యాలు కూడా ఎండల తీవ్రతకు ఇంకి పోతుండటంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో గిరిజనులు, మైదాన ప్రాంత వాసులు తాగునీటికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు ముందుస్తుగా చర్యలు తీసుకోకపోవడంతో తాగునీటి సమస్య తీవ్రమవుఉంది. మండలంలోని ఆంద్ర, లోతుగెడ్డ, కోనేరు, కొండ లింగాలవలస, ఆగూరు, పిట్టాడ, తమ్మిరాజుపేట, ఉద్దంగి తదితర గిరిజన పంచాయతీలో సుమారు 56 శివారు గిరిజన గ్రామాలు ఉన్నాయి. వాటికి తాగునీటి కొరత తీవ్రంగా ఉందని అక్కడ గ్రామీణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తక్షణమే అధికారులు స్పందించి తాగునీటి సమస్య తీవ్రతరం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని మండల గిరిజనులు, మైదాన ప్రాంత వాసులు కోరుతున్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలి : ఎమ్మెల్యే



లక్కవరపుకోట, ఆగస్టు 16 ప్రభాతవార్త : లక్కవరపుకోట మండల కేంద్రంలో గల మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరగిన ఎస్.కోట, కొత్తవలస మండలాల హాస్టల్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పాల్గొని కొత్తగా సంక్షేమ హాస్టల్స్‌లో జాయిన్ అయ్యే విద్యార్థుల పేర్లను పరిశీలించి ఆమోదించారు. మెనూ ప్రకారం ఆహారం విద్యార్థులకు అందించాలన్నారు. హాస్టల్స్ ఆకస్మికంగా తనిఖీ చేస్తామని ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్.కోట మండల మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపిపి కొల్లి రమణమూర్తి, ఎస్.కోట మండలపార్టీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని పరిశీలించిన మంత్రి



గజపతినగరం, ఆగస్టు 16 ప్రభాతవార్త : గజపతినరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస రావు శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర జగదీష్‌తో మాట్లాడుతూ ఆసుపత్రిలో సౌకర్యాలపై ఆరా తీశారు. వైద్యుల కొరత, జనసరేటర్ అవసరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన గ్రంథాలయాన్ని సందర్శించారు. మరింత మెరుగైన సౌకర్యాలకు కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మక్కువ శ్రీధర్, టిడిపి నాయకులు వైకుంఠం, ప్రదీప్‌కుమార, జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని యువకుడు మృతి



దత్తిరాజేరు, ఆగస్టు 16 ప్రభాతవార్త : మండలంలోని పెదమానాపురం బీసీ కాలనీ సమీపంలో రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొని యువకుడు బల్లిరెడ్డి సురేష (28) మృతి చెందాడు. స్థానికులు రైల్వేపోలీసులు అందించిన సమాచారం మేరకు మృతుడు దుబాయిలో హేమాయ్ కంపెనీలో అసిస్టెంట్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తూ శెలవు పెట్టుకుని తల్లిదండ్రులకు చూడటానికి తాడేపల్లి గూడెం వలసకు వెళ్ళి నివసిస్తున్నారని స్వగ్రామం పెదమానాపురం కావడంతో గురువారం రావడం జరిగిందని శుక్రవారం ఉదయం సమీప గెడ్డ వకు బహిర్భూమి కోసం పట్టాలు దాటుతుండగా ఈ ప్రమాదం సంఘటన చోటు చేసుకుందని అన్నారు. మృతునికి తండ్రి బంగారమ్మ తల్లి రమణమ్మ అక్క ఉన్నారు. పోస్టు మార్టం నిమత్తం విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందని రైల్వే పోలీసులు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి మద్దతు పలకండి



సాలూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా మాలల యుద్దబేరిలో భాగంగా ఈ నెల 21వ తేదీన జరగబోయే భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని మాలమహానాడు నియోజకవర్గ కన్వీనర్, టౌన్ ఎస్.సి సెల్ ప్రధాన కార్యదర్శి తీగల బలరాం పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం మాట్లాడుతూ ఈ భారత్‌బంద్‌లో మాలమహా మేధావులు అలాగే మాల ప్రజానిధులు హాజరవుతారని కాబట్టి టౌన్, రూరల్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక వాదులు హాజరై ఐక్యతను చాటి చెప్పాలని కోరారు.

## మండల ఇంజనీరింగ్ అధికారి అశోక్‌కు ఉత్తమ అవార్డు



నెల్లిమర్ల, ఆగస్టు 16 ప్రభాతవార్త : నెల్లిమర్ల మండల పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి బందరు అశోక్‌కుమార్‌కు జిల్లా స్థాయి ఉత్తమ జెఇ అవార్డు లభించింది. ఈ అవార్డును ప్రశంసా పత్రాన్ని రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ల చేతుల మీదుగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అశోక్ కుమార్ అందుకున్నారు. 2022 సెప్టెంబర్‌లో ప్రభుత్వ ఉద్యోగం సాధించి నెల్లిమర్ల మండల ఇంజినీరింగ్ అధికారిగా తొలిసారి విధుల్లో చేరారు. మండలంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు శత శాతం విజయవంతం చేశారు.

## నెల్లిమర్లలో ఘనంగా ఎపిజిఇఎ వార్షికోత్సవ వేడుకలు



నెల్లిమర్ల, ఆగస్టు 16 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లిమర్లలోని ఉప ఖజానాశాఖాధికారి వారి కార్యా లయ ఆవరణలో శుక్రవారం అసోసియేషన్ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ పతాకాన్ని అసోసియేషన్ నెల్లిమర్ల తాలూకా యూనిట్ అధ్యక్షుడు పి.వీరన్న దొర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరన్నదొర మాట్లాడుతూ అసోసియేషన్ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఐక్యమత్యంగా ముందుకు వెళ్లినపుడు హక్కుల సాధన జరుగుతుందని అన్నారు. హక్కులకు కలబడు-బాధ్యతలకు నిలబడు నినాదంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరన్నదొరతో పాటు సంఘం అసోసియేట్ అధ్యక్షుడు జి.చక్రవర్తి, ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.వెంకటరావు, ఉపాధ్యక్షుడు జెవి లీల, సంయుక్త కార్యదర్శి కృష్ణవేణి,కార్యదర్శి తాడుతూరి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## భారీ వర్షం.. వాగులో కొట్టుకుపోయిన ఇద్దరు ఉపాధ్యాయులు



పాచిపెంట, ఆగస్టు 16 ప్రభాతవార్త : మండలంలోని శుక్రవారం కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లాయి. గురువునాయుడు పేట సమీపంలో ఉన్న రాయిమాను వాగులో సరాయివలస ఏకలవ్య పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు కొట్టుకుపోయారు. తహశీల్దార్ డి.రవి తెలిపిన వివరాలు మేరకు హర్యానాకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు మండలంలోని సారాయి వలస ఏకలవ్య పాఠశాలలో వార్డెన్‌గా మహేష్ అనే వ్యక్తి ఉపాధ్యారాలిగా ఆర్తి అనే మహిళ పని చేస్తున్నారు. ఇరువురు కూడా విధులు ముగించుకుని నాలుగు గంటల ద్విచక్ర వాహనంపై గురువునాయుడుపేట వస్తుండగా మార్గం మధ్యలో ఉన్న రాయిమాను వాగు దాటే క్రమంలో వాగు ఉధృతంగా ప్రవహించడం వల్ల వాగులో ఇద్దరు కొట్టుకుపోయారు. విషయం తెలుసుకున్న అధికారులు తహశీల్దార్ రవి పర్యవేక్షణలో స్థానికులతో కలిసి గాలింపు చర్యలు చేపట్టగా ఉపాధ్యాయురాలు ఆర్తి మృతదేహం లభ్యమైంది. మహేష్ అచూకీపై పోలీసులు, రెవెన్యూశాఖ సిబ్బంది సంయుక్తంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు.

## షోకాజ్ నోటీసులు జారీ కాకుండా సస్పెండ్ విడ్డూరం




మక్కువ, ఆగస్టు 16 ప్రభాతవార్త : మండలంలో ఉన్నటువంటి ఆదర్శ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల ఎన్నికలపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఎఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. అనేకసార్లు ప్రజా సమస్య వేదికల్లో విద్యార్థుల సమస్యలపై తెలియజేసినప్పటికీ పట్టించుకునే వారేర లేరు రాజకీయ లబ్ది కోసం శరవేగంగా ఉత్తర్వులు జారీ చేయడం విడ్డూరంగా ఉందని సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ ములక్కాయవలస మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.స్వర్ణలతను సస్పెండ్ చేస్తూ విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర ఉత్తర్వులు జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటీవల స్కూల్ మేనేజ్‌మెంటు కమిటీ ఎన్నికలు జరిగిన విషయం అందరికీ తెలిసిందే. ఇవి రాజకీయాలకు అతీతంగా జరగాల్సిన ఎన్నికలు అన్నారు. గిరిజనశాఖ మంత్రి సంధ్యారాణికి ప్రజా పరిష్కార వేదికలో విద్యార్థి తండ్రి ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు శరవేగం మీద అధికారులు విచారణ జరిపారు. షోకజ్ నోటీసులు ఇవ్వకుండా సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి తప్పు చేసి ఉంటే ఎంతటి వారినైనా చర్యలు తీసుకోవడంలో ఏ మాత్రం అభ్యంతరం లేదన్నారు. ఒకవేళ పూర్తిస్థాయిలో నిర్ధారణ జరగకపోతే సస్పెన్షన్‌ని ఎత్తివేయాలని కోరారు. అనేక గిరిజన హాస్టల్స్‌లో ఎంతో మంది విద్యార్థులు మృతి చెందుతున్నారని వాటిపై జరిగే చర్యలు, చూసి చూడనట్లు వ్యవహరించడం బాధకరమైన విషయమన్నారు. వాటిపైన ఏ ప్రభుత్వం కానీ ఏ అధికారులు గానీ పట్టించుకునే పరిస్థితి లేదు కాబట్టి తక్షణమే జిల్లాలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో చలో కలెక్టరేట్ పిలుపునకు ఆహ్వానిస్తామన్నారు. మేనేజ్‌మెంటు ఎన్నికల్లో రాజకీయ రంగులు ఎందుకని, ఆ చొరవ చూపిదేదో అభివృద్ధికి చూపిస్తే బాగుంటుందని విద్యార్థులు తల్లిదండ్రులు అంటున్నారు.

## అంగన్‌వాడీ బోధకురాలు సుభాషిణి బాగా పనిచేస్తున్నారు



గజపతినగరం, ఆగస్టు 16 ప్రభాతవార్త : తుమ్మకాపల్లి అంగన్‌వాడీ కేంద్రం బోధకురాలు సుభాషిని కేంద్రాన్ని చక్కగా నడుపుతూ బాగా పనిచేస్తున్నారని లబ్ది దారులు, పిల్లల తల్లులు ఎస్.వరలక్ష్మి, ఆర్.సీతాలక్ష్మి, ఎస్.బారతి, ఆర్.రామలక్ష్మి స్పష్టం చేశారు. గురువారం తుమ్మికాపల్లి అంగన్‌వాడీ కేంద్రం పై వచ్చిన వార్తపై వారు స్పందించారు. అంగన్‌వాడీ బోధకురాలు సుభాషిణి ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విధులు నిర్వహిస్తూ, తమకు అందవలసిన పౌష్టికాహారాన్ని సమయానికి అందిస్తున్నారని వారు వివరించారు. పిల్లల సంరక్షణ, సదుపాయాల కల్పన బాగుందని అన్నారు. కొందరు కావాలని కేంద్రం బోదకురాలిపై దురుద్దేశ పూరితంగా ఆరోపణ చేయడం తగదని అన్నారు. లబ్దిదారుల మైన తాము ఎటువంటి ఫిర్యాదు చేయలేదని అన్నారు.

## విజయలక్ష్మికి ఎన్ఎస్ఎస్ ఉత్తమ అవార్డు



శృంగవరపుకోట, ఆగస్టు 16 ప్రభాతవార్త : ఎస్.కోటలోని సెంటర్ పర్ యోగ అండ్ మెడిటేషన్ (సిమ్) డైరెక్టర వై.విజయలక్ష్మికు విశ్వ విద్యాలయ స్థాయి ఉత్తమ జాతీయ సేవా పథకం పోగ్రాం అధికారిగా అవార్డు దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెస్ జి.శశిభూషణరావు చేతుల మీదుగా విజయలక్ష్మికు అవార్డును అందజేశారు. విజయలక్ష్మికు అవార్డు దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రావణ మాసం పూజలు



శృంగవరపుకోట, ఆగస్టు 16 ప్రభాతవార్త : శ్రావణమాసం రెండవ శుక్రవారం కావడంతో మండలంలో అమ్మవారి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ముందుగా ప్రతీ ఇంట్లో ముఖ్యంగా మహిళలు లక్ష్మి అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకంచి పలు రకాల పిండి వంటలు తయారు చేసి ప్రసాదంగా అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి ఆలయాలకు తరలి వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న అన్ని అమ్మవారి ఆలయాల్లో అమ్మవారికి కొత్త వస్త్రాలు, బంగారం, వెండి వస్తువులతో ప్రత్యేకంగా అలకరించి ఆయా ఆలయాల నిర్వాహకులు భక్తులకు కనువిందులు కలిగేలాగ అమ్మవారి ప్రత్యేక అలంకరన దర్శనాన్ని కల్పించారు. మొత్తం మీద శ్రావణమాసం రెండవ శుక్రవారం లక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు భక్తులు అత్యంత ఘనంగా జరుపుకొన్నారు.


పబ్లిక్ నోటీసు

ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)

రి. నెం ABC – CS/006/2015

HO : ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.
BO: ABCCS: # 8-25-9, Sainagar, Thotapalem, Vizianagaram-535002, Ph: 08922-228822.

ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన ఫ్లిరాస్తిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు ఫ్లిరాస్తి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్ మెంట్ ద్వారా మా బ్యాంకు కు తెలియ పరచవలసినదిగా కోరుతున్నాము.

| Sl.No | Applicant Name & Present Address | Description of the Mortgaged Property |
|---|---|---|
| 1 | Sri Sangeesapu Bhaskara Rao, GI no : 91984(A) S/o late Agnihotrudu, #4-3-18 , 2nd street, Kotha Agraharam, Vizianagaram-535001 Ph no :9010811020,8142877654/ 9832792210 | The property which is an extent of 150.69 Sq.yards of site along with RCC roofed residential building, in R.S.No: 96, Plot No.576, Patta No:37, S.No:49/1 Asst No: 1093065627, Situated at Srinagar Colony, Gajularega (V &GP), Vizianagaram(M), Vizianagaram District. Value: Rs. 66.92 Lakhs. |
| VIZIANAGARAM Date: 14.08.2024 | | Branch Manager M V N MURTY Cell: 9281029462/8555833588 |

## సరిహద్దు సమస్యలకు సమన్వయంతో పరిష్కరిద్దాం



ఇచ్ఛాపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త :

ఆంధ్రా ఒడిషా సరిహద్దులో నెలకొన్న సమస్యలను సమన్వయంతో కలిసి పరిష్కరించుకుందామని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, చీకటి ఎమ్మెల్యే మనోరంజన్ థ్యాన్ సామంత్రలు చెప్పారు. కస్పా కంద్రవీధి రోడ్డు నుంచి ఒడిశా ఆర్.సువానికి వెళ్లే మార్గం అధ్వాన్న స్థితిలో ఉంది. కె.సువాని తంపర వరకు సుమారు మూడు కిలోమీటర్ల రోడ్డు ఒడిశా భూభాగంలో ఉండడంతో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు ఆర్.సువానికి చెందిన మాజీ జెడ్పీటీసీ కొనతాల విశ్వనాథరెడ్డి ఒప్పించి ఇరువురు ఎమ్మెల్యేలు భేటీ అయ్యేలా సమావేశం ఏర్పాటు చేశారు. దీంతో సరిహద్దు ప్రాంతంలో సమావేశమై చర్చించారు. స్వదేశీ మత్స్యకారులు తంపర భూములకు వెళ్లేందుకు రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఈ మార్గాన్ని అభివృద్ధి చేసేందుకు అంగీకరించారు. రెండు రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వం ఉండడంతో పాటు కేంద్రంలో కూడా ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లి తాగునీటి, సాగునీటి సమస్యలు కూడా పరిష్కరించుకుని సరిహద్దు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పత్రి తవిటయ్య, ఆశి లీలారాణి, కాళ్ల దిలీప్‌యాదవ్, నారాయణ బెహరా, నందికి జాని, చిడిపోతు పితాంబర్‌రెడ్డి, ఇసురు భాస్కర్‌రెడ్డి, సంతోష్ రథో, దద్ద గిరీష్, దుక్క రామారావు, సాలిన ఢిల్లీ, గేదెల శేఖర్, కొండ శంకర్‌రెడ్డి, నందికి వెంకట్‌రెడ్డి, నీలాపు వెంకట్‌రెడ్డి, గుజ్జు జగన్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## థర్మల్ ప్లాంట్ జీఓ 1108ను రద్దు చేయాలి

**కాకరాపల్లి థర్మల్ వ్యతిరేక పోరాట దీక్షలకు 5110 రోజులు - ప్రజా సంఘాల పిలుపు**





సంతబొమ్మాళి, ఆగస్టు 16 ప్రభాతవార్త :

శ్రీకాకుళం జిల్లా కాకరాపల్లి థర్మల్ ప్రాజెక్ట్ కోసం వేలాది ఎకరాల తంపర భూములను ఏపీ ఐఐసీకి కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 1108ను రద్దు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తాండ్ర ప్రకాష్ డిమాండ్ చేశారు. శుక్రవారం వడ్డితాండ్రలో కొనసాగుతున్న నిరవధిక నిరాహారదీక్ష శిబిరం వద్ద నిర్వహించిన సభలో తాండ్ర ప్రకాష్ మాట్లాడుతూ ఉద్యమకారులపైన, ప్రజలపైన అక్రమంగా బనాయించిన పోలీసు కేసులన్నీ ఎత్తివేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఏపీఐఐసీకి కేటాయించిన భూములను లీజుదారులైన మత్స్యకారులకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర పోరాట సమితి కన్వీనర్ సన్నశెట్టి రాజశేఖర్ వక్తగా పాల్గొని మాట్లాడుతూ చిత్తడి నేలల పరిరక్షణ కోసం సమరశీల పోరాటాల్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. 1108 జీఓ రద్దును కోరుతూ 5110 రోజులుగా వడ్డితాండ్రలో నిరవధికంగా సాగుతున్న దీక్షలు దేశ చరిత్రలోనే నిలిచిపోయాయని, దీక్షలు ప్రారంభమై నేటికి 14 ఏళ్లు పూర్తవుతున్నా పాలకుల్లో ఎటువంటి స్పందన లేదని సన్నశెట్టి విమర్శించారు. ఈస్ట్‌కోస్ట్ థర్మల్ ప్లాంట్‌కు సంబంధించిన జీఓ 1108 రద్దు, తంపర మత్స్యకారులకు లీజు, ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయడంతో పాటు తంపరలో అక్రమ రొయ్యల చెరువులను తొలగించాలని సభ డిమాండ్ చేసింది. కాకరాపల్లి ఉద్యమంలో అసువులు బాసిన జీరు నాగేశ్వరరావు, సీరపు ఎర్రయ్య, బత్తిన బారికవాడులకు సభలో పాల్గొన్నవారు జోహార్లును అర్పించారు. ఈ సభకు పోరాట కమిటీ నాయకులు ఎన్.వెంకటరావు అధ్యక్షత వహించారు. సభలో పీవైఎస్ జిల్లా కన్వీనర్ సార జగన్, పోరాట కమిటీ ప్రతినిధులు కోత మధు, కారుణ్య కేశవ, అనంత హన్నూరావు, మండల గన్ను, ఎన్.పద్మనాభం, ఎం.భాస్కరరావు, అనంతు, చిన్నబాబు, కోత రమణ, తదితరులు మాట్లాడారు.



## కొత్తూరులో రామాలయం పున:ప్రారంభం

సారవకోట, ఆగస్టు 16 ప్రభాతవార్త :

కొత్తూరు గ్రామంలో సీతారాములు వారి నూతన విగ్రహాలు ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం నుంచి ఆదివారం వరకు పురోహితులు పి.రామానుజాచార్యులచే నిర్వహిస్తారు. చివరి రోజు రాత్రి రేలారే రేల అనే కార్యక్రమం ప్రదర్శిస్తారు. మధ్యాహ్నం అన్నదానం ఉంటుంది. ఆలయ కమిటీ సభ్యులు సర్పంచ్ బి.కృష్ణారావు, గ్రామ పెద్దల సమక్షంలో ఈ కార్యక్రమం జరుగుతుంది.

## మండలంలో కుండపోత వర్షం



సంతకవిటి, ఆగస్టు 16 ప్రభాతవార్త :

మండలంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజ మోక్ష మేమో గాని మండలంలో కొండపోత వర్షం కురిసింది. పొలం గట్లుపై నుంచి నీరు ఏరులై పారింది. పొలంలో వేసుకున్న గట్లు అన్ని కొట్టుకుపోయాయి. వరి పొలం అంతా వరి దుబ్బు చివరి వరకు నీరు మునిగి ఉంది. రోడ్లపై మోకాలు వరకు నీరు పారుతోంది.

## ఉత్తమ సేవలకు ప్రశంసపత్రం



ఆముదాలవలస, ఆగస్టు 16 ప్రభాతవార్త :

మున్సిపాలిటీలో పాతినవారి వీధికి చెందిన చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ వెంకట్ తిలక్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో వెంకటేష్‌కు అందజేశారు. వెంకటేష్ సైబర్ నేరాలపై యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో అనేక గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. చిగురుపల్లి వెంకటేష్ రుత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలతో పాటు సైబర్ నేరాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిగురుపల్లి వెంకటేష్ మాట్లాడుతూ ఈ ప్రశంసాపత్రం లభించడం ద్వారా తనకు ఎంతో ఆనందాన్ని కలిగిందని అలాగే మరి ఎంతో బాధ్యతను తనకు పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ సూర్యకిరణ్, సిఎఫ్ఓ కోఆర్డినేటర్ ఎం.హరనాథ్, యూనియన్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో వరలక్ష్మీదేవి పూజలు



ఆముదాలవలస, ఆగస్టు 16 ప్రభాతవార్త :

శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీదేవి పూజలు మహిళలు భక్తిశ్రద్ధలతో గ్రామాల్లో అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామాల్లో వరలక్ష్మీ అమ్మ వారికి అష్టోత్తర శతనామ పూజలు ఆచరించారు. గ్రామాల్లో పురోహితులు వరలక్ష్మీ వ్రత కథను చదివి వినిపించారు. ప్రతి దేవాలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రాల ఉచ్చరణతో దేవాలయాల్లో ఘనంగా నిర్వహించారు. వరలక్ష్మీదేవికి పూలు, పండ్లు పత్రితో ఆ దేవికి సాంప్రదాయబద్ధంగా ఉపవాసం ఉండి కడునిష్టతో పూజలు నిర్వహించారు. అనేక రకాల ప్రసాదాలను తయారు చేసి వరలక్ష్మీదేవికి నైవేద్యంగా పెట్టారు. పూజ అనంతరం ఆరగించాలని వరలక్ష్మీదేవిని కోరారు. శ్రావణ శుక్రవారంలో ప్రతి ఇంటిలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## దేవాలయాల్లో ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు



కంచిలి, ఆగస్టు 16 ప్రభాతవార్త :

కంచిలిలో గల కంచమ్మ తల్లి దేవాలయంలో శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా జరిగాయి. దేవాలయంలో వేకువజాము నుంచే మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కంచమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం దేవాలయంలో కంచిలి కళింగ కోమటి వైశ్య మహిళలు లలితా సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం దీపాలంకరణ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీటీడీ దేవస్థానం కచేరికి ఇచ్ఛాపురం కళాకారులు



ఇచ్ఛాపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త :

ఈ నెల 19న రాఖీ పౌర్ణమి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వరస్వామి సన్నిధిలో నిర్వహించనున్న భక్తిరంజని గాన కచేరి కార్యక్రమానికి ఇచ్ఛాపురం వెంకటేశ్వర భక్త బృందం కళాకారులు ఎంపికయ్యారు. వెంకటేశ్వర స్వామి జన్మనక్షత్రం శ్రవణ నక్షత్రం రోజుల అఖండ సంకీర్తన ఆలపించనున్నారు. వెంకటేశ్వర పట్నాయక్, జయలక్ష్మి పట్నాయక్, లాబాల వెంకటరావు, సుమలత, బచ్చు గుణవతి, దనపాన హైమావతి, అనపాన కుమారి, హేమంత్ బాడిత్య, నిత్యానంద బాడిత్యలు ఎంపికయ్యారు.

## శివారు భూములకు సాగునీరు అందించండి



వీరఘట్టం, ఆగస్టు 16 ప్రభాతవార్త :

వీరఘట్టం మండలంలోని శివారు ప్రాంతాలకు సాగునీరు అందించడంలో పాలకులు అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తిరుపతిరావు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని గడగమ్మ కొట్టుగుమ్మడ, నడుకూరు తదితర గ్రామాలను పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. తోటపల్లి ప్రధాన ఎడమ కాలువ ద్వారా గత నెల 13వ తేదీన సాగునీరు విడిచిపెట్టి నేటి వరకు కూడా గ్రామాలకు చేరుకోలేదంటే పాలకులు రైతుల పట్ల ఏ విధంగా పని చేస్తున్నారో దీని బట్టి అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. మరో పది రోజుల్లో సెప్టెంబర్ నెల వస్తున్నప్పటికీ ఇంత వరకు నాట్లు వేయలేదని ఆయన అన్నారు.

## ఈ నెల 18న సత్సంగ సమావేశం

కోటబొమ్మాళి, ఆగస్టు 16 ప్రభాతవార్త :

మండలంలో గల కుంబాలపేట (రామచంద్రాపురం) గ్రామ శ్రీరామ మందిరంలో ఈ నెల 18వ తేదీ ఆదివారం ఉదయం 9 నుంచ 1 గంట వరకు సత్సంగ సమావేశం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని గ్రామస్తులు కోరారు. ఈ సత్సంగ సమావేశానికి విశ్రాంతి ఉపాధ్యాయులు సీపాన అన్నయ్య సభాధ్యక్షులుగా వ్యవహరించగా ముఖ్యఅతిథిగా చింతాడపేట శ్రీరామయోగిసేవాశ్రమంకు చెందిన కరుకోల అనంతరావు హాజరవుతారని, అలాగే కోటబొమ్మాళి శ్రీసత్యసాయి మందిరంనకు చెందిన లాడి వెంకటేశ్వరరావు, ఊడికలపాడు శ్రీరామకృష్ణ రమణ కరుణ గీతాశ్రమంకు చెందిన ప్రవచనకారులు సనపల కరుణ్‌కుమార్‌లు హాజరవుతారని, సత్సంగ సమావేశంలో పాల్గొన్న భక్తులకు ఇదే గ్రామానికి చెందిన సీపాన అన్నయ్య, రత్నాలు దంపతులు అన్నప్రసాదం నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.



## గాంధీ తాతకు విగ్రహం కట్టించిన రైతు

ఇచ్ఛాపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త :

నిరక్షరాస్యుడైన ఆ రైతు జాతిపిత మహాత్మాగాంధీపై అభిమానంతో ఏకంగా తన ఇంటి ఆవరణలోనే గాంధీజీ విగ్రహం నిర్మించుకున్నాడు. నిత్యం పూజలు చేసి నివాళులు అర్పిస్తున్నాడు. స్థానిక ఉప్పాడవీధికి చెందిన ఉప్పాడ భీమయ్యరెడ్డి తన ఇంటి వద్ద గాంధీ విగ్రహాన్ని నిర్మించాడు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించాడు. మహాత్మాగాంధీపై చాటుకున్న అభిమానంతో ఆదర్శంగా నిలుస్తూ స్ఫూర్తినిస్తున్నాడు.

## శ్రీవన మహాలక్ష్మిదేవి ఆలయంలో వరలక్ష్మి వ్రత పూజలు



కొత్తూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త :

కొత్తూరు మండలం గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీలో కొలువుదీరిన శ్రీవన మహాలక్ష్మీదేవి ఆలయానికి శ్రావణమాసం రెండో శుక్రవారంతో పాటు వరలక్ష్మి వ్రత పర్వదినం కావడంతో శుక్రవారం స్థానికులతో సహా చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తుల తాకిడితో ఆలయం పోటెత్తింది. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు వన మహాలక్ష్మిదేవిని దర్శించుకుని ఆలయ పూజారి సమక్షంలో జరిగిన కుంకుమపూజలో పాల్గొన్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు కొత్తూరుకు చెందిన డాక్టర్ అచ్చెన్నాయుడు దంపతులు అన్నప్రసాదాలు ఏర్పాటు చేయడం విశేషం. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులతో పాటు వందలాది మంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లారీ క్యాబిన్ పైనుంచి జారిపడి క్లీనర్ మృతి



కోటబొమ్మాళి, ఆగస్టు 16 ప్రభాతవార్త :

మండలం జాతీయ రహదారిలో పెద్దబమ్మిడి దాబా వద్ద గురువారం రాత్రి లారీ క్యాబిన్‌పై నుంచి జారి పడి గంజాం జిల్లా భూమకుంప మండలం, అతిగూడ గ్రామానికి చెందిన లారీ క్లీనర్ మున్న సంబార్ (35) మృతి చెందాడు. రాజమండ్రి నుంచి కటక్ వెళ్తూ విశ్రాంతి కోసం గురువారం రాత్రి దాబా వద్ద ఆపగా క్లీనర్ గాలి కోసం లారీపై నిద్రిస్తుండగా అర్ధరాత్రి సమయంలో క్యాబిన్‌పై నుంచి కిందకు జారి మృతి చెందాడు. తెల్లవారి డ్రైవర్ లేచి చూడగా క్లీనర్ మున్న విగత జీవుడుగా పడి ఉండడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎస్సై షేక్ మహమ్మద్ ఆలీ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## అవార్డు గ్రహీత ఆశా వర్కర్‌కి అభినందనలు



సంతబొమ్మాళి, ఆగస్టు 16 ప్రభాతవార్త :

సంతబొమ్మాళి మండలం మేఘవరం పంచాయతీకి చెందిన ఆశా వర్కర్ సూరాడ రాజేశ్వరి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఆశా వర్కర్‌గా గురువారం రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. తీర ప్రాంతంలో ఆమె చేస్తున్న వైద్య సేవలను వైద్యశాఖ అధికారులు గుర్తించి అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున రాజేశ్వరికి మరువాడ పంచాయతీ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి, దాసురాజు, మత్స్యకార నాయకులు, గ్రామపెద్దలు, ఆశా వర్కర్ యూనియన్ సభ్యులు అంగన్వాడీ సభ్యులు, సచివాలయ సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## ఈనెల 24న వీరఘట్టం మండల సమావేశం

వీరఘట్టం, ఆగస్టు 16 ప్రభాతవార్త :

స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 24వ తేదీ ఉదయం 10.30 గంటలకు వీరఘట్టం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కళ్యాణ దుర్గ శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా ప్రాదేశిక సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో పాటు పూర్తి సమాచారంతో మండల శాఖ అధికారులు హాజరు కావాలని ఆమె కోరారు.

### విజయనగరం సమీపంలో
## చిన్నహరిశ్చంద్రపురం వాసి అనుమానాస్పద మృతి



కోటబొమ్మాళి, ఆగస్టు 16 ప్రభాతవార్త :

విజయనగరం సమీపంలో లంఖాపట్నం, రాళ్ల ముళ్లపురం గ్రామాల పరిధిలో రైల్వేట్రాక్‌పై మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన ఉప్పాడ జగదీష్ (25) మృతదేహం తునాతునకలై అనుమానస్పదంగా మృతి చెందాడు. జగదీష్ విశాఖపట్నంలో ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. విశాఖపట్నంలో ఉండాల్సిన జగదీష్ విజయనగరం పరిధిలో ఎందుకు రావాల్సి వచ్చింది. ఇది హత్య లేక ఆత్మహత్య అనే పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామంలో జగదీష్ తన ఇల్లు, తన పని తాను చేసుకోవడం తప్ప మరో వ్యక్తితో కూడా సంబంధం లేకుండా ఉండేవాడని, అటువంటి వ్యక్తి ఇలా మృతి చెందడానికి కారణమేమిటని ఇందులో ఆంతర్యమేమిటని సర్వత్రా గ్రామంలో చర్చనీయాంశమైంది. తండ్రి సూర్యారావు హైదరాబాద్ తదితర పట్టణాల్లో పెయింటర్‌గా పని చేస్తుండగా తల్లి లక్ష్మి వ్యవసాయ కూలీ, చెల్లి స్వప్న డిగ్రీ చదువుతుంది. మృతదేహాన్ని విజయనగరం పోస్టుమార్టంకు తరలించినట్లు అతని బంధువులు తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## రైతు సంక్షేమాన్ని విస్మరించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

**- మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి**



కొత్తూరు/పాతపట్నం ఆగస్టు 16 ప్రభాతవార్త :

రైతు సంక్షేమాన్ని పూర్తిగా కూటమి ప్రభుత్వం విస్మరించిందని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. రైతు సంక్షేమమే మా ధ్యేయం అంటూ ఎన్నికల్లో చెప్పుకొచ్చి ప్రజలచే ఓట్లు వేయించుకుని అధికారం చేజిక్కించుకున్న తర్వాత రైతాంగ సమస్యలు గాలికి వదిలేశారని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ వరినాట్లు పడుతున్న సమయంలో రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతుల ఇంటి వద్దకే తీసుకుని వెళ్లారని చెప్పారు. సాగుకు పెట్టుబడి రైతుల వద్ద లేకపోవడంతో ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీలకు అప్పులు వాడి సాగుకు పెట్టుబడి పెట్టవల్సిన దుస్థితి కూటమి ప్రభుత్వంలో రైతుకు నెలకొనడం విచారకరమన్నారు. సీఎంగా చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు రైతులు కొనుగోలు చేయడం తప్పడం లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన పీఏసిఎస్, డీసీఎంఎస్‌లతో పాటు ఇతర సంస్థలకు ఎరువులు కేటాయించకుండా కమీషన్లకు కక్కుర్తి పడి ప్రైవేటు డీలర్లకు ఎరువులు, విత్తనాలు కేటాయిస్తున్నట్లు ఆమె విమర్శించారు. భూముల రీసర్వేలో తప్పిదాలు జరిగాయని ఆరోపిస్తూ భూసమస్యలు పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సుల పేరుతో కాలయాపన చేస్తున్నారు. రుణాలకు సంబంధించిన అసైన్డ్ పత్రాలు నిలుపుదల చేయడం వలన రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రైతులు పడుతున్న సమస్యలపై పునరాలోచన చేసి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఇదే పరిస్థితి కొనసాగిస్తే రైతుల నుంచి కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి హెచ్చరించారు.

## రైతులందరూ ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగు వేయాలి

**- మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ**



కొత్తూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త :

రైతులంతా ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని ఎపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కొత్తూరులోని ఎన్‌పిఎం షాపు వద్ద మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో 15 లీటర్ల అగ్ని అస్త్రం కషాయం తయారు చేశారు. ఈ కషాయం బెండ, వంగ, మిరప, కంది, ప్రత్తి, మొక్కజొన్న, వరిలో కాండం మరియు కాయ తొలిచే పరురుగుల నివారణకు ఉపయోగిస్తామని మాస్టర్ శిక్షకులు తెలిపారు. ఈ కషాయం తయారీ ఒక ఎకరానికి కేవలం రూ.160లు ఖర్చు అవుతుందన్నారు. ఈ కషాయం వలన భూమికి గాని, మొక్కలకు గాని, మనుషులకు గాని ఎటువంటి హాని జరగదన్నారు. కావున ప్రతి ఒక్క రైతు ఈ కషాయం తయారీ చేసుకుని తమ పంటలకు పిచికారి చేసుకుని ప్రకృతి వ్యవసాయం వైపు రావాలని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, రైతులు, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు రమణమ్మ, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

## రూ.600 కోట్ల ఐపీఓ కోసం డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన ఏరిస్ ఇన్‌ఫ్రా సొల్యూషన్స్

టెక్కలి, ఆగస్టు 16 ప్రభాతవార్త :

ఏరిస్ ఇన్‌ఫ్రా సొల్యూషన్స్ లిమిటెడ్ (ఏఎస్‌ఎల్) ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ద్వారా రూ.600 కోట్లు సమీకరించేందుకు మార్కెట్‌ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పి) సమర్పించింది. సంస్థ ప్రమోటర్లలలో ఫార్మ్ ఈజీ సీఈఓ సిద్దార్ధ్ షా ఒకరు కాగా రోనక్ కిషోర్ మోర్బియా, భవిక్ జయేష్ ఖారా, జాస్మిన్ భాస్కర్ షా, ప్రియాంక భాస్కర్‌షా, భాస్కర్ షా, యాస్పైర్ ఫ్యామిలీ ట్రస్ట్, ప్రియాంక షా ఫ్యామిలీ ట్రస్టులు కూడా ప్రమోటర్లుగా ఉన్నాయి. పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) ద్వారా రూ.2 ముఖ విలువ గల షేర్లను తాజాగా జారీ చేయడం ద్వారా రూ.600 కోట్ల వరకు నిధులు సమీకరించాలని కంపెనీ భావిస్తోంది.

## నేడు సేవ్ ఉమన్ సేవ్ సొసైటీ నినాదంతో నిరసన ర్యాలీ

కాశీబుగ్గ, ఆగస్టు 16 ప్రభాతవార్త :

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో కలకత్తాలో మెడికల్ ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసి చంపివేసిన ఘటనకు నిరసనగా సేవ్ ఉమన్ సేవ్ సొసైటీ నినాదంతో పలాస నియోజకవర్గం ఐఎంఎ, అన్ని ప్రజా సంఘాలు, విద్యార్థిని, విద్యార్థులు, కార్మికసంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమం శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నారు. కాశీబుగ్గ పాత బస్టాండ్ నుంచి పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు యువత, పురప్రజలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, యువత పాల్గొని విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు కోరారు.


ప్రభాత వార్త **రిపోర్టర్లు కావలెను**

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ల లోపు వయస్సు - స్థానికంగా నివాసం - ఇంటర్ లేదా డిగ్రీ

శ్రీకాకుళం (స్టాఫ్ రిపోర్టర్ ), బలగ, అరసవిల్లి,సోంపేట, మందస, వజ్రపుకొత్తూరు, నందిగం, గార, సరుబుజ్జిలి, ఎల్.ఎన్.పేట, భామిని, పాలకొండ, సీతంపేట, ఎచ్చెర్ల, జి, సిగడం, లావేరు, పోలాకి, రిపోర్టర్లు కావలెను.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 9848306312, 8523837259



**పురపరిపాలన శాఖ**
**పలాస - కాశీబుగ్గ పురపాలక సంఘం**
**టెండరు నోటీసు**

రేఖా నెం. 38/2023/E1/BOQ No's 958, 967-969, 972, 974 (3rd Call) and 985-994 (1st Call)
తే 17/08/2024 దీ

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం లో సాధారణ నిధులతో చేపట్టు పనులకు ఇ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి.

పనుల సంఖ్య: 16 — అంచనా విలువ సుమారు రూ.63.22 లక్షలు

| | | |
|---|---|---|
| Bid Document Down load start Date & Time- | 17.08.2024 | 11.00 AM |
| Bid Document Down load End Date & Time- | 31.08.2024 | 03.00 PM |
| Bid Submission Closing Date & Time- | 31.08.2024 | 03.30 PM |
| Bid Document Open Date & Time- | 31.08.2024 | 04.30 PM |

మిగతా వివరములకు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును మరియు అంతర్జాలములో https://tender.apeprocurement.gov.in

సం/- నాగేంద్రకుమార్. టి,
కమీషనరు, పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం

17-8pg10.qxdo/p:17-8pg10.qxd 1/1/02 6:39 AM Page 1



# పారా ఒలింపిక్స్‌కు సన్నాహాలు



## 28 నుండి ఆటలు ప్రారంభం

## భారత్ నుండి 84 మంది అథ్లెట్లు

**న్యూఢిల్లీ:** పారిస్ వేదికగా పారా ఒలింపిక్స్ కోసం సన్నాహాలు జోరందుకున్నాయి. ఈ నెల 28వ తేదీ నుండి ఈ క్రీడలు ప్రారంభమై సెప్టెంబరు 8వ తేదీ వరకూ జరగనున్నాయి. ఇక ఈ ఒలింపిక్స్ కోసం భారత్ నుండి 84 మంది అథ్లెట్లు పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో పారా ఒలింపిక్స్ కోసం భారత్ అథ్లెట్లు సిద్ధమవుతున్నారు. గత టోక్యో పారా ఒలింపిక్స్‌లో 54 మంది భారత్ నుండి బరిలోకి దిగగా, అందులో 5 స్వర్ణాలు, 8 రజతాలు, 6 కాంస్యాలు వచ్చాయి. మొత్తం 19 పతకాలతో 24వ స్థానంలో నిలిచింది. ఈ సారి మరిన్ని పతకాలు లక్ష్య సాధన దిశగా భారత్ అథ్లెట్లు బరిలోకి దిగనున్నాయి. ఈ క్రమంలో ఈ క్రీడల ఓపెనింగ్ ఈవెంట్‌కు భారత్ తరపున పతాకధారులుగా భాగ్యశ్రీ జాధవ్, సుమిత్ అంతిల్‌ను ఒలింపిక్ సంఘం ఎంపిక చేసింది.

**అథ్లెటిక్స్‌లో:**
దీప్తి జీవాంజి, శైలేష్ కుమార్, సుమిత్ అంతిల్, సందీప్, అజిత్ సింగ్, సుందర్ సింగ్, గుర్జార్, రింకు, నవ్‌దీప్, యోగేశ్ కథునియా, ధరంబీర్, అమిత్ కుమార్, రామ్‌పాల్, మరియప్పన్ తంగవేలు, నిషాద్ కుమార్, రొంగలి రవి, శరద్ కుమార్, సచిన్ సర్జేరావు జలారి, ప్రవీణ్‌కుమార్, మహమ్మద్ యాసెర్, రోహిత్ కుమార్, ప్రీతిపాల్, భాగ్యశ్రీ మాధవ్‌రావు జాదవ్, మను, సందీప్ సంజయ్ గుర్జార్, అరవింద్, దీపేశ్ కుమార్, ప్రవీణ్‌కుమార్, దిలీప్ మహాదుగవిట్, సోమన్ రానా, హొకటో సేమ, సాక్షి కసానా, కరమ్ జ్యోతి, రక్షిత రాజు, అమిషా రావత్, భవనాబెన్, సిమ్రన్, కంచన్ లఖాని ఉన్నారు.
**ఆర్చరీ:** రాకేశ్ కుమార్, శ్యామ్ సుందర్ స్వామి, హర్విందర్‌సింగ్, పూజ, సరిత, శీతల్ దేవి,
**బ్యాడ్మింటన్:** మనోజ్ సర్కార్, కృష్ణ నగర్, నిదీశ్‌కుమార్, శివరాజన్ సొలైమలై, సుహాస్ యతి రాజ్, సుకాంత్ కాదమ్, తరుణ్ మానసి జోషి, మన్‌దీప్ కౌర్, పాక్ కోహ్లీ, మనీషా రామదాస్, తులసిమతి, మురుగేశన్, నిత్యశ్రీ శివన్,
**కనావో:** ప్రాచీ యాదవ్, యశ్ కుమార్, పూజా ఝూ,
**సైక్లింగ్:** జ్యోతి గడేరియా, అర్షద్ షైక్,
**బ్లైండ్ జూడో :** కోకిలా, కపిల్ పర్మార్,
**రోయింగ్:** కొంగనపల్లె నారాయణ, అనిత,
**షూటింగ్:** శ్రీహర్ష దేవరడ్డి రామకృష్ణ, అమిత్ అహ్మద్ భట్, సిద్ధార్థ్ బాబు, అవని లేఖర, మోనా అగర్వాల్, మనీశ్ సర్వాల్, రుబినా ఫ్రాన్సిస్, రుద్రాంక్ష్ ఖండేల్‌వాల్, స్వరూప్ మహవీర్, నిహాల్ సింగ్,
**స్విమ్మింగ్:** సుయాశ్ నారాయణ్ జాదవ్,
**టేబుల్ టెన్నిస్:** సోనాల్ బెన్ పటేల్, భవినాబెన్ పటేల్



## కాసులు కురిపిస్తున్న కబడ్డీ ఆటగాళ్ల వేలం

### రూ.2.15 కోట్లకు తన్వర్‌ను కొనుగోలు చేసిన ఫ్రాంఛైజీ

**న్యూఢిల్లీ:** కబడ్డీ ఆటగాళ్ల వేలం కాసులు కురిపిస్తోంది. కోట్ల రూపాయలు వెచ్చించి ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంఛైజీలు పోటీ పడుతున్నాయి. ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) ఆటగాళ్ల వేలంలో కోట్ల రూపాయల కూత కూసింది. దీంతో కబడ్డీ ప్లేయర్ల రాత కూడా రానురాను మారుతోంది. ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్ నిమిత్తం ఆటగాళ్ల వేలం ప్రక్రియ మొదలయ్యింది. తొలి రోజు ఎ, బి కేటగిరీలకు చెందిన ఆటగాళ్ల వేలం నిర్వహించగా, రాజస్థాన్‌కు చెందిన సచిన్ తన్వర్‌పై ఫ్రాంఛైజీలు రెండు కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసేందుకు పోటీ పడ్డాయి. చివరకు తమిళ్ తలైవాస్ అనే ఫ్రాంఛైజీ ఈ రెయిడర్‌పై 2.15 కోట్ల రూపాయలు కురిపించి మరీ కైవసం చేసుకుంది. గత సీజన్‌లో పట్నా పైరేట్స్ ఫ్రాంఛైజీ తరపున కూత పెట్టిన తన్వర్ అంతకు ముందు గుజరాత్ జెయింట్స్ ఫ్రాంఛైజీ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. తన్వర్ భారత్ జట్టులో కీలక సభ్యుడుగా ఉన్నాడు గత ఏడాది హాంగ్జూలో జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన విజేత జట్టులో సభ్యుడుగా ఉన్నాడు. ఇతనితో పాటు ఎ కేటగిరిలో ఉన్న మరో స్టార్ కబడ్డీ ప్లేయర్, ఇరానియన్ ఆల్ రౌండర్ మొహ్మద్ రెజా కోసం ఫ్రాంఛైజీలు ఎగబడి వేలం పాట పాడాయి. దీంతో చివరకు అతడిని 2.07 కోట్ల రూపాయలకు హరియాణా స్టీలర్స్ ఫ్రాంఛైజీ చేజిక్కించుకుంది. తొలి రోజు వేలంలో రెండు కేటగిరీల్లో కలిపి 8 మంది ఆటగాళ్లు కోటి రూపాయలకు పైగా ధర పలికారు. రెయిడర్లు గుమన్ సింగ్‌ను 1.97 కోట్ల రూపాయలకు గుజరాత్ జెయింట్స్, మణీందర్ సింగ్‌ను 1.15 కోట్ల రూపాయలకు బెంగాల్ వారియర్స్, అజింక్యా అశోక్‌ను 1.10 కోట్ల రూపాయలకు బెంగుళూరు బుల్స్, ఆల్ రౌండర్లు పవన్ కుమార్ సెహ్రావత్ 1.72 కోట్ల రూపాయలకు తెలుగు టైటాన్స్, భరత్‌ను 1.30 కోట్ల రూపాయలకు యూపీ యోధాస్, డిఫెండర్ మలిక్ 20 లక్షల రూపాయలకు ఫ్రాంఛైజీలు వేలంలో కొనుగోలు చేశాయి.

## క్రికెట్ అకాడమీ హెడ్‌గా లక్ష్మణ్ పదవీ కాలం పెంపు



**న్యూఢిల్లీ:** జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఎ) హెడ్‌గా వ్యవహరిస్తున్న భారత్ మాజీ క్రికెట్ వివిఎస్ లక్ష్మణ్ పదవీ కాలాన్ని పొడిగిస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయం తీసుకుంది. లక్ష్మణ్ మూడేళ్ల కాంట్రాక్ట్ కాలపరిమితితో 2021లో నియమించింది. ఈ నేపథ్యంలో ఈ మూడేళ్ల పదవీ కాలం సెప్టెంబరుతో ముగియనుంది. అయితే మరో ఏడాదికాలం పాటు అతడి పదవీకాలాన్ని పొడిగించాలని భారత్ క్రికెట్ బోర్డు తీర్మానించింది. కాగా బెంగుళూరు శివార్లలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కొత్త జాతీయ క్రికెట్‌అకాడమీ 2025లో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికే వాటి పనులను పర్యవేక్షిస్తున్న లక్ష్మణ్ అది పూర్తి అయ్యేంత వరకూ పద విలో కొనసాగితే మంచిదనే అభిప్రాయానికి బోర్డు వచ్చింది. కొన్నాళ్ల క్రితం వరకూ లక్ష్మణ్ క్రికెట్ అకాడమీ హెడ్ బాధ్యతల నుండి తప్పుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు విధిగా అకాడమికీ హెడ్ పదవిలో మరో ఏడాది కొనసాగాల్సిన పరిస్థితి తప్పనిసరి అయింది.



# ఐపిఎల్ మార్పులు

## 84కు పెరగనున్న మ్యాచ్‌ల సంఖ్య

## 2025 సీజన్ నుండి 10 మ్యాచ్‌లు అదనం

## భారత్ క్రికెట్ బోర్డు ప్రణాళిక రెడీ

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) మ్యాచ్‌ల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకోనున్నాయి. అభిమానులకు మరింత కిక్కు ఇచ్చేలా మ్యాచ్‌ల సంఖ్య కూడా భారీగా పెరగనుంది. ప్రతీ సీజనుకు అదనంగా 10 మ్యాచ్‌ల చొప్పున రెండు సీజన్లకు 20 మ్యాచ్‌లను పెంచాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రతిపాదించింది. ఇందులో భాగంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 సీజనులో గతం కంటే అదనంగా 10 మ్యాచ్‌లు, 2027లో మరో 10 మ్యాచ్‌లను పెంచాలని భావిస్తోంది. ఈ మేరకు వీటికి సంబంధించి భారత్ క్రికెట్ బోర్డు ప్రణాళికను రూపొందించింది. ఈ లెక్కన ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 టోర్నీలో మొత్తం 84 మ్యాచ్‌లు జరగనున్నాయి. వాస్తవానికి ఇప్పటి వరకూ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్లే ఆఫ్‌లతో కలిపి మొత్తం 74 మ్యాచ్‌లను నిర్వహిస్తుండేవారు. అయితే రానున్న సీజన్లలో అదనంగా మరో 10 మ్యాచ్‌లను నిర్వహించడంపై భారత్ క్రికెట్ బోర్డు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025, 2026 సీజన్లలో మొత్తంగా 84 మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. అలాగే ఇండియన్ ప్రీమియర్ లీగ్-2027లో ఈమ్యాచ్‌ల సంఖ్యను 94కి పెంచనున్నారు. దీంతో 2027 సీజన్‌లో లీగ్ ఫార్మాట్‌లో టోర్నీ జరగనుంది. ప్రస్తుతం ఐపీఎల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగుతోంది. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్-2021లో మొత్తం 60 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో 56 లీగ్ మ్యాచ్‌లు, 4 ప్లే ఆఫ్ మ్యాచ్‌లు జరిగాయి. ఈ సమయంలో ప్రతీ జట్టు ఇతర జట్లతో ఒకటి లేదా రెండు మ్యాచ్‌లు ఆడింది. దీని ద్వారా, లీగ్‌లోని అన్ని జట్లు ఒకదానితో ఒకటి 2 మ్యాచ్‌ల మాదిరిగా 14 మ్యాచ్‌లు ఆడాయి.
అయితే 2022 నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు. ఈ ఫార్మాట్ ఐపిఎల్-2025, ఐపిఎల్-2026లో కూడా కొనసాగనుంది. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్-2027 సీజన్‌ను లీగ్ ప్రాతిపదికన నిర్వహించేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్లాన్ చేసింది. అంటే అన్ని జట్లు ఒకదానితో ఒకటి రెండు మ్యాచ్‌లు ఆడతాయి. దీని ద్వారా లీగ్ దశలోనే 90 మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రస్తుతం మ్యాచ్‌ల సంఖ్యను పెంచడంపై భారత్ క్రికెట్ బోర్డు చర్చలు జరుపుతుండగా, త్వరలో దీనిపై తుది నిర్ణయం వెలువడే అవకాశాం ఉంది. అయితే రానున్న సీజన్లలో ప్లే ఆఫ్స్ విధానంలో ఎలాంటి మార్పు ఉండదు. ప్రస్తుతం తొలి క్వాలిఫయర్ మ్యాచ్, ఎలిమినేటర్ మ్యాచ్, రెండో క్వాలిఫయర్ మ్యాచ్, ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తోంది. వచ్చే సీజనుల్లో వీటిలో మార్పులు చోటుచేసుకోనున్నాయి.

## ఆల్‌టైమ్ భారత్ టీమ్‌లో ధోనీకి నో ప్లేస్




### 11 మంది ప్లేయర్లతో దినేశ్ కార్తీక్ జట్టు

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ ప్లేయర్ దినేశ్ కార్తీక్ తన ఆల్‌టైమ్ భారత్ జట్టును ప్రకటించాడు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అన్ని ఫార్మాట్లలో కలిపి దినేశ్ 11 మంది ప్లేయర్లతో తన జట్టును వెల్లడించాడు. అయితే ఈజట్టులో మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి మాత్రం చోటు దక్కకపోవడం గమనార్హం. కాగా ప్రస్తుతం ఉన్న టీమిండియా సీనియర్ జట్టులోంచి మాత్రం ఐదుగురు ప్లేయర్లను ఎంపిక చేశాడు. అలాగే 12వ ఆటగాడిగా స్పిన్ దిగ్గజం హర్భజన్‌ను తీసుకున్నాడు. కానీ కెప్టెన్, వికెట్ కీపర్ ఎవర్నది మాత్రం ప్రస్తావించలేదు. ఓపెనర్లుగా వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్‌శర్మ ఆతర్వాత వరుసగా రాహుల్ ద్రవిడ్, సచిన్ తెండుల్కర్, విరాట్ కోహ్లిని ఎంచుకున్నాడు. యువరాజ్ సింగ్, రవీంద్ర జడేజాకు ఆల్ రౌండర్లుగా జట్టులో స్థానం కల్పించాడు. స్పిన్నర్లుగా రవిచంద్రన్ అశ్విన్, అనిల్ కుంబ్లేను ఎంచుకోగా, పేసర్లుగా జస్ప్రిత్ బుమ్రా, జహీర్ ఖాన్ ఉన్నారు. దినేశ్ కార్తీక్ ఆల్‌టైమ్ ఎలెవన్ టీమ్‌లో వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్, సచిన తెందుల్కర్, విరాట్ కోహ్లీ, యువరాజ్ సింగ్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, అనిల్ కుంబ్లే, జస్ప్రిత్ బుమ్రమా, జహీర్‌ఖాన్ ఉండగా, 12వ ప్లేయర్‌గా హర్భజన్ సింగ్ ఉన్నాడు.

# రూ.7 లక్షల కోట్లు ఇన్వెస్టర్ల సంపద జంప్

**ముంబై, ఆగస్టు 16:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీఉల పరుగులు పెట్టాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థకు సంబంధించి వెలువడిన ద్రవ్యోల్బణ గణాంకాలు మాంద్యం భయాలను పారదోలింది. ఇది ప్రపంచ మార్కెట్లలో పాజిటివ్ సంకేతానికి కారణమైంది. దీంతో ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 1400 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ మళ్లీ 24,500 ఎగువన స్థిరపడింది. ఒక్క సెషన్‌లో ఇన్వెస్టర్ల సంపద రూ.7 లక్షల కోట్ల మేర పెరిగింది. బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.444.3 లక్షల కోట్ల నుంచి రూ.451 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 79,754.85 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల జోరు కొనసాగింది. దీంతో ఇంట్రాడేలో 80,518.21పాయింట్ల వద్ద గరిష్టానికి చేరగా, చివరికి 1331 పాయింట్ల లాభంతో 80,436.84 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 397 పాయింట్ల లాభంతో 24,541 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంఒల రూపాయి విలువ రూ.83.80 వద్ద నిలిచింది. టెక్ మహీంద్రా, టాటామోటార్స్, మహీంద్రాఅండ్‌మహీంద్రా, టిసిఎస్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు లాభపడ్డాయి. సన్‌ఫార్మా ఒక్కటే స్వల్పంగా నష్టపోవడం విశేషం. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79.78 వద్ద, బంగారం ఔన్సు 2,502 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.


భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## స్వల్పంగా తగ్గిన వంట నూనెల దిగుమతి..

**ముంబై, ఆగస్టు 16:** దేశంలో వంట నూనెల దిగుమతి స్వల్పంగా తగ్గింది. ఇండస్ట్రీ బాడీ సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఇఎ) ప్రకారం అక్టోబర్‌తో ముగిసిన 2023-24 మార్కెటింగ్ సంవత్సరంలో మొదటి తొమ్మిదినెలల్లో భారత దేశ వంట నూనెల దిగుమతులు స్వల్పంగా 1.6శాతంతగ్గి 119.35 లక్షల టన్నులకు చేరుకున్నాయి. నవంబర్ 2023- జులై 2024 కాలంలో వంటనూనెల దిగుమతులు 1,19,35,227 టన్నులుగా ఉన్నాయి. అదే 2022-23 మార్కెటింగ్ సంవత్సరంలో 1,21,22,711 టన్నులుగా ఉన్నాయి. వంట నూనెల మార్కెటింగ్ సంవత్సరం నవంబర్ నుంచి అక్టోబర్ వరకు ఉంటుంది. భారతదేశ వంటనూనెల డిమాండ్‌లో 50శాతానికిపైగా దిగుమతుల ద్వారానే సమకూరుతోంది. ఎస్ఇఎ డేటా ప్రకారం నాన్-ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతులు 1,32,242 టన్నుల నుంచి 1,88,955 టన్నులకు పెరిగాయి. ప్రస్తుత సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో కూరగాయల నూనెల మొత్తం దిగుమతి 121.24 లక్షల టన్నులుగా ఉంది. ఇది క్రితం సంవత్సరంతో పోలిస్తే 122.55 లక్షల టన్నులతో పోలిస్తే ఒకశాతం తగ్గింది. 2023-24 చమురు సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో ఇండియా 15,18,671 టన్నుల శుద్ధి చేసిన తినదగిన నూనెను దిగుమతి చేసుకుంది. అంతకుముందు ఇదే కాలంలో దిగుమతి చేసుకున్న 16,40,960 టన్నులతో పోలిస్తే ఇది 7శాతం తగ్గిందని ఇండస్ట్రీ బాడీ సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్‌ఇండియా తెలిపింది. ముడి ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతులు ఒకశాతం తగ్గి 1,04,81,751టన్నులనుంచి 1,04,16,556 టన్నులకు పడిపోయినట్లు వివరించింది. 2023-24 నూనెల సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో, మొత్తం పామాయిల్ దిగుమతులు 4శాతం తగ్గి 68,45,097 టన్నులకు చేరింది. ఇది అంతకుముందు సంవ త్సరంలో 71,17,834 టన్నులుగా ఉంది. అయితే సాఫ్ట్ ఆయిల్ దిగుమతులు 50,04,877 టన్నుల నుంచి 50,90,131టన్నులకు పెరిగాయి. ఇండియాకు ఇండోనేషియా, మలేషియా నుంచి ముడి పామాయిల్, బ్రెజిల్, అర్జెంటినా నుంచి సోయాబీన్ నూనె, రష్యా, ఉక్రెయిన్,రొమేనియా,అర్జెంటీనా నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతి అవుతోంది.



## ఓలా షేర్ల ర్యాలీ

**ముంబై, ఆగస్టు 16:** విద్యుత్ వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ షేర్లు శుక్రవారం పరుగులు తీశాయి. లిస్టింగ్ సమయంలో ఫ్లాట్‌గానే మొదలైన ఈ షేరు కొన్ని రోజులుగా లాభపడుతూ వస్తోంది. తాజాగా విద్యుత్ వాహన విభాగంలో కొత్తగా మోటార్ సైకిళ్లను తీసుకురానున్నట్లు ఆ కంపెనీ ప్రకటించడం స్టాక్ తాజా పరుగుకు కారణమైంది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఆదాయంలో పెరుగుదల నమోదు చేయడమూ స్టాక్‌లో పెరుగుదల నమోదైంది. శుక్రవారం బిఎస్ఇలో ఈ స్టాక్ 19.99శాతం లాభపడి 132.76 వద్ద అప్పర్ సర్క్యూట్‌కు చేరింది. అటు ఎన్ఎస్ఇలోనూ 20శాతం లాభపడి రూ.133.08 వద్ద అప్పర్ సర్క్యూట్‌ను టచ్ చేసింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.58,558.18కోట్లుగా నమోదైంది. ఓలా ఎలక్ట్రిక్ కంపెనీ షేర్లు ఆగస్టు 9న మార్కెట్‌లో లిస్టయిన విషయంవిదితమే. ఇష్యూధర రూ.76 కాగా, ఓ మోస్తరు ప్రీమియంతో మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. తర్వాత వరుస లాభాలతో స్టాక్ విలువ ఏకంగా 75శాతం మేర పెరిగింది.




## పెరిగిన రష్యా ముడి చమురు దిగుమతులు

# వాణిజ్యం




**మాస్కో, ఆగస్టు 16:** భారత్ గత రెండు నెలల్లో రష్యా నుంచి గరిష్ట స్థాయిలో ముడి చమురును దిగుమతి చేసుకుందని ఒక నివేదిక పేర్కొంది. అత్యధికంగా జూన్‌లో, రోజుకు 1.93 మిలియన్ బ్యారెల్స్ (బిపిడి) ముడి చమురు దిగుమతులు జరిగాయి. అయితే జులైలో ఇది 1.81 మిలియన్ బ్యారెల్స్‌కు తగ్గినప్పటికీ, ఇతర నెలలో పోలిస్తే ఈ రెండు నెలల్లో రష్యా నుంచి భారత్‌కు అధికంగా ముడిచమురు సరఫరా అయింది. మరోవైపు భారత్‌కు అతిపెద్ద సాంప్రదాయ సరఫరాదారులుగా ఉన్న ఇరాక్, సౌదీ అరేబియా నుంచి ముడి చమురు దిగుమతులు కనిష్టస్థాయికి చేరడం విశేషం. డేటా ప్రకారం జూన్ నెలలో సౌదీ అరేబియా నుంచి భారత్‌కు ముడిచమురు సరఫరా 4,54,000 బిపిడిలుగా ఉంది. జులైలో 6,06,000 బిపిడిగా నమోదైంది. అదే ఇరాక్ నుంచి భారత్‌కు జూన్‌లో 8,01,000 బిపిడిలు, జులైలో 6,03,000 బిపిడిల చమురు సరఫరా అయింది. 2022లో ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం ప్రారరంభమైనప్పటి నుంచి రష్యా భారత్‌కు అతిపెద్ద ముడిసరఫరాదారుగా మారింది. పశ్చిమదేశాలు రష్యాపై ఆంక్షలు విధించిన తర్వాత ఆ దేశం భారత్‌కు అతితక్కువ ధరలకు ముడి చమురును అందిస్తోంది. దాంతో భారత కంపెనీలు తమ వ్యయం చాలా వరకు తగ్గుతుందని భావిస్తూ, ఇరాన్, సౌదీ అరేబియా నుంచి కాకుండా రష్యా చమురును కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. దీని ఫలితంగా భారత్‌కు రష్యా ముడిచమురు అధికస్థాయిలో సరఫరా అవుతుంది.

## జులైలో ఫండ్స్ పెట్టుబడుల వెల్లువ!

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** మ్యూచువల్‌ఫండ్లలో పెట్టుబడులు పెరుగుతోన్నాయి. జులైలో దాదాపు ఎనిమిది ఈక్విటీ, ఈక్విటీ-ఆధారిత మ్యూచువల్ ఫండ్స్‌లోకి రూ.3వేల కోట్లకుపైగా పెట్టుబడులు వచ్చాయి. ఫండ్స్ నిర్వహించే ఆస్తుల ఆధారంగా అతిపెద్ద మిడ్‌క్యాప్ ఫండ్ అయిన హెచ్‌డిఎఫ్‌సి మిడ్-క్యాప్ ఆపర్చు నిటీస్ ఫండ్ నెలవారీ ప్రాతిపదికన అత్యధికంగా రూ.4,812 కోట్ల పెట్టుబడిని ఆకర్షించింది. ఈ పథకం జూన్‌లో రూ.70,569 కోట్ల ఎయుఎంను కలిగి ఉంది. ఇది ఇప్పుడు జులైలో రూ.75,382 కోట్లకు పెరిగింది. పరాగ్ పారిఖ్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ నెలవారీ ప్రాతిపదికన రూ.4,255 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. ఈ పథకం జూన్‌లో రూ.71,700 కోట్లకుగాను జులైలో రూ.75,956 కోట్లకు చేరింది. జులైలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్‌లోకి రూ.4,145 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈ పథకం జూన్‌లో రూ.89,903 కోట్లకుగాను జులైలో రూ.94,048 కోట్లకు పెరిగింది. నిప్పాన్‌ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్ నెలవారీ ప్రాతిపదికన మొత్తం రూ.3,903 కోట్ల ఇన్‌ఫ్లోను పొందింది. జూన్‌లో రూ.56,468 కోట్లతో పోలిస్తే జులైలో ఈ పథకం మొత్తం రూ.60,372 కోట్లకు పెరిగింది. కోటాక్ ఈక్విటీ ఆర్బిట్రేజ్ ఫండ్‌ను నెలవారీ ప్రాతిపదికన మొత్తం రూ.3,570 కోట్ల ఇన్‌ఫ్లో వచ్చింది. పథకం ఎయుఎం జూన్‌లో రూ.47,999 కోట్ల నుంచి జులైలో రూ.51,569 కోట్లకు పెరిగింది. ఎస్‌బిఐ కాంట్రా ఫండ్ నెలవారీ ప్రాతిపదికన మొత్తం రూ.3,479 కోట్లను అందుకుంది. ఈ పథకం జూన్‌లో రూ.34,366 కోట్లకుగాను జులైలో 37,845 కోట్ల రూపాయలకు చేరింది.




## మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్

### గీతా గోపీనాథ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** భారత్ ఆర్థికంగా అంచనాలకు మించి అభివృద్ధి చెందుతోందని అంతర్జాతీయ ద్రవ్యనిధి ఫస్ట్ డిప్యూటీ ఎండి గీతా గోపీనాథ్ అభిప్రాయపడ్డారు. ఆమె తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ వృద్ధి వేగానికి వేర్వేరు కారణాలున్నాయన్నారు. 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆమె అంచనా వేశారు. గత ఆర్థిక సంవత్సరంలో అంచనాల కంటే మెరుగైన వృద్ధిరేటును భారత్ నమోదు చేసింది. దానిని కొనసాగించేందుకు తీసుకొనే చర్యలు ఈ యేడాది మా అంచనాలను ప్రభావితం చేస్తాయి. దీంతో పాటు దేశంలో ప్రైవేటు వ్యయాలు కూడా బాగా పుంజుకొన్నట్లు మేం గమనించాం' అని గీతా వెల్లడించారు. 'గతేడాది ప్రైవేట్ వ్యయాల వృద్ధి 4శాతం మాత్రమే ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యయాలు కోలుకొని పెరిగేకొద్దీ ఇది కూడా వృద్ధి చెందుతుంది. ద్విచక్ర వాహనాల విక్రయాలు, ఎఫ్ఎంసిజి విక్రయాలు బాగా పుంజుకొన్నాయి. దీనికివర్షాలు కూడా తోడవడంతో మంచి పంట ఉత్పత్తి సాధ్య మవుతుంది. ఫలితంగా వ్యవసాయ ఆదాయం పెరిగే గ్రామీణ వినిమయం పుంజుకొంటుంది. మా అంచనాలకు మూలాలు ఇవే' అని ఐఎంఎఫ్ డిప్యూటీ డైరెక్టర్ వెల్లడించారు. భారత్‌లో ఎఫ్ఎంసిజి, ద్విచక్ర వాహన విక్రయాలు, అనుకూలమైన వర్షాల డేటా ఆధారంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఐఎంఎఫ్ భారర వృద్ధిరేటు అంచనాలను 7శాతానికి పెంచింది. ఈ యేడాది ఆర్థిక సర్వేలో ప్రభుత్వం ఇచ్చిన 6.5 శాతం కంటే ఇది అధికం కావడం విశేషం.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.